తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్

: fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 121 పేజీలు: 10+4 వెల: 6.50














జమ్మూ శివార్లలోని నగ్రోటా వద్ద జరుగనున్న ఖీర్ భవానీ మేళాలో పాల్గొనడానికి కాశ్మీరీ పండితులు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆదివారం శ్రీనగర్ జాతీయ రహదారి వద్ద పహారా కాస్తున్న భద్రతా సిబ్బంది

# గద్దర్ ఫిల్మ్ అవార్డులకు భారీగా ప్రోత్సాహక నగదు

## ఉత్తమ చిత్రానికి రూ.10 లక్షలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు భారీగా ప్రోత్సాహక నగదు అందనుంది. నంది అవార్డుల కంటే భారీగా ప్రోత్సాహక నగదును తెలంగాణ ప్రభుత్వం పెంచింది. దీని ప్రకారం ఒక్కో ఉత్తమ చిత్రానికి అవార్డుతో పాటు, రూ.10 లక్షల ప్రోత్సాహక నగదు అందనుంది. వ్యక్తిగత అవార్డుల్లోనూ ఒక్కో అవార్డుకు రూ.5 నుంచి రూ.3 లక్షల చొప్పున నగదు అందనుంది. అలాగే ప్రత్యేక పురస్కారాల్లో ఒక్కో స్మారక అవార్డు కు రూ.10 లక్షల ప్రోత్సాహక నగదు లభించనుంది. ఫిల్మ్ అవార్డుల్లో భాగంగా మొత్తం 73 అవార్డులను తెలంగాణ ప్రభుత్వం అదించనుంది. ఇందుకోసం రాష్ట్ర సర్కార్ రూ.4.5 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ క్రమంలో మొత్తం 11 ఉత్తమ చిత్రాలకు గానూ, ఒక్కో చిత్రానికి రూ.10 లక్షలు, రెండో ఉత్తమ చిత్రాలకు ఒక్కో చిత్రానికి రూ.7 లక్షలు, మూడో ఉత్తమ చిత్రాలకు ఒక్కో చిత్రానికి రూ.5 లక్షల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందించనున్నారు. ఇక సుమారు రూ. 25 కోట్లతో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు. కాగా ప్రతిష్ఠాత్మక గద్దర్ అవార్డుల కోసం మొత్తం 1,248 నామినేషన్లు రాగా వాటిని పరిశీలించిన అనంతరం అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు. సుమారు 14 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సినిమా పురస్కారాలను అందించనుంది. జూన్ 14న హైదరాబాద్ హైటెక్స్ లో 2024 గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది.

# ఆవిర్భావ దినోత్సవం నేడే

>> నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాకు ఇంచార్జిలను నియమించింది.

**పరేడ్ గ్రౌండ్ ప్రోగ్రామ్ షెడ్యూలు**

ఉదయం 09:40 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం. 09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు స్వీకరిస్తారు, 09:50 గంటలకు డీజీపీ డాక్టర్ జితేందర్ చేరుకుంటారు. 09:52 గంటలకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు చేరుకుంటారు. 09:55 గంటలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేరుకుంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సీఎంకు స్వాగతం పలుకుతారు. 10:00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. జాతీయ గీతం ఆలాపన పోలీసు బ్యాండ్. 10:01 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన, సిఎం ఎదుట పోలీస్ల కవాతు వందన సమర్పణ. 10:04 గంటలకు ముఖ్యమంత్రిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ వందన సమర్పణ వేదిక వద్దకు తోడ్కొని వెళతారు. 10:05 గంటలకు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రికి నివేదం. 10:17 గంటలకు ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ జీపులో కవాతును పరిశీలిస్తారు. డిజిపి, పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రితో పాటు వెళతార. 10:17 నుంచి 10:40 గంటల వరకు కంటింజెంట్ల ద్వారా మార్చ్ పాస్ట్. 10:40 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. 11:00 గంటలకు 9 మంది ప్రముఖ వ్యక్తులు/కుటుంబ సభ్యులకు నగదు పురస్కారం ప్రదానం. 11.15 గంటలకు పోలీసు అవార్డుల ప్రధానం చేస్తారు.

# డ్రోన్ దాడులు

>> ప్రస్తుత దాడిలో 40కిపైగా రష్యా యుద్ధవిమానాలు ధ్వంసం అయినట్లు ఎస్‌బియు వెల్లడించింది. రష్యా ఎయిర్‌బేస్‌నుంచి దట్టంగా పొగలు ఎగిసిపడ్డాయి. యుద్ధవిమానాలు ధ్వంసమైన ఫోటోలు విడియోక్లిప్స్ సోషల్‌మీడియాల్లో వైరల్ అయ్యాయి. ఒలెన్యా ఎయిర్‌బేస్‌నుంచి అణ్వాయుధాలు మోసుకెళ్లేవ ఇమానాలుకూడా ఉన్నాయి. అయితే పూర్తిస్పష్టత ధృవీకరణ రష్యావైపునుంచి రాలేదు. అదే నిజమైతే రష్యాపై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటి అని రుజువవుతుంది. ఉక్రెయిన్‌డ్రోన్‌దాడులకు ముందు రష్యా ఎయిర్‌ఫోర్స్ అధిపతి మాట్లాడుతూ రష్యా ఏకకాలంలో 109 డ్రోన్లు, ఐదు క్షిపణులను ఉక్రెయిన్‌లోకి ప్రయోగించిందన్నారు. ఏకకాలంలో 367 డ్రోన్లు, క్షిపణులతో దాడులుచేసామన్నారు. ఉక్రెయిన్‌రాజధాని క్యీవ్‌తోసహా పలునగరాలపై ఈ డ్రోన్లదాడులుజరిగాయి. ఈ దాడిలోజైటోమిర్‌లో ముగ్గురుపిల్లలుసహా 13 మంది చనిపోయారు. డజన్లకొద్దీగాయపడ్డారు. క్యీవ్, ఖర్కివ్, మైకోలైవ్, టెర్నోపిల్, ఖ్మెల్నిట్స్కీలపై దాడులుజరిగాయి. సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. రష్యా వద్ద ఉన్నంత విస్తృతమైన క్షిపణి నిల్వలు లేని ఉక్రెయిన్, వ్యూహాత్మకంగా డ్రోన్లనే ప్రధాన ఆయుధంగా మలుచుకుంటోంది. ఇదిలా ఉండగా, రేపు ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది. ఈ చర్చల్లో తమ ప్రతినిధి బృందం పాల్గొంటుందని, సంపూర్ణ కాల్పుల విరమణ, ఖైదీలు మరియు అపహరణకు గురైన పిల్లల విడుదల తమ ప్రధాన ప్రాధాన్యతలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. అయితే, ఈ పెను డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇస్తాంబుల్ చర్చల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ దాడులకు రష్యా ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఆడివస్తుండగా ఘోర ప్రమాదం

>> మొత్తం 36 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరిలో 21 మంది ప్రాణాలుకోల్పోయారు. మిగిలిన 15 మంది తీవ్రగాయాల పాలయ్యారు. వారిని కురా జనరల్ ఆసుపత్రి, ముర్తాలా మహ్మద్ స్పెషలిస్ట్ ఆసుపత్రి, కానోలకు తరలించారు. మరణించినవారిలోయువ క్రీడాకారులు, సీనియర్ జర్నలిస్టులు, వైద్యసిబ్బంది, ప్రజాసంబంధాల అదికారి, క్రీడా నిర్వాహకులు ఉన్నారు. ఈ సంఘటనను మరో బస్సులోప్రయాణిస్తున్న సీనియర్‌క్రీడా జర్నలిస్టు అడో సలిసు ధృవీకరించారు. ప్రమాదానికి గల కారణాలు వెల్లడించనప్పటికీ అక్కడి రహదారిపరిస్థితులు రాత్రంతా ప్రయాణంచేయడంవల్ల ఈ ప్రమాదం జరిగిందనిఅంచనా. నైజీరియా క్రీడాసంఘాలు ఈ దుర్ఘటనపై తీవ్రంగా స్పందించాయి. అంతర్‌రాష్ట్రప్రయాణాల్లోక్రీడాకారుల భద్రతకోసం తక్షణ చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు డిమాండ్‌చేసారు. మరణించిన వారి కుటుంబసభ్యులు సహచరులు కోల్పోయిన ప్రతిభను స్మరించుకుంటూ శోకసంద్రంలో మునిగారు. నైజీరియా క్రీడల అభివృద్ధిలో వారికిచేసిన సేవలను గుర్తుచేస్తూ దేశమంతటా నివాళులు వెల్లువెత్తుతున్నాయి.

# ఫలితాలు విడుదల

>> జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఐఐటీ కాన్పుర్ నిర్వహించిన సంగతి తెలిసిందే. నేడు ఉదయం 10 గంటలకు జెఇఇ అడ్వాన్స్‌డ్ ర్యాంకులను వెల్లడించనుంది. సుమారు 1.80 లక్షల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 40 వేల మంది ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాది అడ్వాన్స్డ్ రిజర్వేషన్ల ప్రకారం కటాఫ్ మార్కుల ఆధారంగా మొత్తం 48,248 మందికి జోసా కౌన్సెలింగ్లో పాల్గొనేందుకు అర్హత కల్పించారు. వారు మాత్రమే ఐఐటీల్లో సీట్లు పొందేందుకు అర్హులు. 2024-25 విద్యాసంవత్సరంలో 23 ఐఐటీల్లో 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అవికాస్త ఈ విద్యాసంవత్సరం 2025-26లో అదనంగా కొన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఐఐటీ మద్రాస్ రెండు కొత్త కోర్సులను ప్రవేశపెట్టి.. 80 సీట్లను అదనంగా అందుబాటులోకి తీసుకురానుంది. ఐఐటీ బాంబే నాలుగేళ్ల బీఎస్ ఇన్ అప్లైడ్ జియో ఫిజిక్స్ అనే కోర్సును ప్రవేశపెట్టనుంది. మరికొన్ని ఐఐటీల్లో కూడా కొద్ది మొత్తంలో సీట్లు పెరిగే అవకాశం ఉంది. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో అర్హత సాధించిన వారికి జూన్ 3 సాయంత్రం 5 గంటల నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించ నుంది.

# పునఃప్రారంభం

>> విద్యా సంవత్సరాన్ని ప్రారంభం కానుంది. 2025-26 విద్యా సంవత్సరంలో 226 పనిదినాలతో కొనసాగనున్నట్టు అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్‌బోర్డు ఇప్పటికే ప్రకటించింది. జూన్2 నుంచే ఇంటర్‌మొదటి, ద్వితీయ సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నట్టు అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించారు. దసరా సెలవులను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు 9 రోజులు, సంక్రాంతి సెలవులను జనవరి 11 నుంచి 18 వరకు 8 రోజుల పాటు ఇవ్వనున్నారు. నవంబర్ 10 నుంచి 15వరకు అర్ధవార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించింది. ప్రీఫైనల్ పరీక్షలను జనవరి 19 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించాలని.. వార్షిక పరీక్షలను మార్చి మొదటి వారంలో ప్రారంభించాలని నిర్ణయించినట్టు అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించారు. 2026, మార్చి 31 2025-26 విద్యా సంవత్సరపు చివరి పనిదినంగా ప్రకటించారు. ఏప్రిల్ 1, 2026 నుంచి మే 31, 2026 వరకు వచ్చేఏడాది వేసవి సెలవులుగా ప్రకటించారు. మొత్తంగా226 పనిదినాలతో 2025-26 విద్యా సంవత్సరాన్ని అమలు చేయనున్నట్టు అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్నారు. జూన్‌లో 23, జులై 25, ఆగస్టు 22, సెప్టెంబర్ 22, అక్టోబర్ 21, నవంబర్ 23, డిసెంబర్ 24, జనవరి 19, ఫిబ్రవరి 24, మార్చి 23 రోజులు పనిదినాలతో మొత్తం 226 పనిదినాలు కొనసాగుతాయని ఇంటర్ బోర్డు 2025-26 విద్యా సంవత్సరపు అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 02-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా.8.40
మఖ రా.10.59
వర్జ్యం ఉ.7.40-9.24, 2) 3.09-4.41
దు.మ.12.33-1.25, 2)మ.3.09-4.41
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం :** అన్ని విషయాలలో మౌనంగా వుండటం అన్నివిధాల శ్రేయస్కరం. ప్రయాణాలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** తొందరపాటు మాటలతో సన్నిహితులను దూరం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలుతీరి ఊరటచెందుతారు. వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** ఉద్యోగ సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కన్య :** అనుకున్న పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కొంతవరకు పరిష్కరించుకుంటారు

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి..

**మకరం:** రుణబాధలు ఎక్కువై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన

- శ్రీమతి [illegible] శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అవకాశం ఇస్తే మళ్లీ వస్తా..

>> కృతజ్ఞతలు తెలిపారు. మిస్ వరల్డ్ నిర్వహనకు ప్రభుత్వం అందించిన సపోర్ట్‌కి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఎంతో అందమైన నగరం. ఇక్కడి ప్రజలు ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. ఇంత అద్భుతమైన అనుభవం పొందడం నా జీవితంలో మరపురాని మధుర జ్ఞాపకం అని ఆమె అన్నారు. థాయిలాండ్‌కు ఇది మొట్టమొదటి మిస్‌వరల్డ్ క్రోన్‌అని, ఈక్రౌన్ గెలుచుకోవడం నాకు గర్వకారణం మాత్రమే కాక, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను అని ఆమె తెలిపారు.

నా దేశ ప్రజలతో పాటు, హైదరాబాద్‌లో మా కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానని చెప్పారు. క్రోన్ ప్రకటించిన క్షణం ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని, ఇది నా ఒక్క దాని గెలుపు కాదని ప్రతి కంటెస్టెంట్ అదేవిధంగా వారి పర్పస్ గెలుపు అని ఆమె తన గెలుపును అభివర్ణించారు. నేను గత మూడేళ్లుగా థాయిలాండ్లో బ్రెస్ట్ కాన్సర్ అవగాహనపై పని చేస్తూ ఫండ్ రైసింగ్ చేస్తున్నాని అన్నారు. ఇక పై తన పర్పస్ ప్రాజెక్ట్‌తో పాటు ఇతర కంటెస్టెంట్స్ పర్పస్ ప్రాజెక్ట్స్‌పై మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని అదే మహిళా సాధికారత, సమస్యలపై పనిచేస్తానన్నారు. తనసేవకార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆతిథ్యం మర్చలేనిదని, వారు చూపించిన ప్రేమ అభిమానం ఎప్పటికి మదిలో నిలిచిపోతాయాన్నారు. ఇక్కడి కలలు, సంప్రదాయాలు, డాన్స్, మ్యూజిక్ ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. రామప్ప, చార్మినార్ నిర్మాణం విస్తుపోయేలా చేసిందని ఇది కళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం అని ఆమె అన్నారు.

మహిళలు విద్య, వైద్య, ఐటీ,మొ దలైన రంగాల్లో ఆవిష్కరణలు అభినందనీయం అన్నారు. 'హైదరాబాద్‌లో గడిపిన ప్రతి క్షణం తనకు మాత్రమే కాదు, తన తోటి కంటెస్టెంట్స్‌కు కూడా మరచిపోలేని అను భవం అన్నారు. అవకాశమిస్తే మళ్లీ హైదరాబాద్ తప్ప కుండ వస్తానని మిస్‌వరల్డ్ ఒపల్ సూచత అన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో దిగిన క్షణం నుంచే ప్రభుత్వం అందించిన హాస్పిటాలిటీ అద్భుతంగా ఉంది. పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఎంతో శ్రమించారాని వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహించిన తీరు అందించిన సహకారం చిరస్మరణీయమన్నారు.

**సుచాత గురించి మరిన్ని ఆసక్తికర విశేషాలు..**

థాయ్ లాండ్ లోని ఫుకెట్ లో సుచాత జన్మించారు. ఆమె తల్లిదండ్రులు తానెట్ డోంక్‌మనెర్డ్, సుపత్రా చువాంగ్ శ్రీ. చువాంగ్ శ్రీ కుటుంబానికి థాలాంగ్‌లో వ్యాపారం ఉంది. ప్రాథమిక విద్యాభ్యాసం ఫుకెట్ లోనే పూర్తిచేసిన సుచాత.. బ్యాంకాక్ లో ఉన్నత విద్య పూర్తిచేశారు. ప్రస్తుతం బ్యాంకాక్ లోని థమ్మసాట్ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ లో బ్యాచిలర్ డిగ్రీ చదువుతున్నారు. మిస్ వరల్డ్ కిరీటంతో పాటు ఓపల్ సుచాతా 1 మిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు 8.5 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీగా అందుకున్నారు. ఓపల్ సుచాతా గత నాలుగేళ్లుగా మోడలింగ్ రంగంలో ఉన్నారు. ఆమె తన అందాల పోటీల ప్రస్థానాన్ని 2021లో మిస్ రత్తనకోసిన్ పోటీలతో ప్రారంభించారు. 2022లో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత రెండో రన్నరప్ తప్పుకోవడంతో ఆమె రెండో స్థానానికి ప్రమోట్ అయ్యారు. ఓపల్ సుచాతా బ్రెస్ట్ ట్యూమర్‌ను జయించారు. 16 ఏళ్ల వయసులో తన రొమ్ములో కణితిని గుర్తించగా, సకాలంలో చికిత్స తీసుకోవడంతో కోలుకున్నారు. ఆ సమయంలో తన శారీరక, మానసిక అవస్థ వర్ణనాతీతమని సుచాత చెప్పారు. మహిళలను వేధించే ఈ సమస్యను దూరం చేయాలంటే ప్రజల్లో అవగాహన చాలా అవసరమని గుర్తించి, 'పాల్ ఫర్ హర్' పేరుతో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. మానసిక శాస్త్రం, ఆంత్రోపాలజీపై ఆసక్తి కలిగిన ఓపల్, యువతులలో విద్యను ప్రోత్సహించడానికి కూడా కృషి చేస్తున్నారు. సుచాత జంతుప్రేమికురాలు.. తన ఇంట్లో 16 పిల్లులు, ఐదు కుక్కలను ఆమె పెంచుకుంటున్నారు.

**తిరుగు ప్రయాణమైన 67 దేశాల కంటెస్టర్లు**

మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా ముగిసిన అనంతరం తమ స్వదేశాలకు కంటెస్టర్లు తిరిగి వెళ్తున్నారు. ఆదివారం ఇండియాతో సహా 67 దేశాలకు చెందిన కాంటెస్టర్లు తిరిగి ప్రయాణమయ్యారు.

# యువత భవితకే 'యువ వికాసం'

>> చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్‌లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

**'యువ వికాసంలో ఈ యేడాది 5 లక్షల మందికి యూనిట్లు'**

వ్యాపార ఆలోచనలు ఉన్నా, పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ యువ వికాసం పథకాన్ని ప్రారంభించాలని సర్కార్ నిర్ణయించింది. అలాగే మంజూరు పత్రాలు పంపిణీ పూర్తయిన తర్వాత జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. జూన్ 16 నుంచి ఉపాధి యూనిట్ల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. రాష్ట్రం మొత్తం మీద 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. దీని కోసం రూ.6,250 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో ఈ నెల 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇక ఈ పథకంలో ఇటీవల ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయనుంది. ఈ పథకానికి ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 44,800 దరఖాస్తులు అందాయి. వాటిని మూడు ఉపవర్గాలుగా విభజించి 1, 9, 5 శాతం రిజర్వేషన్ల విధానం ప్రకారం ఎంపిక ప్రక్రియను చేపట్టనున్నారు. ఎస్సీ గ్రూప్ బి నుండి అత్యధిక దరఖాస్తులు వచ్చాయి. కాగా ఈ పథకం కింద ఇవ్వనున్న రుణాల్లో అత్యధికంగా రూ.4 లక్షలు రుణం కావాలని దరఖాస్తులు చేసుకోవడం విశేషం. యూనిట్ విలువ ఎక్కువ ఉంటే రాయితీ కూడా అధికంగానే ఉందన్న ఉద్దేశంతోనే చాలామంది ఇటువైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. ఉపాధి కోసం వివిధ రకాల వ్యాపారాలకు ఒక్కోరకమైన యూనిట్ విలువను ముందుగానే ప్రభుత్వం కేటాయించింది. దరఖాస్తుదారులు ఆ రకంగా అందులో తమకు నచ్చిన వ్యాపారాన్ని ఎంపికచేసుకోవాలి. రూ.50 వేల లోన్ తీసుకుంటే పూర్తిగా రాయితీ కల్పిస్తారు. అంటే తిరిగి ప్రభుత్వానికి రుణం చెల్లించాల్సిన అవసరం ఉండదు. మిగతా రూ.50,001 నుండి రూ.1,00,00 వరకు 90 శాతం రాయితీ, రూ.1,00,001 నుండి రూ.2,00,000 వరకు 80 శాతం, రూ.2,00,001 రూ. 4,00,000 వరకు రుణం తీసుకుంటే 70 శాతం వరకు రాయితీ ఇవ్వనున్నారు. రూ.4 లక్షల రుణం తీసుకుంటే అత్యధికంగా రూ.2.80 లక్షల రాయితీ ఉండటంతో అత్యధికులు ఇదే యూనిట్ విలువను ఎంచుకున్నట్లు తెలిసింది.



ఆదివారం న్యూఢిల్లీలోని జంగ్‌పురా మదరాసి క్యాంపులో కూల్చివేతల సందర్భంగా ఆందోళన చేస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

# 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు

>> గురైన వారిలో నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష నాయకులు, జడ్జిలు, ప్రభుత్వంతో విబేధించిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులున్నారని వారు తమ వాంగ్మూలంలో వెల్లడించారు. దాదాపు ప ది నెలల తరువాత ఈ నలుగురు అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యారు. దీని తరువాత ఈ కేసులో మీడియా అధినేత శ్రవణ్ రా వు పేరు వెలుగులోకి వచ్చింది. అయితే అప్పటికే ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావు అమెరికాకు పారిపోయారు. వీరిద్దరు గత ఏడాది ఫిబ్రవరి నెలలో అంటే ఫోన్ ట్యాపింగ్ వెలుగులోకి వచ్చే అవకాశం వుందని తెలియగానే అమెరికాకు పారిపోయారు. వీరిద్దరిని భారత్‌కు రప్పించేందుకు అప్పటి నుంచి ఈ కేసును వి చారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. వీరిని భారత్‌కు రప్పించేందుకు నాంపల్లి కోర్టు నుంచి అరెస్టు వారంట్ జారీ చేయించి, ఆ త రువాత సిబిఐ చేత పారిస్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయానికి పంపి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూశారు. ఇదే సమయంలో ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావు భారత్‌కు రాకుండా వుండేందుకు అమెరికా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. అనంతరం తమకు ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని మొద ట నాంపల్లి కోర్టు, ఆ తరువాత హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా రెండు చోట్ల తిరస్కరణకు గురవడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో మొదట శ్రవణ్ రావుకు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా ఆ తరువాత ఆయన అమెరికా నుంచి భారత్‌కు వచ్చి ఫోన్ ట్యాపింగ్ కేసులో వి చారణకు మూడుసార్లు హాజరయ్యారు. అయితే విచారణకు ఆయన సహకరించలేదని పోలీసు అధికారులు కోర్టుకు తెలిపి కస్టడీ పిటిషన్ కోరారు. ఇదే సమయం లో సిసిఎస్‌లో నమోదైన ఆరున్నర కోట్ల రూపాయల చీటింగ్ కేసులో శ్రవణ్‌రావును అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇక ఈ కేసులో మిగిలిన ఏకైక ముద్దాయి ప్రభాకర్ రావు పాస్‌పోర్టును కేంద్రం రద్దు చేయడంతో పాటు నాంపల్లి కోర్టు జూన్ 20వ తేదీలోగా విచారణకు రాకుంటే ఆస్తులు జప్తు చేయాలని ఆదేశాలు జా రీ చేసింది. దీని తరువాత ప్రభాకర్ రావు సుప్రీం కోర్టులో మధ్యంతర బెయిల్ పొందడంతో పాటు భారత్‌కు వచ్చేందుకు తాత్కాలిక పాస్‌పోర్టు పొందారు. దీ ని తరువాత తాను సిట్ ఎదుట విచారణకు హాజరవుతున్నట్లు ఆయన పోలీసులకు సమాచారం అందించారు. సిట్ ఎదుట హాజరయ్యేందుకు ఆయన అమెరికా నుంచి బయలుదేరినట్లు తెలిసింది. బహుషా సోమవారం నాడు ఆయన హైదరాబాద్‌కు వచ్చే వీలుంది. ప్రభాకర్ రావుపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసే అవకాశాలు లేవు. అయితే ఆయనపై లుకవుట్ నోటీసులు వుండడంతో శంషాబాద్ విమా నాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు నిలువరించే వీలుంది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాలతో పాటు తనకు మంజూరైన తాత్కాలిక పాస్‌పోర్టును చూపించి వి మానాశ్రయం నుంచి ఆయన బయటకు వచ్చే వీలుంది.

**ప్రభాకర్ రావు వెల్లడించే విషయాలపై ఉత్కంఠ**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో 15 నెలల తరువాత పోలీసుల ఎదుట విచారణకు హాజరవుతున్న ప్రభాకర్ రావు ఏమి చెబుతునాడనే దానిపై ఉత్కం ఠ నెలకొంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నలుగురు పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని చెప్పడ ం తెలిసిందే. దీనిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతాడనేది చూడాల్సి వుంది. నలుగురు అధికారులు చెప్పినదానిని ఆయన అంగీకరిస్తారా...? లేదా తన అధికారాల మేరకు ఫోన్ ట్యాపింగ్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు చెబుతారా...? అనేది చూడాల్సి వుంది.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలు

>> భరిస్తోందన్నారు. నిరుపేదలకు ఐదు కేజీల బియ్యం ఇస్తున్నారని చెప్పారు. ఐటీ సెక్టార్, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, తొలిసారి బిసి జనాభా సేకరణ చేయాలని చెప్పిందే బిజెపి అన్నారు. ఏ రోజు మహిళల కోసం రిజర్వేషన్లను కల్పించలేదన్నారు. మోదీ ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వమన్నారు. అనేక సంస్కరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్, వాస్తవ పరిస్థితులు తెలియదన్నారు. ఎవరో రాసిన స్పీచ్‌ను చదివి వినిపిస్తారని కిషన్ రెడ్డి విమర్శించారు. రక్షణ రంగంలో దిగుమతి నుంచి ఎగుమతి స్థాయికి.. పేదప్రజలకు బియ్యం, గ్యాస్ సిలిండర్, గృహాలు, నీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆయుష్మాన్ భారత్, 70ఏళ్ల దాటిన వారికి కూడా వైద్యం అందే ఏర్పాటు చేశారన్నారు. గతపదేళ్లుగా 4 కోట్ల నిగృహాలు నిర్మించామని చెప్పారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, కరోనా సమయంలో సమర్థవంతంగా పరిస్థితులను ఎదుర్కోవడం, డిజిటల్ లావాదేవీల్లో నెంబర్ 1గా ఎదగడం, 98 శాతం సెల్ ఫోన్ల దిగుమతి నుంచి ప్రస్తుతం చైనాను దాటి అమెరికా లాంటి దేశానికి ఐఫోన్‌లు ఎగుమతి చేసే దేశంగా భారత్ నిలిచిందన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు, ఎంఎస్‌పీ ధరలు పెంచామన్నారు. రక్షణ రంగంలో దిగుమతి నుంచి ఎగుమతుల స్థాయికి ఎదిగామన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా పూర్తి దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు 53 దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలెక్కడా అని కేంద్ర మంత్రి నిలదీశారు. తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధితో వ్యవహరించే పార్టీ తమదన్నారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాన్ని రక్షించే పరిస్థితి ఈ కుటుంబ పార్టీకి, అవినీతి పార్టీకి లేదన్నారు. విశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు. 77 లక్షల మంది ప్రజలు మనకు ఓటువేస్తారని అనుకోలేదని, ఇంకా కొద్దిగా కష్టపడితే 13 స్థానాలు దక్కేవన్నారు. రానున్న సమయంలో ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా, కేంద్రం సాధించిన విజయాలను చెబుతూ, సమస్యలప గళమెత్తుతు ముందుకు వెళితే బిజెపి అధికారంలో రావడాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఎవరో వస్తారని, ఎవరో చేస్తారనే భావనను వదిలివేయాలని, ప్రతీ బిజెపి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. విశ్వాసంతో ముందుకు వెళితే ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

ప్రధాని స్ఫూర్తితో, సందేశంతో కలిసి మెలిసి అందరం ఒకటే జెండా, ఏజెండాగా ముందుకు వెళ్లాలన్న విషయాన్ని పునరుద్ఘాటించారు. 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. యోగా దినోత్సవాన్ని కూడా పెద్ద ఎత్తున 20వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. అన్ని మండలాలు, జిల్లాలో పదేళ్ల యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సుపరిపాలన కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. జిల్లా, మండల అధ్యక్షుల చేత నిర్వహించే ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒకరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# వరద నీటిలో జనం కన్నీరు

>> చనిపోయారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. రహదారులపై భారీగా వరదనీరు చేరటం వల్ల వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. అసోంలోని 15 జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. 6 జిల్లాల్లో ఏకధాటిగా కురిసిన భారీవర్షాలకు వరదలు సంభవించాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. కామ్‌రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మహిళలుసహా ఐదుగురు చనిపోయారు. గువాహటితోపాటు పలుపట్టణాల్లో రహదారులు చెరువుల్లా మారాయి. జనజీవనం స్తంభించింది. కరెంటు సరఫరా నిలిచిపోయింది. పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. 15 జిల్లాల్లోని సుమారు 78వేలమందిపై భారీ వర్షాల ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మణిపుర్‌లో ఏకధాటిగా కురిసిన వర్షాలకు సుమారు 883 ఇళ్లు దెబ్బతిన్నాయి. వేలాదిమంది ఇబ్బందిపడ్డారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మిజోరం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్‌లో కూడా భారీ వర్షాల కారణంగా పలువురు మరణించారు. వరద ప్రభావిత రాష్ట్రాల్లో సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయకచర్యలు చేపట్టాయి.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 121 పేజీలు: 10+4 వెల: 6.50

గాజాపై అరనిముషంలో 50 బాంబులు 5

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నేటి నుంచి స్లాట్‌బుకింగ్ 6

## అవకాశం ఇస్తే మళ్లీ వస్తా..



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మిస్ వరల్డ్ ఓపల్ సుచాతా

హైదరాబాద్ ఓ మధుర జ్ఞాపకం..
తెలంగాణ ఆతిథ్యం మరువలేను
'కిరీటం'తో బాధ్యత పెరిగింది
'ప్రపంచ సుందరి' ఓపల్ సుచాతా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** హైటెక్స్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్ లాండ్ సుందరి ఓపల్ సుచాతా చువాంగ్ శ్రీ టైటిల్ గెల్చుకున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాత అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మిస్ వరల్డ్ కావాలన్నది తన కల అని చెప్పింది. 'ఇన్నాళ్లకు నా కల నెరవేరింది. తెలంగాణ ఆతిథ్యం బాగుంది. ఇక్కడ చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయి. ఓపల్‌ఫర్ హర్ ప్రాజెక్టుకోసం మరింత కృషి చేస్తా' అని ప్రపంచ సుందరి ఓపల్ సుచాత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తన హృదయపూర్వక >>2

# యువత భవితకే 'యువ వికాసం'



అర్హుల జాబితాపై మరింత స్క్రీనింగ్
5న కేబినెట్ భేటీలో కీలక అంశాలపై నిర్ణయం
ఉద్యోగుల సమస్యలకు త్వరలో పరిష్కారం
కమాండ్ కంట్రోల్‌లో మంత్రులతో సిఎం రేవంత్ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** ఈ నెల 5న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవాల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధిదారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి >>2

# బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలు



హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన పదాధికారుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

జీరో టాలరెన్స్‌తో మోడీ నీతివంతమైన పాలన
కాంగ్రెస్ హయాం ఉగ్రదాడుల్లో 42వేల మంది మృతి
పదాధికారుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రపంచం మొత్తం నరేంద్ర మోడీ పాలనపై విశ్వాసం, నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. 11ఏళ్ల పాలనలో ఒక్కరూపాయి అవినీతి లేకుండా కొనసాగించారన్నారు. యూపిఏ హయాం అంతా కుంభకోణాల మయమే అని ఆరోపించారు. జీరో టాలరెన్స్ విధానంతో నీతివంతమైన పాలనను ప్రధాని మోడీ దేశానికి అందించారన్నారు. ఆదివారం నాంపల్లిలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశం అనంతరం విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు. మోడీ పదకొండేళ్ల పాలనపై వివరాలను ప్రతీ ఇంటికి, గ్రామాలలోని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రం 32 శాతం నిధులను ఇచ్చేవారు. ప్రస్తుతం 42 శాతానికి పెంచి రాష్ట్రాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని విశ్వాసం, నమ్మకం, కమిట్మెంట్ కొనసాగిస్తున్నామన్నారు. జిఎస్‌టి ద్వారా అవినీతి లేకుండా సమర్థవంతమైన పన్నుల విధానాన్ని రూపొందించారు. దేశంలో హైదరాబాద్‌తో సహా ఉగ్రవాద దాడులు జరిగేవన్నారు. గత 11 ఏళ్లలో ఒక్క ఉగ్రవాద దాడి జరగకుండా కాపాడారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడుల్లో పౌరులు, సైనికులు 42వేల మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నూతన రైళ్లు, 1300 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్న ఘనత బిజెపి, ఎన్‌డిఎ, ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. తెలంగాణలో కూడా బిజెపిని విమర్శిస్తున్న వారు 40 స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్నామని తెలుసుకోవాలని చెప్పారు. ఇందిరా పార్కులో కాంగ్రెస్ హయాంలో నాచారం, కూకట్‌పల్లి, పటాన్ చెరువు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పారిశ్రామిక వేత్తలు వచ్చి ధర్నాలు చేసేవారన్నారు. ఏ ఒక్క రంగానికి విద్యుత్ కొరత లేకుండా మోడీ ఆవిష్కృతం చేశారన్నారు. ఎరువుల కోసం క్యూలో ఉన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉండేదన్నారు. ప్రస్తుతం ఎరువుల కొరత లేదన్నారు. ఒక్క రూపాయి పెంచకుండా, లక్షలాది రూపాయల సబ్సిడీ ఇచ్చేవారిమన్నారు. మోడీని, బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వారణాసి, ఉజ్జయినీ మహాంకాళీ దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత మోడీదే అన్నారు. కాంగ్రెస్ 370, ఐఎస్ఐ లాంటివి శాపాలేనన్నారు. వారి చేతగాని తనంతో దేశం ఉగ్ర కార్యకలాపాలను >>2

## ఆడివస్తుండగా ఘోర ప్రమాదం

నైజీరియాలో వంతెనపై నుంచి పడిన బస్సు
21 మంది క్రీడాకారులు, అధికారులు దుర్మరణం

**బగోటా, జూన్ 1:** నైజీరియాలో జరిగిన ఘోర ప్రమాదంలో 21 మంది క్రీడాకారులు, అధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఓగున్ రాష్ట్రంలోని జాతీయ క్రీడలను ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కానో పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉనన దకాసోయే పట్టణంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఓగున్ రాష్ట్ర రాజధాని అబే ఒకుటా నుంచి ప్రయాణిస్తున్న కోస్టల్ బస్సు రాత్రంతాప్రయాణించి ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఒక వంతెనపైనుంచి అదుపు తప్పి కింద పడిపోయింది. ఈ ఘటన సమయంలో బస్సులో >>2

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేడే



ముఖ్యఅతిథిగా జపాన్ సిటీ మేయర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1:** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ ఘనంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీముఖ్య అతిథిగా రానున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను రేపు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఈ వేడుకలు >>2

## 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వుండి 16 నెలలుగా అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు ఎట్టకేలకు ఈ కేసును విచారిస్తున్న సిట్ ఎదుట హాజరయ్యేందుకు నిర్ణయించారు. ఈ మేరకు ఆయన సిట్ అధికారులకు సమాచారం అందించారు. ఈనెల 5వ తేదీన ఆయన సిట్ ఎదుటహాజరు కానున్నారని తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి భారత్‌కు బయలుదేరారు. సోమవారం ఆయన నేరుగా హైదరాబాద్‌కు రానున్నారని సమాచారం. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపి, రాజకీయంగా దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో 15 నెలల తరువాత మరోసారి కదలిక వచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి నెలలో ఫోన్ ట్యాపింగ్ అంశం వెలుగులోకి రావడం, మార్చి పదవ తేదీన దీనిపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం తెలిసిందే. అనంత రం వరుసగా చోటుచేసుకున్న పరిణామాల తరువాత నాటి ఎస్ఐబి డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుప తున్న, భూపాలపల్లి పాటి అదనపు ఎస్‌పి భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులు అరెస్టవడం విదితమే. వీరిని విచారించగా అప్పటి ఎస్ ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డామని, ట్యాపింగ్‌కు >>2



## రష్యాపై భారీగా డ్రోన్ దాడులు

40 విమానాలను ధ్వంసంచేసిన ఉక్రెయిన్
మాస్కో దాడులు విజయవంతంగా తిప్పికొట్టామన్న జెలెన్‌స్కీ
నేడు ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు

**మాస్కో, జూన్ 1:** రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్‌దాడి నిర్వహించింది. తూర్పు సైబీరియాలో ఆదివారం కేవలం మిలిటరీ బేస్‌పైనే ఫోకస్‌పెట్టి ఈ డ్రోన్‌దాడులుచేసింది. రష్యాలోని ఇర్కుట్స్క్ ప్రాంత గవర్నర్ ఈ దాడులను ధృవీకరించారు. శ్రీద్ని గ్రామంలో ఉన్న మిలిటరీ యూనిట్ లక్ష్యంగా దాడులుచేసిందని సైబీరియాలో ఈ తరహా దాడి మొదటిసారి జరిగిందన్నారు. సెక్యూరిటీసర్వీస్ ఆఫ్ ఉక్రెయిన్ భారీ ఎత్తున స్పెషల్ ఆపరేషన్‌చేపట్టిందని, 40 రష్యా విమానాలను ధ్వంసంచేసినట్లుప్రకటించింది. రష్యాభూభాగంలోకి చొచ్చుకువెళ్లి మరీ దాడులుచేసామని,ఏకకాలంలో ఎస్‌బియు రష్యా మిలిటరీ ఎయిర్ ఫీల్డ్‌లన్నింటిపైనా దాడులుచేసినట్లుతెలిపింది. వాటిలో ఓలేన్యా, బెలాయా ఎయిర్‌ఫీల్డ్‌బేస్‌లు కూడా ఉన్నాయి. ఈ దాడిలో టియు 95, టియు 22ఎం3 బాంబర్లు ఎ-50 ఎయిర్‌క్రాఫ్ట్‌లను ధ్వంసంచేసినట్లు ప్రకటించింది.శత్రుదేశంబాంబర్లను ధ్వంసం చేసేందుకు మరిన్ని దాడులు తప్పవని ప్రకటించింది. >>2

## జూ.కాలేజీలు నేటినుంచి పునఃప్రారంభం




ప్రభుత్వ కాలేజీల్లో 30 వేలు, ప్రైవేటులో 4 లక్షలపైనే అడ్మిషన్లు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం 2025-26 విద్యా సంవత్సరం నేటి(జూన్ 2-సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. 64 రోజుల వేసవి సెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీలన్నీ కూడా నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు మే 31తో మొదటి విడత దరఖాస్తులన ప్రక్రియ ముగిసింది. అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థుల వివరాలను ఇంటర్ బోర్డుకి సమర్పించడానికి జూన్ 30 వరకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న 1300 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో సుమారు 4 లక్షల మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో చేరగా.. 430ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 30వేల మంది చేరినట్టు తెలుస్తోంది. నేటి నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంతోపాటు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులు ప్రారంభం కానున్నాయి. 2024-25 విద్యాసంవత్సరం చివరి పనిదినంగా మార్చి 29కాగా.. మార్చి 30నుంచి జూన్1 వరకు 64 రోజుల పాటు వేసవి సెలవులు కొనసాగాయి. వేసవి సెలవుల అనంతరం నేడు తిరిగి రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్ల జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 6,008 అధ్యాపకపోస్టులు మంజూరుకాగా వాటిలో ప్రస్తుతం 5,234 మందే రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లు కొనసాగుతున్నారు. మరో774 జేఎల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి స్థానంలో కొందరు కాంట్రాక్ట్ విధానంలో, మరికొందరిని గెస్ట్ లెక్చరర్లుగా కొనసాగిస్తున్నారు. నేటి(జూన్ 2) నుంచి 2025-26 >>2

## నేడు జెఇఇ అడ్వాన్స్‌డ్-25 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలు నేడు(సోమవారం) విడుదల కానున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి మే 18న జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 పరీక్షను నిర్వహించిన సంగతితెలిసిందే.ఈఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. >>2

## గద్దర్ ఫిల్మ్ అవార్డులకు భారీగా ప్రోత్సాహక నగదు

ఉత్తమ చిత్రానికి రూ.10 లక్షలు 2

## వరద నీటిలో జనం కన్నీరు


ఆదివారం గువాహతిలో మెడలోతు నీటిలో రోడ్డుదాటుతున్న ప్రజలు



### కొండచరియలు విరిగిపడి 30 మంది మృతి

గువాహతిలో ఒక్కరోజే 11 సెం.మీ వర్షపాతం
మేఘాలయ, మణిపూర్, మిజోరంలోనూ కుండపోత

**ఇటానగర్, జూన్ 1:** ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టించాయి. 2రోజుల వ్యవధిలో కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి 30మంది మృతి చెందారు. గువాహటిలో 67ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఒక్కరోజే 11 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. 15జిల్లాలపై వర్షప్రభావం ఉండగా సుమారు 78వేలమంది ప్రభావితులయ్యారు. అసోం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, మిజోరం రాష్ట్రాల్లో ఆకస్మిక వర్షాలతో జనజీవనం స్తంభించింది. అరుణాచల్ ప్రదేశ్ ఈస్ట్ కమాంగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి కారు అదుపుతప్పి పక్కన ఉన్న 150మీటర్ల లోయలో పడింది. ఈ ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురు మరణించారు. లోయర్ సుబన్ సిరి జిల్లాలో కొండచరియలు విరిగిపడి పొలంలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు >>2

వార్త

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు.
సోమరితనం కష్టాలను కొనితెస్తుంది.

-ఐ.జాన్సన్

# 'హార్వర్డ్'కి గ్రహాణం!

ప్రపంచానికే మహోన్నత విద్యా వటవృక్షంగా పేరొందిన హార్వర్డ్ యూనివర్సిటీ మూలాలు ఒక్కసారిగా కూకటివేళ్లతో పీకేసేందుకు ప్రయత్నం జరుగుతోంది. 'అమెరికా ఫస్ట్' అన్నిటా అమెరికాయే, అమెరికన్లే ముందుండాలన్న సంకల్పంగొప్పదే. కానీ ఏదో కక్ష కట్టినట్లు, 'ట్రంప్' గురి చూసి కొట్టడాన్ని విద్యాలోకం హర్షించడం లేదు. ఒక సంస్థను నిలబెట్టడం ఎంతో కష్టం. కూల్చడం ఎంతో తేలిక అన్న అనుభవాలు ప్రపంచంలోనే ఎన్నిటినో చూస్తున్నాం. అందుకే ఇప్పుడు 'హార్వర్డ్' యూనివర్సిటీ విషయంలో జరుగుతున్న హానికర సందర్భాలు ఏవీ ప్రపంచ మేధావులకు రుచించడం లేదు. అసలిలా జరుగుతుందని ఎవరూ ఎప్పుడూ ఊహించరు. ఎవరికి ఎవరిపైనైనా, ఏసంస్థపైనైనా ఏ సందర్భంలోనైనా ఆగ్రహం కలుగవచ్చు. కాదనలేం. ఎంతో మంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాధినేతలు విద్యాప్రముఖులు విద్యనభ్యసించిన హార్వర్డ్ విశ్వవిద్యాలయాన్ని కూల్చడమంటే క్షమించలేం. ఆ విద్యావ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా అమెరికా దేశాధినేత చేస్తున్న ప్రయత్నాలపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ నిర్ణయంలో దుస్సాహసముంది. ప్రపంచదేశాల్లో ఏ దేశంపైనైనా ఈర్ష్యా ద్వేషాలను వెళ్లగక్కడం ఆయనకు తగునేమో! కానీ స్వదేశంలో అందనంత ఎత్తు ఎదిగిన విద్యావృక్షాన్ని సైతం కూల్చాలనుకునే టెంపరి తనమేమిటో ఆయనకు కూడని పనిఅని సర్వే సర్వత్రా వినవస్తున్న మాట. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక 'జన్మభూమిపై చూపిన ప్రేమను ఎవరూ విమర్శించలేదు. కానీ నిర్ణయాలను జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా ఆ 'వర్సిటీలో ప్రవేశాలపై ఆంక్షలు పెట్టారు. కానీ ఎందుకో మరో 30రోజులు గడువు ఇచ్చారు. తీరా ప్రవేశాలయ్యాక సదరు యూనివర్సిటీ డిగ్రీలు, పరిశోధనా పత్రాలు చెల్లవని ఆదేశం తరపున తీర్మానం చెబితే ఇంకేముంది. దేశవిదేశాల్లో అభాసుపాలయ్యేది అమెరికన్ హార్వర్డ్ యూనివర్సిటీయే. చదువుల్లో విద్యాసోపానాలుగా ఉండే విశ్వవిద్యాలయాల్లో రాజకీయ కలాపాలుండవని కానీ, ఔత్సాహిక విద్యార్థుల్లో సామాజిక స్పృహ ఉండదని కీర్తించలేము. అక్కడ కూడా ఓ చిన్న సైజు మానవాళి స్వరూప స్వభావాలు, వైషమ్యాలు ఉండనే ఉంటాయని చరిత్ర చెప్పేసత్యాలు. ఎన్నో కీలక ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు వేదికలైన సందర్భాలు, వాటిపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడమూ సర్వసామాన్యమే. గాజాలో జరుగుతున్న మారణహోమంపై అమెరికా ప్రభుత్వ పాత్రను నిలదీసే క్రమంలో ఆ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సదస్సులు, నిరసనలు 'ట్రంప్'కు నచ్చనందునే హార్వర్డ్‌పై కన్నెర్రకు కారణమని బయటకు తెలుస్తున్న అంశం. 'హార్వర్డ్'ను లొంగదీసుకునేందుకు ఈ మధ్యనే కొన్ని నిధులను కూడా అమెరికా ప్రభుత్వంనిలిపివేసింది.

అంటే ఇవేవో ప్రచ్ఛన్న విషయాలేమీ కావు. హార్వర్డ్ వర్సిటీపై ట్రంప్ నేరుగానే యుద్ధం ప్రకటించారు. ఆ విజయంలో తాము విజయం సాధిస్తామనే ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సామాజిక మధ్యమాల్లో అమెరికా అధ్యక్షుడి పోస్ట్ ఒకటివైరల్ అవుతోంది. 'యూదు వ్యతిరేక హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లలో మూడు బిలియన్ డాలర్ల నిధులకు కోత విధించాలని అనుకుంటున్నట్లు ఆ పోస్టులో ఉంది. ఆ నిధులను ట్రేడ్‌స్కూళ్లకు మళ్లించే ఏర్పాటున్నట్లుఆయన వెల్లడించారు. విదేశీ విద్యార్థుల నుంచి ఫీజుల మూలకంగా సేకరించే మొత్తాలు విరాళాలు 'హార్వర్డ్'కు పెద్ద ఆదాయవనరు. ఆ యూనివర్సిటీ కేంద్రంగా రాడికల్ ఉద్యమాలు జరుగుతున్నాయని, అవే అమెరికాను బలహీనపరుస్తాయని సాకు చెప్పడాన్ని బట్టి ఓ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత వాక్కు గుర్తుస్తోంది. 'పిచ్చికుక్కను చంపాలన్నా దానికి పిచ్చిదని పేరుపెట్టి చంపితేనే జనం హర్షిస్తారన్నది దాని సారాంశం. తాజాగా విశ్వవిద్యాలయాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థల జోక్యాన్ని హార్వర్డ్ యూనివర్సిటీ పాలకులు తిరస్కరించారు. అకడమిక్ స్వేచ్ఛకు ఇలాంటి నిర్ణయాలు ఆటంకాలని అటువైపు నుంచి జవాబురావడంతో ట్రంప్ ప్రభుత్వానికి మరీ మంటెక్కిపోయింది. కాగా ఈ ఒక్క యూనివర్సిటీ తప్ప మిగిలిన యూనివర్సిటీలన్నీ 'దర్యాప్తు' షరతులకు లొంగాయి. అందుచేత ఒకవేళట్రంప్ నిర్ణయాలపై హార్వర్డ్ చేయగలిగేది ఒంటరి పోరాటమే. పురాతన యూనివర్సిటీగా పొందిన అన్ని మినహాయింపులనూ రద్దు చేసే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. దాదాపు ఆర్థిక దిగ్బంధనం చేసి పద్మవ్యూహం పన్నుతున్నట్లు అర్థమవుతోంది. ఇప్పుడు సదరు విశ్వవిద్యాలయాలో ఎంతమంది విదేశీ విద్యార్థులు ఉన్నారో వివరాలు అడిగింది. చైనా అధ్యక్షుడు జి-జిన్‌పింగ్ కుమార్తె జి.మింగ్జి తనఉనికి తెలియకుండా హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమె ఇక్కడ చదువుకొనసాగిస్తున్నదీ లేనిదీ తేల్చేందుకే 'హార్వర్డ్'వారని విదేశీ విద్యార్థుల వివరాలు అడిగి ఉండొచ్చునని చర్చ జరుగుతోంది. చైనా వీసాలను రద్దు చేయడం వెనుక ట్రంప్ ఉద్దేశమేమిటో తెలియాల్సి ఉంది. దీని విషయమై హార్వర్డ్ పాలకుల వైఖరితెలిస్తే ట్రంప్ ఏమంటారో చూడాలి. ప్రస్తుతానికైతే హార్వర్డ్‌లో ప్రవేశాలు లేకుండా నిలువరించిన ఆదేశాలపై న్యాయస్థానం సస్పెండ్ చేసింది. ఈ వర్సిటీ యూదు విద్యార్థుల ప్రవేశానికి హార్వర్డ్ సానుకూలంగా లేదని హమాస్ అనుకూల సానుభూతిని ప్రోత్సహిస్తోందని, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం నివేదికను సిద్ధం చేసింది. హార్వర్డ్ క్యాంపస్‌లో చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాలకు సమన్వయం చేసుకుంటోందని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టినోయెమ్ వివరిస్తున్నారు. హార్వర్డ్‌లో ఏడువేల మంది స్వదేశీ విదేశీ విద్యార్థుల భవితవ్యం ఏమిటో కాలమే చెబుతుంది.

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.



కె.స్టాన్‌స్లావిస్కి

# ప్రజావాక్కు



## బస్సులకు ఫిట్ నెస్ తప్పనిసరి

జూన్ రెండోవారం పాఠశాలలు తెరచుకోనున్నాయి. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత ఖర్చుకైనా వెనకాడడం లేదు. మంచి విద్యాసంస్థ ఎంపికతో పాటు తమ పిల్లలసురక్షిత ప్రయాణం కోసం ప్రైవేట్ సంస్థల వ్యాన్లు, బస్సుల ఫిట్నెస్, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, నిబంధనల మేరకు వాహనం ఉన్నదాలేదా కూడా తప్పక ఆరా తీయాలి. విద్యార్థులుకూర్చునేందుకు అనువైనసీట్లు, ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర ద్వారం, అద్దాలు, కిటికీలకు ఇనుప జాలీలు, పిల్లలు బస్సు ఎక్కడం, దిగే సందర్భాల్లో బస్సు క్లీనర్ అందుబాటులో ఉండాలి. అన్ని జాగ్రత్తలు ఉంటేనే తమ పిల్లలు క్షేమంగా ఇంటికి చేరుతారు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## విద్యావిధానాల్లో సమూల మార్పులు రావాలి

ప్రతి గ్రామంలోనూ ఈరోజుల్లో పదవ తరగతి పాసైన యువతులు ఉన్నారు. అంగన్వాడివ్యవస్థ ఒక కుళ్ళిపోయిన వ్యవస్థ. అవినీతి వ్యవస్థ. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ప్రతిపాఠశాలలో ఎలిమెంటరీస్కూల్‌ను ఆ గ్రామంలో పెళ్లి కాని యువతుల చేత రన్ చేయించాలి. ఆరవ తరగతినుండి ప్లస్‌టు వరకు (ఇంటర్మీడియట్ విద్య లేకుండా)హైస్కూల్ విద్యగానే మార్పులుచేసే ప్రతిసబ్జెక్టు వంద మార్కులుండేలాగా చూడాలి. అవసరంలేని ఆర్ట్స్ కామర్స్ సబ్జెక్టులు మూసివేయాలి. కాలంచెల్లిపోయిన డ్రిల్లు డ్రాయింగ్ క్రాఫ్ట్ పోస్టులను తీసివేయాలి. డ్రిల్ మాస్టర్లు లేదా ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్లుఎగరలేనివాళ్లు నడవలేని వాళ్లుఈఆటచేతకాని వాళ్లని ఉద్యోగంనుంచి తీసివేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## టీచర్ల అభిప్రాయంతోనే నిర్ణయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక చర్చల్లో భాగంగా ఎస్జిటి ఉపాధ్యాయులకు టీచర్ల బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్లో మిగతా వారికి వెబ్ కౌన్సిలింగ్‌ద్వారా జరుపుతామని హామీ ఇచ్చారు. అయితే వివిధ ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులలో కొందరు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని, మరికొందరు వెబ్ కౌన్సిలింగ్ కావాలని భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని ఉపాధ్యాయుల అభిప్రాయంతోనే నిర్ణయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## సబ్ జైలు ఏర్పాటు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ లేకపోవడం వల్ల ఇక్కడ నేరం చేసిన ఖైదీలు సమీపంలోని పరకాల ఖమ్మం జైలుకు వెళ్లాల్సి వస్తుంది గతంలో వరంగల్ జిల్లా కేంద్రంగా కారాగారం ఉండేది. దాన్ని కూల్చివేసి ఆ ప్రదేశంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. నిత్యం భూపాలపల్లి జిల్లాలో నేరగాళ్ల వివిధ కేసుల్లో సంబంధం ఉన్నవాళ్లు జైలుకు వెళ్లాలంటే దూర ప్రదేశంలో ఉన్న జైలుకు వెళ్లాల్సి వస్తుంది. ప్రజల సౌకర్యార్థం ఇక్కడనే సబ్ జైల్ నిర్మించాలి. సింగరేణి పరిధిలో నిత్యం అనేక ప్రమాదాలు ఆస్తి భూతగాథాలు గొడవలు జరుగుతాయి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

## జిల్లాల పేర్లు మార్పు

ఇటీవల కొన్ని జిల్లాల పేర్లు మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జిల్లా పేరు అంటే అది అక్కడి ప్రజల గుర్తింపు, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబం. అలాంటి విషయాల్లో మార్పులు చేయడాన్ని ప్రజలు తేలికగా తీసుకోలేరు. ప్రభుత్వాలు పరిపాలనాసౌలభ్యం, ప్రజల అభిమతం, చారిత్రక నేపథ్యాలనుపరిగణనలోకి తీసుకునిపేరు మార్పులు చేస్తే, అవి సమర్థించదగినవే. కానీ ప్రజలతో సంపూర్ణ సంప్రదింపులు లేకుండా, రాజకీయ నిర్ణయాల నేపథ్యంలో మార్పులు చేయడమంటే ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. పేరు మార్పులపై నిర్ణయాలు తీసుకోవడం ముందు ప్రజాభిప్రాయం, చరిత్ర, స్థానిక సంస్కృతిని గౌరవించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## సంప్రదాయాన్ని పాటించాలి

ఈ కాలంలో ఆడపిల్లలు బాగాచదువుకోవడం, ఉద్యోగాలు చేయడం మొదలైన తరువాత వారికి వంటచేయడం చేత కావట్లేదు. వివాహమయిన తరువాత చాలా శ్రమపడవలసి వస్తోంది. ఏ కూర ఎలా చేయాలనేది తెలియక చరవాణిలో వంటలు యాప్‌లను చూసిచేస్తున్నారు. లేదా బయట నుంచిఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. కొంతకాలానికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. తల్లులందరికి మనవి చేసే దేమంటే ఆడపిల్లలకు అన్ని రకాల వంటలను చిన్నప్పటి నుండే నేర్పడం మొదలు పెట్టాలి. అన్నీ కృత్రిమమయితే జీవితం కూడాఅంతే కృత్రిమమవుతుంది. జీవితం రుచిమయంతో ఆత్మీయంగా అందరితో పాలుపంచుకోవాలంటే ఉన్నతమైన మన సంప్రదాయాన్ని పాటించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సింధునది జలాలు సంధికి వారధి కాగలవా?

**పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది.**



డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

జలం జీవనం, జలం సర్వ ప్రాణినాం ఉద్భవితే! జలమే సర్వస్య ములం, జలమే సర్వమయంచ!! అని నీటి ప్రాముఖ్యత తెలియచేస్తుంది ఈ శ్లోకం. మానవాళి మొత్తం నదుల వెంటనే నాగరికత, నగరాలు వెలసి, ఒక నూతన ప్రపంచానికి పునాది వేసింది నదులు మాత్రమే. భారత దేశానికి పేరు ఇచ్చింది కూడా సింధు (ఇండస్) నది మాత్రమే. ఇండియాకు గుర్తింపుకూడా ఇండస్ నదుల ద్వారా మాత్రమే అని అర్థం అవుతుంది. మన జాతీయ గీతంలో కూడా స్పష్టంగా 'పంజాబ్, సింధు, గుజరాత మరాఠా, వింధ్య, హిమాచల, యమునా గంగా' అని స్పష్టంగా మనం పాడుతాం. ఒక విధంగా మన జాతీయ గీతం, మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. పూర్వ కాలంలో సింధు నది పరాయి ఆక్రమణ దారులకు ఒక జల రక్షణ కవచంలాగా ఉండేది. సింధునది భారత్, పాక్ మధ్య సంధికి లేదా పాకిస్థాన్ భారత్లో విలీనానికి ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషిద్దాం. సింధు నదికి ప్రధానంగా ఆరు ఉపనదులు (ఇండస్, చీనాబ్, ఝులుమ్, రవి, బియాస్, సట్లెజ్) భారత్ హిమాలయాలలో మొదలై, భారత్‌లోని లడక్, జమ్మూ, కాశ్మీర్, హిమాచల్, పంజాబ్ మీదుగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిట్, పాకిస్థాన్‌లోని పంజాబ్, తర్వాత సింధ్ ప్రాంతంలో ప్రవహించి, అరేబియాన్ సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రాంతమే ఇండస్ వాలీ నాగరికతకు, భారత దేశ పునాదికి మూలం. ప్రతి ఏడాది హిమాలయాల నుండి సింధునది ద్వారా దాదాపు 6700-7700 (టీఎంసీ)జలాలు ప్రవహిస్తాయి. అందులో దాదాపు 75 శాతం -80శాతం భారత్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉత్పత్తి అవుతుంటే, పాకిస్థాన్‌లో కేవలం 20-25శాతం, అది కూడా కేవలం రుతుపవనాల ఆధారిత వర్షాధారిత నీరుమాత్రమే. ఉదాహరణకు మొత్తం గోదావరి, కృష్ణ నదుల నీటి ప్రవాహం కేవలం 6000 టీఎంసీ నీళ్ల మాత్రమే. 1960 ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఫెయిల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ కరాచీలో ఒప్పందం చేసుకోవటం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం భారత దేశానికి 15శాతం, పాకిస్థాన్‌కు 85శాతం నీళ్ల వాటా, తూర్పు నదులు అయిన రవి, బయాస్, సట్లెజ్ భారత్‌కు, పడమర ఉన్న ఇండస్, చీనా బ్, ఝిలుమ్ పాకిస్థాన్ దేశానికి. భారత పడమర నదుల మీద కేవలం ఎలెక్ట్రిసిటీకి మాత్రమే ఉపయోగించాలి. భారత్‌దేశం తూర్పు నదులను వాడుకోకుండా 10 సంవత్సరాలు పాకిస్థాన్‌కు ఆటంకం లేకుండా నీళ్ల ఇవ్వాలి. పాకిస్థాన్‌లో ఇండస్ నది మీద ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వలు కట్టుకోవడానికి భారతదేశం 62 మిలియన్ పౌండ్స్ విరాళంగా ఇవ్వాలి. ఈ ఒప్పందం రెండు దేశాల మీద ఎలాంటి సమస్యలు ఉన్నా కొనసాగాలి. అలాగే పాకిస్థాన్ అనుమతి లేకుండా ఇండియా ఇండస్ మీద ఎలాంటి ప్రాజెక్టు కట్టగూడదు.

ఇంకో విస్మయం కల్గించే విషయం ఏమిటంటే, అప్పటికీ 1948లో పాకిస్థాన్ ప్రేరేపిత ట్రైబల్ ఆర్మీ కొంత జమ్మూ కాశ్మీరు, గిల్గిట్ బాల్తిస్థాన్ ఆక్రమించుకున్నాయి. సమస్య యునైటెడ్ నేషన్స్‌లో జటిలం అయింది. ఇండియా ఇండస్ పరివాహక ప్రాంతంలోని పైభాగానే ఉన్నాంకనుక, పాకిస్థాన్ భారత్ మీద ఆధారపడి ఉంది. అవసరం పాకిస్థాన్‌ది. ఇండియాది కాదు. ముందుచూపు లేకుండా 75శాతం పరివాహక ప్రాంతం భారత్‌లో ఉన్నా, 85శాతం హక్కు పాకిస్థాన్‌కు కల్పించడం హాస్యాస్పదం. అప్పుడు భారత దేశమే చిప్పపట్టుకొని అనేక దేశాల దగ్గర 'భవతి భిక్షాన్ దేహి' అని అడుక్కునే రోజులలో 62 మిలియన్ పౌండులు పాకిస్థాన్‌కు ఇండస్ నది మీద (పాకిస్థాన్‌లో) ప్రాజెక్టులు కట్టుకోవడానికి విరాళంగా ఇచ్చిన ఘనత మన జనహర్‌లాల్ నెహ్రూగారిది.



ఉదారణకు 62 మిలియన్ పౌండులకు 1960లో 154.42 మెట్రిక్ టన్నుల బంగారం వచ్చేది. (అప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న మొత్తం బంగారం నిల్వ కేవలం 200-300 మెట్రిక్ టన్నులు మాత్రమే). ఇప్పుడు ఉన్న రేట్ ప్రకారం గ్రాముకు రూ.9606, అంటే రూ.1,46,899.75 కోట్లు (1.46లక్షల కోట్లు). మన నెహ్రూ పాకిస్థాన్‌కు విరాళం ఇచ్చారు. ఇది మొత్తం 10 విడతలలో ఇవ్వడం జరిగింది. నెహ్రూ గారిది ఎంత మంచి దాతృత్వం అంటే 1965లో పాకిస్థాన్ ఆపరేషన్ గిబ్రల్టర్ ద్వారా జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోభారత దేశంపై యుద్ధానికి దిగినా కూడా నెహ్రూ గారు పాకిస్థాన్‌కు ఇచ్చేవిరాళం ఆపలేదు. సింధునది ద్వారా 90శాతంవ్యవసాయం, 5.2 కోట్ల ఎకరాలకు సాగు నీరు, (గోధుమ, వరి, పత్తి, చెరుకు), టెక్స్టైల్ పరిశ్రమ (60శాతంఎగుమతులవాటా), సిమెంట్, ఎరువుల తయారీ, 7000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, జీడీపీలో 30శాతం వాటా, మత్స్య సంపద, 15 కోట్ల మందికి తాగు నీరు సరఫరా, భూగర్భ జలాలపెంపు జరిగింది. ఒకవిధంగా చెప్పాలంటే మాయల ఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్లు, పాకిస్థాన్‌ఆయు పట్టు సింధునదిలో ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఇండస్ నదిజలాల ద్వారా భారతదేశంలో 2.3 కోట్ల ఎకరాలకు, పంజాబ్, హిమాచల్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్‌కు నీటిసరఫరా, 4300మెగావాట్ల హైడ్రోపవర్ ఉత్పత్తి. ఇది కేవలం ఇండస్ నదిపైన 15-20 శాతం మాత్రమే భారత్ తమ హక్కులను వాడుకుంటుంది. సింధు జలాలు చాలా శక్తివంతమైనవి. అందులో దాదాపు 50,000 మెగావాట్ల పవర్ దాగి ఉంది. అందుకే సింధు నది గురించి రుగ్వేదంలో నదీనాం శ్రేష్ఠా సింధురే గర్జతే ఇంద్రవత్ శుభా సరస్వతీ మపిత్యజ్య సింధుం వందే మహా జలమ్..అంటే సింధునది అత్యంత శ్రేష్టమైనది, ఇంద్రుడిలా యుద్ధంలో గర్జిస్తోం ది, సరస్వతి కంటే తేజోవంతమైనది, ఈ మహత్తరమైన నదిని నేను నమస్కరిస్తున్నాను. అందుకే సింధునది జలాలు సంధికి శ్రీకృష్ణ రాయబారానికి మించిన జలఖడ్గం కాగలదు. సింధునదిపై భారత్ 'భారత్ సింధు అభియాన్' మొదలు పెట్టాలి. భారత్ సింధుజలాలుపూర్తిగా వినియోగానికి యుద్ధప్రాతిపదికన సన్నాహాలు మొదలుపెట్టాలి. వియన్నా కన్వెన్షన్ ఆన్ ట్రీటీస్ (ఆర్టికల్ 60) ప్రకారం ఇండస్ రద్దు లేదా పునఃపరిశీలన చేసే అధికారం భారత్‌కు ఉంది. ఇరిగేషన్, జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం, వెంటనే చీనాబ్, ఇండస్, రేఖలుమ్ నదులపై భుర్సార్ డ్యామ్, ఉర్ట్ మల్టీ పర్పస్ డాం, వాల్కోట్, జిస్పా, పాకాల కేట్, రాఫీ, కిరు శ్యాములు నిర్మాణం, ఇండస్ మీద శయోక్, సుబ్బా గ్లాసి యల్ కంట్రోల్ డ్యామ్ నిర్మాణం చేసి, నూతనంగా జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో 2.5కోట్ల ఎకరాల సాగునీటికి శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా ఇంటర్ బేసిన్ లింక్ క్యానల్స్, టన్నెల్స్ అవసరం. అంతేకాకుండా అత్యల్ప ఖర్చుతో, సింధు జలాల నుండి దాదాపు 20,000అదనపు మెగావాట్ల ఉత్పత్తి చేయవచ్చు. దానికి రాట్ల, పాకుల్, కిరు, కీర్తయి, బూర్సర్, క్వార్, నవాల్ కేట్, దుంకర్, తమాషా ప్రాజెక్టులను పూర్తిచేయాలి. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయటానికి దాదాపు 2.5-3.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. భారత్ పాకిస్థాన్‌తో ఒక నెల యుద్ధం చేస్తే ప్రత్యేక్ష పరోక్ష ఖర్చు దాదాపు 58 లక్షల కోట్లు అయ్యేది. 90 శాతం పాకిస్థాన్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తాగు నీరు ఇండస్ నది మీద ఆధారపడి ఉన్నందున తీవ్రమైన సాగు, తాగు నీటి సమస్య ఉత్పన్నమైయ్యేవి. పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధు ప్రాంతం నీటి ఎద్దడితో ప్రాంతాల మధ్య పోరాటాలు మొదలవుతాయి. 90శాతం పాకిస్థాన్ సైన్యం పంజాబ్ ప్రాంతం వారు కాబట్టి, సైన్యంమీద పూర్తి వ్యతిరేకత మొదలు అవుతుంది. పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది. అనివార్యంగా పాకిస్థాన్ భారత్ దేశాన్ని సంధికొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది. పాక్ ఆక్రమిత కాశ్మీరును భారత్‌లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్థాన్ భారత్‌లో విలీననానికి అంగీకరించడం. ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్‌కు అప్పగించడం, పాకిస్థాన్‌లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణుసంస్థకు అప్పగించడం లేదా పాకిస్థాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయిలో అమలు చేయడం వలన కచ్చితంగా సింధునది జలాలు సంధికి లేదా పాకిస్థాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది. అది అమిత్ కాల్, 2047. భారత దేశానికి స్వతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలకు లేదా అంతకు ముందు జరిగే అవకాశం ఉంది. దానికి ప్రధానంగా భారత్ ఆర్థికంగా ఇంకా బలపడాలి. అందుకు 140 కోట్ల భారత ప్రజలు 'అఖండ భారత్' స్థాపనకు సింధునది 'జలశక్తిని' సద్వినియోగం చేసుకోవాలి. ●

(రచయిత: మాజీ ఎంపి)

# మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్!

పుల్లూరు వేణుగోపాల్

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మెడికల్ టూరిజానికి గమ్యస్థానంగా మారుతున్నది. ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు, అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, నాణ్యమైన చికిత్స అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ప్రతి సంవత్సరం వేలాది మంది విదేశీయులు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారు హైదరాబాద్ వచ్చి నాణ్యమైన చికిత్సలు పొందుతున్నారు. విదేశాల్లో సాధ్యం కానీ ఎన్నో కష్టమైన సర్జరీలు హైదరాబాదులోని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో విజయవంతంగా చేసి చూపిస్తున్నారు. అమెరికా, యూరప్ వంటి దేశాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చికిత్స ఖర్చులు అరవైశాతం తక్కువ. కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, క్యాన్సర్ చికిత్స, కాస్మోటిక్ ప్లాస్టిక్ సర్జరీ, ఫెర్టిలిటీ చికిత్సలు, అవయవ మార్పిడి లాంటి ఎన్నో సంక్లిష్టమైన సర్జరీలను నిపుణులైన వైద్యులు, హెల్త్‌కేర్ సిబ్బంది హైదరాబాదులోని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో నైపుణ్యం గల డాక్టర్లతో పాటు విదేశీయులతో ఇబ్బంది లేకుండా ఇంగ్లీష్ మాట్లాడే డాక్టర్లు, హెల్త్‌కేర్ సిబ్బంది, అనువాదకులు ఉండడం, కాస్మోపాలిటన్ సంస్కృతి, సురక్షితమైన భద్రత, అనువైన వసతి ప్రయాణసౌకర్యాలు వంటివి అనుకూలంగా ఉండటంతో అనేకదేశాల నుంచి రోగులు నాణ్యమైన, విలువలతో కూడిన వైద్యం అందుతుందనే నమ్మకంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు రావడానికి ఆసక్తి చూపుతున్నారు. వైద్య సదుపాయాల నాణ్యత, నైపుణ్యాలు మొదలగు అన్ని అంశాలు మెడికల్ టూరిజం అభివృద్ధికిదోహదపడుచున్నవి. కార్పొరేట్ ఆసుపత్రులు విదేశీయుల కొరకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేసి సిబ్బందిని, అనువాదకులను అందుబాటులో ఉంచి విదేశీయులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాదులో నాణ్యమైన చికిత్సలు అతిచౌకగా లభించడంతో విదేశీయులు ఇతర రాష్ట్రాలవారు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షకుపైగా విదేశీయులు చికిత్స కొరకు హైదరాబాద్‌కు వస్తున్నారని అంచనా! 2024 లో వైద్యసేవల కోసం భారతదేశానికి వచ్చిన విదేశీయులు 4.64 లక్షలు అయితే అందులో 1.51 లక్షల మంది హైదరాబాదులోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. దేశంలోని మెడికల్ టూరిజంలో హైదరాబాద్ వాటా 30 శాతం పైనే అని చెప్పవచ్చు. 120దేశాల ప్రతినిధులు హాజరయ్యే 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యేమిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్ మెడికల్ టూరిజంనుప్రమోట్ చేయడం జరుగుతున్నది. హైదరాబాదులో తక్కువ ఖర్చుతో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను మెడికల్ టూరిజంలో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా మిస్‌వరల్డ్ పోటీలకు వచ్చిన పోటీదారులందరితో గచ్చి బౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో వైద్య పర్యాటకంపై ప్రత్యేక సదస్సును నిర్వహించారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి హైదరాబాదులో విస్తృతమైన అవకాశాలుండడంతో దీని ఆలంబనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. మెడికల్ టూరిజం అభివృద్ధికొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తూ విదేశీ పేషెంట్లకు అవసరమైన అనువాదకులను ప్రోత్సహించడం, వారు ఏవిధంగానూ దోపిడికి గురికాకుండా చూడడం, వారి భద్రతకు అధికప్రాధాన్యత ఇవ్వడం, వారిసంస్కృతికి తగ్గట్టుగా ఆహారం అందేలా చూడడం, వారు ఖర్చు పెట్టే ప్రతి పైసకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూ ఆచరణలో పెడుతున్నది. మెడికల్ టూరిజంలో అగ్రస్థానంలో ఉండడానికి కావలసిన అన్నిచర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెడికల్ టూరిజంరంగంలో సురక్షితమైన ఆదర్శవంతమైన వనరులతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నది. మెడికల్‌టూరిజం వలన మన ఆరోగ్య ఆర్థికరంగాలు బలోపేతమవుతున్నవి. హైదరాబాద్ మెడికల్ టూరిజం హబ్‌గా రూపుదిద్దుకోవడం ఆహ్వానించదగిన పరిణామం. ●

# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

జి. అజయ్ కుమార్


మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతి వృష్టి, అనావృష్టి, మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్- ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు, అనుభవజ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికిదోహదపడుతోంది. వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు అధిక పెట్టుబడి, ఖర్చు, అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు, పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి. భవిష్యత్తు వాతావరణ అంచనాలు, మట్టిలో పోషకాల విశ్లేషణ, తెగుళ్లు, వ్యాధుల గుర్తింపు, పంటల ఆరోగ్యం పర్యవేక్షణ, నీటి యాజమాన్యం, మార్కెట్ ధరల విశ్లేషణ ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏఐ కల్పిస్తుంది. ఏఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలలో వాతావరణ విశ్లేషణ ఒకటి. ఏఐ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా సాగు కాలాన్ని నిర్ణయించటం, నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగినఏర్పాట్లు వంటివి ఉన్నాయి. అంతే కాకుండా మట్టిలో పోషకాలను కూడా తెలుపుతుంది. స్మార్ట్ సెన్సార్లు, ఏఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు. ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్లు, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు. అలాగే డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏఐ విశ్లేషించి మొక్కల నీటి



అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది. అలాగే గత ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు. భారతదేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏఐ సేవలు క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏఐ ఆధారిత వ్యవసాయ సేవలను ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి. ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ, గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐబియం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి. బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది. దిగుబడుల పెరుగుదల - సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు. రసాయన వినియోగం తగ్గింపు - అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే అగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడంవలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు. పంట నష్ట నివారణ - వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చు. ఆర్థిక భద్రత - మార్కెట్ ధరల అవగాహన పరిసరాల రక్షణ - మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు. కొత్త వంగడాల సృష్టిలో కూడా ఏ ఐ తన పాత్ర పోషిస్తుంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏఐ సాయంతో కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది. ఏఐ ద్వారా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం ఏఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం, గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత స్థానిక భాషల్లో ఏఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు, రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టిమార్గం. కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభ తరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం. ఏఐని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చేరువలో ఉంచాలి. అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు. ●


# 100 మంది మహిళల కిడ్నాప్, ఎగుమతి!

## కలకలం సృష్టించిన శివాలయం లేఖ




**హిస్సార్, జూన్ 1:** హరియాణాలోని శివాలయం లో దొరికిన ఓ రహస్య లేఖలో దేశవ్యాప్తంగా 100మందిని కిడ్నాప్ చేసి పాకిస్థాన్, దుబాయ్‌కి అక్రమ రవాణా చేసినట్లు ఉంది. హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లోని శివాలయం వద్ద ఆలయ పూజారి సురేశ్‌కు ఈ లెటర్ కనిపించింది. అతడు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. శివాలయం పూజారి సురేశ్ శనివారం ఉదయం 6గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి నప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. దానిని తెరిచి చూశాడు. అందులో సంచనలన విషయాలు ఉన్నాయి. ఆ లెటర్‌పై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఆలకుంట సంపత్ చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి 80 నుంచి 100 మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్థాన్ కు విక్రయించినట్లు లేఖలో ఉంది. ఘటన తీవ్రతను గమనించిన పోలీసులు లేఖను సీనియర్ అధికారులకు అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. మేము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు." అని గుర్తుతెలియని వ్యక్తి లేఖ రాశారు. హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్‌నాథ్, ఎల్లనాబాద్ కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారీకి చెందిన అన్ను గులాటి, గంగానగర్‌కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్‌కు చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పుర్‌కు చెందిన నరేశ్‌ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని కూడా లెటర్‌లో చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఈలేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండాపోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్‌కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు. పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హరియాణా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు.

అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. లేఖ కవరుపై పేరు ఉన్న వ్యక్తిని కనుగొనడానికి ఫోరెన్సిక్ విశ్లేషణ జరుగుతోందని హిస్సార్ పోలీసు సూపరింటెండెంట్ శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఈ లేఖపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అతి త్వరలో నిజం అందరికీ తెలుస్తుందన్నారు.



# గాజాపై అర నిమిషంలో 50 బాంబులు!

## మహమ్మద్ సిన్వర్ అంతానికి ఇజ్రాయెల్ పక్కా ప్లాన్

**గాజాసిటీ, జూన్ 1:** హమాస్ టాప్ కమాండర్ మహమ్మద్ సిన్వర్‌ను మట్టుబెట్టడానికి ఇజ్రాయెల్ పక్కా ప్రణాళికతో గత నెల 13న దాడి చేసింది. క్షణాల్లో పదుల సంఖ్యలో బాంబులు ప్రయోగించి హమాస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ధ్వంసం చేసింది. దీనికి సంబంధించిన 3డి వీడియోను తాజాగా ఇజ్రాయెల్ బలగాలు విడుదల చేశాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ ఆస్పత్రి కింద ఈ కమాండ్ సెంటర్ ఉన్నట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. హమాస్ ఉద్దేశపూర్వకంగానే అక్కడ తమ స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌ను ఐడిఎఫ్ బలగాలు, ఇజ్రాయెల్ సెక్యూరిటీ అథారిటీ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ దాడికి అత్యంత కచ్చితత్వంతో పనిచేసే ఆయుధాలను వాడినట్లు పేర్కొన్నాయి. ఈ దాడి సమయంలో కేవలం 30 సెకన్లలో 50 బాంబులు హమాస్ కమాండ్ సెంటర్‌పై జారవిడిచారు. ఈ క్రమంలో ఆస్పత్రి భవనం తీవ్రంగా దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు. ఇందుకోసం భారీగా ఇంటెలిజెన్స్ సేకరించారు. మరోవైపు ఈ దాడి కారణంగా 30 మంది చనిపోగా. 70 మంది గాయపడినట్లు హమాస్ నేతృత్వంలోని ఆరోగ్య శాఖ వెల్లడించింది.

హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ సోదరుడే మహ్మద్ సిన్వర్. ఆ సంస్థ మిలటరీ వింగ్ సారథి డెయిఫ్ మృతి తర్వాత ఆ బాధ్యతలను మహ్మద్ చేపట్టాడు. తర్వాత తన సోదరుడు యాహ్యా మరణానంతరం హమాస్ టాప్ కమాండర్‌గా ఎదిగాడు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి సూత్రధారిగా ఉన్న యాహ్యాసిన్వర్ గతేడాది మృతి చెందగా.. తాజాగా ఇతడు కూడా హతమయ్యాడు. అంతకుముందు.. హమాస్ అధినేతగా ఉన్న ఇస్మాయెల్ హనియే గతేడాది జూలైలో ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటనలో హతమైన విషయం తెలిసిందే.

**మానవతా సహాయ కేంద్రం వద్ద ఇజ్రాయెల్ దాడులు:30మంది మృతి:**గాజాపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేస్తోంది. తాజాగా ఆదివారం గాజాలోని రఫాపై టెల్‌అవీవ్ భీకర దాడులు చేసింది. ఈ ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రఫాలో గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్రం సమీపంలో ఈ దాడులు జరిగాయి. ఘటన సమయంలో వేలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం తీసుకోవడం అక్కడ ఉన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ దాడులు జరిపింది. ఇందులో 30 మంది మృతి చెందగా.. 115 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై హమాస్ స్పందిస్తూ.. మానవతా సాయం అందించే పేరుతో ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు సామూహిక హత్యలకు పాల్పడ్డాయని ఆరోపించింది. దీనిపై టెల్‌అవీవ్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణకు హమాస్ అంగీకరించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం.

2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతున్న పోరులో గాజాలో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఇటీవల మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అమెరికా 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. దీనికి ఇజ్రాయెల్ ఇప్పటికే అంగీకరించగా హమాస్ కూడా ఒప్పుకుంది. అయితే, కాల్పుల విమరణకు సంబంధించి కొన్ని సవరణలను మాత్రం సూచించింది.



# మాజీ ప్రియుడి లాటరీ డబ్బుతీసుకొని కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో పరార్

**రోమ్, జూన్ 1:** ఓ ప్రేమికుడికి దరిద్రం లాటరీ రూపంలో తగిలింది. ప్రైజ్‌మనీ రూ.కోట్లు అందాక ప్రియురాలితో కలిసి హాయిగా ఉండొచ్చని ఊహా ప్రపంచంలో తేలియాడాడు. కానీ, డబ్బు చేతికి వచ్చాక ప్రియురాలి అసలు రంగు బయట పడింది. ఆ లాటరీ సొమ్ముతో సహా పరారై కొత్త ప్రియుడితో సెటిల్ అయింది. ఇప్పుడా భగ్నప్రేమికుడు తన సొమ్ము ఇప్పించాలని కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. వివరాలిలా ఇన్నాయి.. కెనడాలోని విన్నిపెగ్‌కు చెందిన లారెన్స్ కాంపెల్ 2024లో ఒక లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. అయితే.. అందులో అతడు రూ. 30 కోట్లను గెలుచుకున్నాడు. కానీ, తన వద్ద సరైన ఐడి కార్డు, బ్యాంకు ఖాతా లేకపోవడంతో తన ప్రియురాలు క్రిస్టల్ ఆన్ మెక్‌కే వివరాలు సంబంధిత అధికారులకు అందించాడు. ప్రైజ్‌మనీని ఆమె ఖాతాలోకి బదలీ చేయించాడు. అప్పటివరకు అతడితో సన్నిహితంగా ఉన్న ఆమె డబ్బు చేతికి అందిన వెంటనే తన అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. మొత్తం డబ్బుతో కొత్త ప్రియుడితో పరారైంది. దీంతో సొమ్ము ఒకడిది.. సోకు ఒకడిది అన్న చందంగా అతడి పరిస్థితి మారింది. ఏ మార్గంలోనూ మాజీ ప్రియుడు తనను సంప్రదించే వీలు లేకుండా జాగ్రత్త పడింది. ఆమె మోసాన్ని గ్రహించిన లారెన్స్ కాంపెల్ కోర్టును ఆశ్రయించాడు. తన డబ్బును తిరిగి ఇప్పించాలని కోరాడు. 'యేడాది నుంచి ఆమెతో రిలేషన్‌లో ఉన్నాను. జీవితమంతా క్రిస్టల్‌తోనే అని నిర్ణయించుకున్నా. కొంత కాలంగా లాటరీ కొనాలని ఆమె నన్ను ప్రోత్సహించింది. అందులో విజేతగా గెలవడంతో ఆమెపై పూర్తి విశ్వాసం ఉంచి తన వివరాలు అధికారులకు ఇచ్చా. ఆ తర్వాత కొంతకాలం నాతో సన్నిహితంగానే ఉంది. ఒకరోజు హోటల్‌కు వెళ్లగా బయటకు వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. డబ్బు చేతికి అందిన వెంటనే నన్ను వదిలి కొత్త ప్రియుడితో వెళ్లిపోయింది. ఎన్ని విధాలుగా ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. దీంతో వేరే దారి లేక న్యాయస్థానాన్ని ఆశ్రయించా' అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# వాష్‌ఆన్ వీల్స్‌తో లక్షాధికారైన మహిళ

## ప్రత్యేకించి అభినందించిన ప్రధాని మోడీ




**చింద్వారా (ఎంపి), జూన్ 1:** మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ టాయిలెట్లు శుభ్రం చేయడం ద్వారా 7 నెలల్లో లక్షాధికారి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా ఆమెను కలిశారు. ఈ క్రమంలో ఆమె సంతోషపడింది. తన వృత్తి గురించి ప్రధాని మోదీకి వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లా యంత్రాంగం ఏడాది క్రితం వినూత్న ఆలోచన చేపట్టింది. టాయిలెట్లను శుభ్రంగా ఉంచేందుకు 'స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్' అనే కార్యక్రమం చేపట్టింది. స్వచ్ఛత సాథీ నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి మరుగుదొడ్లను శుభ్రం చేస్తారు. వారికి నెలకు రూ.250రూ.300 వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఇస్తాయి. అయితే హరాయ్ గిరిజన బ్లాక్ లోని ధనోరాకు చెందిన అనామిక బెల్వంషి అనే మహిళ స్వచ్ఛతా సాథీ గా పనిచేస్తోంది. ఆమె గత 7 నెలలుగా ఇదే పనిచేస్తూ రూ.2,10,000 గౌరవ వేతనాన్ని పొందింది. భోపాల్‌లోని జంబోరి మైదానంలో లోక్ మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా సాధికారత మహా సమ్మేళనంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా యంత్రాంగం వినూత్న ఆలోచన 'వాష్ ఆన్ వీల్స్'ను మోదీ ప్రశంసించారు. అలాగే స్వచ్ఛతా సాథీగా పనిచేస్తూ లక్షాధికారైన అనామికను అభినందించారు. ఆమె అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పని పట్ల ఆమెకున్న ఉత్సాహం, అంకితభావాన్ని ప్రశంసించారు. 7నెలల్లోనే లక్షాధికారి అయిన అనామిక వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ 2024 సెప్టెంబర్ 26న చిండి గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ ఆవిష్కరణ కింద మొత్తం 27,228 మరుగుదొడ్లను శుభ్రం చేశారు. వాటిలో 19,331 వ్యక్తిగత మరుగుదొడ్లు. స్వచ్ఛతా సాథీలు నెలకు రూ.25 వేల వరకు సంపాదిస్తున్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వాష్ ఆన్ వీల్స్ ఆవిష్కరణను అమలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో ఛింద్వాడా జిల్లా అధికారి అగ్రిమ్ కుమార్ నేతృత్వంలో ఒక రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వాష్ ఆన్ వీల్స్ పనితీరును పరిశీలిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల మరుగుదొడ్లు క్రమం తప్పకుండా శుభ్రం చేసి ఉండవు. ఈ సమస్యను పరిష్కరించడానికి, మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లా యంత్రాంగం ఒక ఆవిష్కరణ చేసింది. స్వచ్ఛతా సాథీ వాష్ ఆన్ వీల్స్ ప్రచారాన్ని ప్రారంభించింది.

# నా బహిష్కరణకు కొందరి కుట్రలే కారణం: తేజ్‌ప్రతాప్ యాదవ్



**పాట్నా,జూన్ 1:** రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించిన వైనంపై తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తన తల్లీదండ్రులు లాలూ ప్రసాద్, రబ్రీ దేవిని ఉద్దేశించి సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ చేశారు. నా ప్రాణమైన అమ్మానాన్నా మీరే నా ప్రపంచం. దేవుడి కంటే మీరే గొప్ప నాకు. మీ ఆదేశాలే నాకు శిరోధార్యం. మీరుంటే నాకు అన్నీ ఉన్నట్లే లెక్క. మీ ప్రేమ, నమ్మకం మాత్రమే నాకు కావాలి. నాన్న లేకపోతే ఈ పార్టీయే (ఆర్జేడీ) లేదు. అమ్మానాన్న మీరు ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి. పార్టీ, కుటుంబం రెండింటి నుంచి తనను బహిష్కరించడానికి కుట్రలు కూడా కారణమని తేజ్ ప్రతాప్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తమ కుమారుడు వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించేలా చేస్తున్న చర్యలు, సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న సమష్టి పోరాటాన్ని బలహీనపరుస్తున్నాయని లాలూ స్పష్టం చేశారు. తేజ్ ప్రతాప్ ప్రవర్తన కుటుంబ విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు. ఈ కారణాల వల్ల అతడిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇకపై తేజ్ ప్రతాప్‌కు పార్టీలో, తమ కుటుంబంలో స్థానం లేదని వెల్లడించారు. ఇటీవలే తేజ్‌ప్రతాప్ ఫేస్‌బుక్‌లో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానంటూ పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో లాలూ ఈ చర్యలకు ఉపక్రమించారు. భార్యతోనూ విభేదాలుకాగా, ఈ నిర్ణయంతో తేజ్ ప్రతాప్‌కు సంబంధించిన గత వివాదాలు కూడా మళ్లీ తెరపైకి వచ్చాయి. మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యతో అతడి పెళ్లి జరిగింది.

కానీ పెళ్లైన కొన్ని నెలల్లోనే ఆమె విడాకులు కోరారు. కొన్నాళ్ల క్రితం తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు కనిపించింది. ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ఉంది ఆ పోస్టులో. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇది కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై ఆయన ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు తేజ్ ప్రతాప్ యాదవ్. తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయ్యిందన్నారు. తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఎవరో ఇలాంటి పోస్టు చేశారని ఆరోపణలు గుప్పించారు. ఆ ఫొటో సైతం ఎడిట్ చేసిందని స్పష్టం చేశారు.

# బంగ్లా మాజీ పిఎంపై మరో నేరాభియోగం



**ఢాకా, జూన్ 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి ప్రాసిక్యూటర్లు మరో నేరాభియోగాన్ని నమోదు చేశారు. 2024లో విద్యార్థుల ఉద్యమాన్ని ఆమె క్రూరంగా అణచివేయాలని చూసినట్లు పేర్కొన్నారు. భద్రతా దళాలు, తన పార్టీ సభ్యులు ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు చర్యలు తీసుకోవాలని హసీనా నేరుగా ఆదేశించినట్లు గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్లు, వీడియో ఆధారాలున్నాయని చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం పేర్కొన్నారు. దీనికి 81 మందిని సాక్షులుగా ఉన్నారని ఆయన చెప్పారు. దేశంలో సంక్షోభ సమస్యలో భద్రతా దళాలు తీసుకొన్న చర్య లకు నాటి దేశాధినేతగా హసీనాదే బాధ్యత అని తాజుల్ చెప్పారు. ఆమె చేపట్టిన అణచివేత కార్యక్రమంలో దాదాపు 1500 మంది మరణించగా 25,000 మంది గాయపడ్డారు. గతేడాది బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగడంతో ఆ దేశ ప్రధాని పదవికి హసీనా రాజీనామా చేశారు. దాదాపు 15 యేళ్లపాటు ఆమె దేశాన్ని పాలించారు. గత ఆగస్టులో ఆమె ఢాకాను వీడి న్యూఢిల్లీకి చేరుకొన్నారు. నాటి నుంచి ఆమె అక్కడే ఆశ్రయం పొందారు. బంగ్లాదేశ్‌లో ప్రధాన సలహాదారుగా యూనస్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వరుసగా హసీనాపై కేసులను బనాయిస్తోంది. ఆమె కుటుంబసభ్యులపై పలు ఆరోపణలు వచ్చాయి. మరోవైపు ఆమెపై ఇప్పటికే 100కుపైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ ఆమెపై అరెస్టు వారెంటు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

# జగన్నాథ రథానికి సుఖోయ్ జెట్ టైర్లు




**పూరి, జూన్ 1:** భారత ప్రధాన ఫైటర్ జెట్ అయిన సుఖోయ్30 కోసం తయారు చేసిన యుద్ధ విమానం టైర్లను జగన్నాథుడి రథ చక్రాలుగా వాడనున్నారు. ఈ విషయాన్ని కోల్‌కతా లోని జగన్నాథ మందిరం నిర్వాహక సంస్థ అయిన ఇస్కాన్ వెల్లడించింది. గతంలో ఈ ఆలయంలోని స్వామివారి రథానికి బోయింగ్ విమానం టైర్లు వినియోగించేవారు. అయితే గత 15 ఏళ్లుగా వాటిని కొనుగోలు చేయడం ఇస్కాన్‌కు సాధ్యం కాలేదు. గత ఏడాది ఈ రథం టైర్‌లలో సమస్యలు మొదలయ్యాయి. దాంతో ఇస్కాన్ నిర్వాహకులు సుఖోయ్30 ఫైటర్ జెట్‌కు వినియోగించే టైర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కోల్‌కతా ఇస్కాన్ ప్రతినిధి రాధారమన్ దాస్ వెల్లడించారు. తాము ఆ టైర్లకు ఆర్డర్ పెట్టడంతో యుద్ధ విమానం టైర్లతో అవసరం ఏంటని సదరు కంపెనీ కూడా ఆశ్చర్యపోయిందని రాధారమన్ దాస్ చెప్పారు. వారికి రథం సమస్యను వివరించి, ఆలయానికి ఆహ్వానించి పరిశీలించాలని కోరామని తెలిపారు. దాంతో వారు తమకు నాలుగు టైర్లు విక్రయించేందుకు అంగీకరించారని చెప్పారు. తాజాగా వాటిని రథానికి అమరుస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వామివారు సుఖోయ్ కోసం తయారు చేసిన టైర్లు అమర్చిన వాహనంపై ఊరేగుతారని వెల్లడించారు. దాంతో స్వామివారికి దాదాపు 48 ఏళ్ల తర్వాత కొత్త చక్రాలు లభించినట్లైంది. జగన్నాథ రథం గంటకు 1.4 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందని పేర్కొన్నారు. సుఖోయ్ టైర్లు గంటకు 280 కిలోమీటర్ల వేగాన్ని కూడా తట్టుకోగలవని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ వ్యాఖ్యలపై లాస్టూడెంట్ శర్మిష్ఠపనోలి అరెస్టు



**కోల్‌కత్తా, జూన్ 1:** ఆపరేషన్ సింధూర్ సమయంలో సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలున్న విడియోను పోస్టుచేసిందన్న అభియోగాలతో 22 ఏళ్ల న్యాయవిద్యార్థిని శర్మిష్ఠ పనోలిని గురుగ్రామ్‌లో అరెస్టు చేసిన కోల్‌కత్తా పోలీసులు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు జ్యూడిషియల్‌కస్టడీ విధించడంతో జైలుకు తరలించారు. కోల్‌కత్తాలోని ఆనంద పూర్‌ప్రాంతానికి చెందిన శర్మిష్ఠ పనోలి పూణెలో న్యాయ యూనివర్సిటీలో నాలుగో ఏడాది చదువుతోంది. లింక్డిన్‌ప్రొఫైల్‌లో ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 94 వేలమంది ఫాలో వర్సున్నారు. రాజకీయాలపై తనదైనశైలిలో వ్యాఖ్యలుజోడించి తన వ్యూస్ బలంగా చెపుతుడంతో పాపులర్ అయిపోయింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలివుడ్ ప్రముఖుల మౌనం ఆమె ప్రశ్నించింది. ఈ విడియోపై భారీ ఎత్తున విమర్శలు రావడంతో ఆమె తన పోస్టులు, రీల్స్ ను తొలగించి క్షమాపణలు చెప్పింది. అయితే శర్మిష్ఠను అరెస్టుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఆమెను అరెస్టుచేసి కోర్టులోప్రవేశపెట్టారు. ఆమెకు నోటీసులు జారీచేసినా కుటుంబ సభ్యులకు లీగల్ నోటీసులు ఇచ్చినా హాజరు కాలేదని, కటుంబంతో కలిసి ఎక్కడికో వెళ్లిపోయారని పోలీసులు కోర్టుకు నివేదించారు. దీనితో కోల్‌కత్తాకోర్టు శర్మిష్ఠ అరెస్టుకు వారంట్ జారీచేయడంతో ఆమె గురుగ్రామ్‌లో ఉన్నట్లు ట్రాక్‌చేసిన పోలీసులు అరెస్టుచేసారు. అన్ని డిజిటల్ ఆధారాలు రికవరీచేసారని, కస్టడీ అవసరంలేదని శర్మిష్ఠ న్యాయవాది చేసిన వాదనను కోర్టు తిరస్కరించింది. కాగా ఈమె అరెస్టుపై డచ్ ఎంపి గీర్ట్ వైల్డర్స్ స్పందించారు. సోషల్‌మీడియా పోస్టుతో ఆమెను అరెస్టు చేయడం సరికాదన్నారు. వాక్ స్వేచ్ఛకు ఇది భంగం కలిగించడమే అన్నారు. శర్మిష్ఠను శిక్షించవద్దన్నారు. ఆమె విడుదలకు ఆదేశించాలని ఆయన ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు.

# జ్యోతి పాక్ పర్యటనకు సిఎం అల్లుడు స్పాన్సర్!



**తిరువనంతపురం, జూన్ 1 :** భారత సైన్యానికి చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్టు చేశారు. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె సురేంద్రన్ సంచలన ఆరోపణలు చేశారు. కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ నేతృత్వంలో జ్యోతి మల్హోత్రా పర్యటనకు టూరిజం డిపార్ట్‌మెంట్ స్పాన్సర్ చేసిందని సురేంద్రన్ ఆరోపించారు. మహ్మద్ రియాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అల్లుడని, ఆయన నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ ట్రిప్‌కు స్పాన్సర్ చేసిందని చెప్పారు. 'టూర్‌లో ఆమె ఎవరిని కలిసింది, ఎక్కడికి వెళ్లింది, అసలు ఆమె అజెండా ఏంటి, పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌లో ప్రశ్నించారు.

# రైల్వేట్రాక్‌పై కూలిన వంతెన: ఏడుగురు మృతి, 30మందికి గాయాలు



**మాస్కో, జూన్ 1:** రష్యాలోని ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఘోరప్రమాదం జరిగింది. పశ్చిమ బ్రయాన్స్క్ ప్రాంతంలో రైల్వేట్రాక్‌పై వంతెన కూలిపోయింది. అదే సమయంలో మాస్కో నుంచి క్లిమోవ్‌కు వెళుతున్న ప్యాసింజర్‌రైలు పట్టాలు తప్పి ఏడుగురు మరణించారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో రైలు లోకోపైలట్‌కూడా ఉన్నట్లు ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ జోగోమాజ్ తెలిపారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ హుటాహుటిన ప్రమాద స్థలానికిచేరుకుని సహాయక చర్యలుచేపట్టాయన్నారు. ఫెడరల్ హైవే సమీపంలో రైలు పట్టాలు తప్పిందని అన్నారు. ప్రభుత్వ వర్గాలు షేర్‌చేసిన ఫోటోల్లో రైలుపై వంతెన కాంక్రీట్ ముక్కలు పడిపోవడంతో బోగీలు చెల్లాచెదురయ్యాయి. అయితే బ్రిడ్జి ప్రమాదవశాత్తూ కూలిందా లేక ఎవరైనా పేల్చివేసారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వంతెనను ఉద్దేశ్యపూర్వకంగా పేల్చివేసి ఉండవచ్చని స్థానిక మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే ఇప్పటివరకూ ఉక్రెయిన్ ఈ బ్రిడ్జి కూలిపోవడంపై స్పందించలేదు.

# బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడి

**బెంగళూరు, జూన్ 1:** బాలికపై ఆరుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీడియో రికార్డ్ చేసి ఆమెను బ్లాక్‌మెయిల్ చేశారు. మరోసారి ఆ బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మళ్లీ బెదిరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కర్ణాటకలోని బెలగావిలో ఈ సంఘటన జరిగింది. 15 ఏళ్ల బాలికను ఆమె స్నేహితుడు ఆరు నెలల కిందట బెలగావి శివార్లలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఆ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశారు.కాగా, ఈ వీడియోతో బాలికను ఆ వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేశాడు. అక్కడకు రాకపోతే వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించాడు. మళ్లీ ఆ ప్రాంతానికి ఆమెను రప్పించాడు. తన స్నేహితులతో కలిసి గ్యాంగ్ రేప్‌నకు పాల్పడ్డాడు. మరోసారి దీనిని రికార్డ్ చేశాడు. పదేపదే ఆమెను బెదిరించసాగాడు. మరోవైపు విసిగిపోయిన ఆ బాలిక మే 31న పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆ వెంటనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా నలుగురు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# నేటి నుంచి అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

## స్లాట్‌తో పెరిగిన రిజిస్ట్రేషన్లు, సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధ వంతమైన సేవలను అందించ బోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రక టించారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ



విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానంతో తాము అనుకున్న విధంగానే సత్ఫలి తాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు,2వ దశలో 25 సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో మే12నుంచి నేటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని,స్లాట్ బుకింగ్‌తో 3 డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు,మనోభీష్టంమేరకే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలందించడవే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్-ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్‌ను అందు బాటులోకి తీసు కువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియతో రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్,స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు,సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు.గిఫ్ట్ డీడ్,సేల్ డీడ్‌పై రిజిస్ట్రేషన్ ఛార్జీలుమార్కెట్ ధరలు తదితర అంశాలపై ఎఐ చాట్‌బాట్ మేధ ద్వారా సమాచారం తెలుసు కోవచ్చున్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు,పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను త్వరలో తీసుకువస్తా మన్నారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోపని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట,గండిపేట, ఇబ్రహీం పట్నం, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు.

ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని, ప్రతి కార్యాలయంలో రోజుకు 48స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.

స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం5 నుంచి 5.30గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్‌తో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్‌ఈ సంతకం ప్రవేశపెడు తున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# టిజిసిఎస్‌బి మరో ఘనత.. సైబర్ నేరాల్లో భారీగా తగ్గుదల

## కీలక కేసుల్లో పురోగతి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) మరో ఘనతను అందుకుంది. సైబర్ నేరాల కట్టడి, కీలక కేసుల్లో నిందితుల అరెస్టు, నేరగాళ్ల కాజేసిన సొత్తు రికవరీలో ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో వున్న టిజిసిఎస్‌బి తాజాగా ఈ ఏడాది మొదటి నాలుగు నెలల వ్యవధిలో అనేక అంశాలలో నేరాలను భారీగా తగ్గేలా చేసింది. జాతీయ స్థాయిలో నమోదైన గణాంకాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడి అగ్రభాగానా వుందని టిజిసిఎస్‌బి డిజి శిఖా గోయల్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థిక నే రాలకు సంబంధించిన సైబర్ నేరాలు ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు గత ఏడాదితో పోలిస్తే 11 శాతం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబర్ నుంచి డిసెం బర్ నెలతో పోలిస్తే 5.5 శాతం తగ్గాయి. ఇక ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు సైబర్ నేరగాళ్ల దోచుకున్న సొత్తు గత ఏడాది తో పోలిస్తే 19 శా తం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబర్, డిసెంబర్ నెలలతో పోలిస్తే ఇది 30 శాతం తగ్గుదలగా వుంది. జాతీయ స్థాయిలో ఈ తరహా నేరాలలో 12 శాతం పెరు గుదల వుంది. ఇక రాష్ట్రంలో ఈ ఏడాది మొదటి నాలుగు నెలల వ్యవధిలో రికవరీ 16 శాతం వుంది. గత ఏడాది ఇది 13 శాతంగా నమోదయ్యింది. గత ఏడా దిలో సైబర్ నేరాలకు సంబంధించి 6,763 కేసులు నమోదవగా ఈ ఏడాది ఇప్పటి వరకు ఈ సంఖ్య 7525గా వుంది. గత ఏడాది 234 మంది సైబర్ నేర గాళ్లను అరెస్టు చేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు 626 మందిని అరెస్టు చేశారు. సైబర్ నేరగాళ్లపై 89 పిటి వారంట్లు జారీ చేశారు. సైబర్ నేరాల నివారణలో టిజిసిఎస్‌బి చేబట్టిన చైతన్య కార్యక్రమాల వల్ల ఈ ఫలితాలు సాధించగలిగామని డిజి శిఖా గోయల్ తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.



ప్రసంగిస్తున్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

# శాంతి చర్చలపై ముఖ్యమంత్రితో చర్చిస్తా

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని,కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపదను దోచిపెట్టడానికి అమాయకులైన గిరిజనులను చంపడం దారుణమని అన్నారు.మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నారని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి సీపీఐ(మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులపై జరుగుతున్న దాడులు నిలిపివేసేందుకు చర్చలు జరగాలన్నారు. సామాజిక, ఆర్థిక అవసరాల నేపథ్యంలో జరుగుతున్న పోరాటాలను శాంతి చర్చలతో పరిష్కరించుకోవాలని సూచించారు.

సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు చర్చలు జరపాలని అన్నారు. కేంద్రం, మావోయిస్టులు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. మావోయిస్టులతో శాంతి చర్చల కోసం పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దండకారణ్యంలో జరుగుతున్న ఆపరే షన్ కగార్ ఆపి కాల్పుల విరమణ ప్రకటించి.. కేంద్రం, మావోయిస్టులు శాంతి చర్చలు జరపడానికి మద్దతిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ అన్వర్‌హుస్సేన్, ఆర్‌ఎస్‌పి నేత జానకీరాములు, పశ్య పద్మ, కె.గోవర్దన్, ఎంసిపి(యు) నేత గాదగోని రవి పాల్గొన్నారు.

# తెలంగాణలో స్ట్రాటజిక్ రోడ్స్ పాలసీ మేరకు నిర్మాణాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణలో స్ట్రాటజిక్ రోడ్స్ పాలసీ25.07.2024 ప్రకటించారు. ఆదిలాబాద్ లో జాతీయ రహదారుల అభివృద్ధి కి శంకుస్థాపన చేశారు. బంజారాహిల్స్ లో బాబు జగజీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం చేశారు. ఎన్ హెచ్ 44 పై రూ.15 కోట్ల వ్యయంతో 5.320 కిలోమీటర్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రీజినల్ రింగ్ రోడ్ వరకు హెచ్ఎండిఏ పరిధి విస్తరింపు, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్ కు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు. కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం. రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు. సికింద్రాబాద్ అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులకు శంకుస్థాపన. రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం) నిర్మాణం చేపట్టనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రహదారుల నిర్మాణానికి దాదాపు రూ.8,996 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. రూ.52.76 కోట్లతో మెదక్ నియోజకవర్గంలో వివిధ గిరిజన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేయనున్నారు. రూ.35 కోట్లతో ఏడుపాయల వద్ద రోడ్డు విస్తరణ. అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన. చేశారు.

హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై రూ.1580 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు భూమిపూజ చేశారు. ఎల్‌బీనగర్ సమీపంలో బైరామాల్ గూడ ఫ్లైఓవర్ ప్రారంభించారు. ఆరంఘడ్ నుంచి జూ పార్క్ వరకు ఫ్లైఓవర్ 9.03.2024న ప్రారంభించారు. మీర్ అలం చెరువు సమీపంలో దాదాపు రూ.360 కోట్ల అంచనా వ్యయంతో 4లేన్ వంతెన నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ ద్వారా జీహెచ్ఎంసీలో రూ. 5,942 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.

వాన పడితే నీళ్లు నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోతున్న సమస్యను పరిష్కరించేందుకు సిటీలో నీళ్లు నిల్వ ఉండే జంక్షన్లన్నింటా వాటర్ ఇన్ టేక్ వెల్స్ ఏర్పాటు చేస్తున్నారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని అధిగమించేలా రూ.826 కోట్లతో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టారు. రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం). సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు 189 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టారు. రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లతో పాటు ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేసేదాకా పోరాడుతాం

### ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా నయిపుల్లా రహమాన్

### బోర్డు చేసే పోరాటానికి పూర్తి మద్దతిస్తాం

### ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ



ధర్నాలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 1, ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా నయిపుల్లా రహమాన్ స్పష్టం చేశారు. ఆదివారం వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఛలో ఇందిరాపార్కు పేరుతో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు అధ్య క్షుడు మౌలానా నయిపుల్లా రహమాన్, ఎమ్మెల్యేలు అహ్మద్ బలాలా, జాఫర్ హుస్సేన్ మేరాజ్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మోయినుద్దీన్, మహ్మద్ ముబీన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం రద్దు కోసం రాజకీయాలకు అతీతంగా ముస్లిం సంఘాలన్నీ ఐకమత్యంగా పోరాటం చేసి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేస్తున్న పోరాటం అభినందనీయమని, ఈ పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చేస్తున్న పోరాటానికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, అదే విధంగా ముస్లిం సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా నయిపుల్లా రహమాన్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ సిఏఏ, ఎన్‌ఆర్‌సీ, వక్ఫ్ సవరణ చట్టం వంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి, ముస్లింల వ్యక్తిగత హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటోందని, దీనిపై అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి, కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ముస్లిం సంఘాల నాయకులు, ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఎడ్‌సెట్ పరీక్షకు 82 శాతం హాజరు

### 74 కేంద్రాల్లో కొనసాగిన పరీక్ష

### 38,758 మంది దరఖాస్తు.. 32,106 మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేజ్‌ల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 82.84 శాతం మంది హాజరయ్యారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 32,106 మంది పరీక్షకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 82.84 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. జరిగిన సెషన్‌లో 19,538 మందికి గానూ 16,117 మంది(82.49శాతం) హాజర య్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరిగిన సెషన్‌కి 19,220 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 15,989 మంది(83.19 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించారు. ఎడ్ సెట్-2025 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించింది. పరీక్ష సందర్భంగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ కె ప్రతాప్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌తోపాటు ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట్రామ్‌రెడ్డి పరీక్షల తీరును పర్యవేక్షించారు.

# జూనియర్ లెక్చరర్లకు రెండో వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలి

### వివక్ష చూపుతున్న ప్రిన్సిపాళ్లు

### మూల్యాంకన కేంద్రాల్లో నల్లబ్యాడ్జిలతో

### గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ నిరసన

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్(జెఎల్)కి రెండో వార్షిక ఇంక్రిమెంట్ చేయ డంలో ప్రిన్సిపల్స్ వివక్ష చూపుతున్నారని గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మండిపడింది. రెండో ఇంక్రిమెంట్‌ను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రంలో భోజన విరామ సమయంలో అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్స్, అధికారుల మొండి వైఖరి నశించాలని.. రెండో ఇంక్రిమెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెగ్యులర్ అయిన అధ్యాపకులకు మే నెలతో రెండు సంవత్సరాలు పూర్తయిందన్నారు. మొదటి సంవత్సరం ఇంక్రిమెంట్ చేసిన ప్రిన్సిపల్స్.. రెండో సంవత్సరం కావాలనే కొంతమంది తప్పుడు సూచనలతో ఇంక్రిమెంట్ నిలిపివేయడం దారుణమన్నారు. పలు కళాశాలల ప్రిన్సిపల్స్ మే నెల వేతనం సైతం చేయలేదన్నారు. న్యాయంగా సహజంగా రావాల్సిన ఇంక్రిమెంట్స్‌పై ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలు ఉన్నాయంటూ ప్రొబిషనరీ క్లియర్ కాలేదంటూ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో రెగ్యులర్ అయిన ఎంటిఎస్ 2008, 2012లో నియా మకమైన అధ్యా పకులకు ప్రొఫెషనరీ పీరియడ్ డిక్లేర్ కాకుండా ఇంక్రిమెంట్ చేశార న్నారు. కేవలం కాంట్రాక్ట్ నుంచి రెగ్యులర్ అయిన అధ్యాపకులకు మాత్రమే కుంటి సాకులు చూపుతూ ఇంక్రిమెంట్ చేయకుండా వివక్ష పూరితంగా వ్యవ హరిస్తున్నారని కనకచంద్రం మండిపడ్డారు. 20 సంవత్సరాలు కాంట్రాక్ట్ అధ్యా పకులుగా పనిచేస్తూ ప్రభుత్వ కాలేజీలను కాపాడుతున్న అధ్యాపకుల పట్ల ఈ విధమైన ధోరణి సరికాదన్నారు. ఇంక్రిమెంట్ వేతనాలు చేయని ప్రిన్సిపల్స్‌పై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ తమ దోరణిని మార్చుకోకుంటే కళాశాలలోని ప్రశాంత వాతా వరణము చెడిపోవడానికి వారే కారకులవు తారన్నారు. కొంతమంది అధ్యా పక, ప్రిన్సిపల్ సంఘాల రాష్ట్ర నాయకుల సూచనలతో ఇంక్రి మెంట్ చేయకుండా మాకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క భేటీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో మర్యాద పూర్వకంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తనకు పొలిటికల్ అఫైర్స్ కమిటీలో స్థానం కల్పించి నందుకు మీనాక్షి నటరాజన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.





# బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, జూన్ 1,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రిజర్వేషన్ల పెంపు కోసం సిఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదబాదులోని బంజారాహిల్స్‌లో ఉన్న కలింగభవన్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘాలు చేసిన పోరాటం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపడతామని ప్రకటించడం అభినందనీయమని కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని బీసీలు విశ్వసిస్తారని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా చైతన్యం చేయడానికి జూన్, జూలై రెండు నెలల్లో రాష్ట్రంలోని 33 జిల్లాలు పర్యటించి సభలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్, బాలగోని బాలరాజుగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ప్రొఫెసర్ భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిస్‌వరల్డ్ ఆతిథ్యంతో పెట్టుబడులకు రెడ్‌కార్పెట్

### తెలంగాణకు గ్లోబల్ బ్రాండింగ్ లభించిందంటున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** నగరంలో మే 7 నుంచి 31 వరకు జరిగిన 72వ మిస్‌వరల్డ్-2025 పోటీలు తెలంగాణకు ప్రపంచ గుర్తింపు తెచ్చి పెట్టాయి. ఈ ఈవెంట్ ద్వారా తెలంగాణ సంస్కృతి, పర్యాటక ప్రదేశాలు ప్రపంచానికి పరిచయమయ్యాయి. హోటళ్లు, రవాణా, వ్యాపార రంగాలకు ఆర్థికంగా లాభం చేకూరింది. ఈ పోటీలు తెలంగాణకు బ్రాండింగ్, పర్యాటక, ఆర్థిక, సాంస్కృతిక ప్రచారానికి గొప్ప అవకాశంగా నిలిచాయి. 72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం వేదికగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక అందాల పోటీలు గత నెల 7న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కాగా.. మే 31న హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేతో ముగిశాయి. దాదాపు 20 రోజులపాటు సాగిన ఈ పోటీలోల్ల 108 దేశాల నుంచి సుందరీమణులు పాల్గొన్నారు. గ్రాండ్ ఫినాలేలో థాయిలాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చువాంగ్‌శ్రీ 72వ మిస్ వరల్డ్-2025 కిరీటాన్ని గెలుచుకున్నారు. ఆమెకు మిస్‌వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిజ్‌కోవా (చెక్ రిపబ్లిక్) కిరీటధారణ చేశారు. ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం, మిస్‌వరల్డ్ ఆర్గనైజేషన్ భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ వేడుకను ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేశారు.

హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 72వ మిస్‌వరల్డ్-2025 అందాల పోటీలు తెలంగాణ రాష్ట్రానికి అనేక విధాలుగా లాభాలను చేకూర్చాయి. 'తెలంగాణ జరూర్ ఆనా' అనే నినాదంతో ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేసింది. మిస్ వరల్డ్ వంటి ప్రపంచస్థాయి ఈవెంట్‌తో హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 108 దేశాల నుంచి వచ్చిన పోటీదారులు అంతర్జాతీయ మీడియా, ప్రము ఖులు తెలంగాణ సంస్కృతి, పర్యాటక ప్రదేశాలు, మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కలిగింది. ఇది తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకురావడంతో బ్రాండింగ్ చేసుకోవడానికి దోహదపడింది.

మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప ప్రోత్సాహాన్ని అందిం చాయి.

ప్రపంచ సుందరీమణులు చార్మినార్, వరంగల్ కోట, యాదాద్రి ఆలయం, బుద్ధవనం వంటి ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్శనలకు సంబం ధించిన విడియోలు, ఫొటోలు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం అయ్యాయి. దీంతో తెలంగాణ పర్యాటక ప్రదేశాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరిగి, భవిష్యత్తులో విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలోని గ్రామీణ పర్యాటక ప్రాంతాలను కూడా మిస్‌వరల్డ్ సుందరీ మణుల చేత ప్రచారం చేయించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. ఈవెంట్ నిర్వహణతో హోటళ్లు, రవాణా, ఆహార రంగాల్లో తాత్కాలికంగా వ్యాపారం పుంజుకుంది. స్థానిక వ్యాపారాలు, హస్తకళల దుకాణాలకు కూడా ప్రయోజనం చేకూరింది. పోటీలకు హాజరైన అతిథులు, మీడియా, ఇతర సిబ్బంది ద్వారా పెద్దఎత్తున ఖర్చు చేశారు. ఇది ఒకరకంగా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చింది.

మిస్‌వరల్డ్ ప్రారంభ వేడుకల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పేరిణి నృత్య ప్రదర్శనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. 250 మంది కళాకారుల ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో తెలంగాణ కళలు, సంస్కృతి ప్రపంచానికి పరిచయం అయ్యాయి. మిస్‌వరల్డ్ పోటీలు తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని ప్రపంచవ్యాప్తంగా తెలియజేశాయి. సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు.

ఈ ఈవెంట్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడిదారులకు తెలంగాణ మౌలిక వసతులు, భద్రత, అభివృద్ధి సామర్థ్యంపై అవగాహన కల్పించింది. మిస్‌వరల్డ్ పోటీలు తెలంగాణకు కేవలం అందాల పోటీలుగా కాకుండా, ఒక బ్రాండింగ్, పర్యా టక, ఆర్థిక, సాంస్కృతిక ప్రచార అవకాశంగా నిలిచాయి. ఈ పోటీల్లో భాగంగా అందగత్తెలు వివిధరౌండ్లలో తమ ప్రతిభను ప్రదర్శించడంతోపాటు, తెలంగాణలోని అనేక చారిత్రక కట్టడాలు, ఆలయాలను సందర్శించారు. ఈ పోటీలతో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, వారసత్వం, పర్యాటక ప్రదేశాలు ప్రపంచానికి తెలిశాయి.



## బంగ్లా కరెన్సీనోట్లపై ముజిబుర్ ఫొటో తొలగింపు

### హసీనా కుటుంబ చరిత్రను తుడిచిపెట్టే కృషిలో యూనస్ సర్కారు

**ఢాకా, జూన్ 1:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం క్రమేపీ ముజిబుర్ రెహమాన్ చరిత్రను చెరిపేస్తోంది. పాక్‌నుంచి స్వాతంత్ర్యం సాధించడానికి కారణమైన షేక్ ఋజిబుర్ రెహమాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి బంగ్లాదేశ్‌లోని మహ్మద్‌యూనస్ సర్కారు విస్తృత ప్రయత్నాలుచేస్తోంది. ఈ చర్యల్లోభాగంగానే బంగ్లాదేశ్ తన కరెన్సీ నోట్లపై జాతిపితగా పేరుగాంచిన ముజిబుర్ రెహమాన్ ఫోటోని తీసేస్తోంది. గత ఏడాది హింసాత్మక ఉద్యమంలో షేక్‌హసీనా తన పదవికి రాజీనామాచేసి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. హసీనా తండ్రి ముజిబుర్‌రెహమాన్‌ని బంగ్లాప్రజల మనస్సుల్లోనుంచి తుడిచేయాలనియూనస్ కేర్‌టేకర్‌ప్రభుత్వం విస్తృత కసరత్తులుచేస్తోంది. షేక్ హసీనా ఆవామి లీగ్‌పార్టీని రద్దుచేసారు. జాతిపిత ఖ్యాతిని తొలగించేయత్నంలో హింసల్లో ముజిబుర్ రెహమాన్ బంగబంధు విగ్రహాన్ని కూడా ధ్వంసంచేసారు. అలాగే బంగ్లా విముక్తికి విశేషకృషిచేసిన హసీనా కుటుంబ పూర్వచరిత్రను మొత్తం తుడిచిపెట్టేపనిలో ఇపుడు యూనస్‌సర్కారు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

### యూట్యూబర్లు జ్యోతి మల్హోత్రా, సన్నీయాదవ్‌లను

## రహస్యంగా విచారిస్తున్న ఎన్ఐఎ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి, దీనికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై జరిపిన దాడులు, ఆ తరువాత దేశ రహస్యా లు పాకిస్తాన్‌కు చేరవేస్తున్న యూ ట్యూబర్లపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కొరడా ఝుళిపించసాగింది. ఈ క్రమంలో ఇప్పటికే హరియాణాకు చెందిన మహి ళా యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్టు చేసి విచారణ చేసి, దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసిన ఎన్ఐఎ అధికారులు తాజాగా నల్లగొండ జిల్లా కు చెందిన మరో యూ ట్యూబర్ సన్నీ యాదవ్‌ను చైన్నైలో అదుపులోకి తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం సన్నీ యాదవ్ పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించి అక్కడి ఉగ్రవాదులతో మాట్లాడినట్లు అందిన సమాచారం మేరకు ఎన్ఐఎ అధికారులు అతను దుబాయ్ మీదుగా చెన్నైకి రాగానే అదుపులోకి తీసుకున్నా రు. ఐదు రోజులుగా ఎన్ఐఎ కస్టడీలో వున్న సన్నీ యాదవ్‌ను ఆ విభాగం అధికారులు భిన్న కోణాల్లో విచారిస్తున్నారు. ఇదే సమయంలో ఇంతకు ముందు అరె స్టు చేసిన జ్యోతి మల్హోత్రాతో కలిసి సన్నీ యాదవ్‌ను విచారిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఎన్ఐఎ అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మ రోవైపు సన్నీ యాదవ్ తండ్రి రవీందర్ మీడియా ముందుకు వచ్చి తన కుమారుడు అమాయకుడని అంటున్నాడు. కేవలం బైక్ రైడింగ్ కోసం అతను పాకిస్థాన్‌కు వెళ్లాడని, అంతకు మించి అతనికి ఏమీ తెలియదని తెలిపాడు.

## ఆర్‌టిసిలో కారుణ్య నియామకాలు

### సంస్థ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా రివైస్డ్ ఇవి పాలసీని మే 21, 2024 తీసుకు రావడం జరిగింది. దాంతోపాటు గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చారు. నెక్లెస్ రోడ్‌లో 100 కొత్త బస్సులు ఫిబ్రవరి 10, 2024లో ప్రారంభించారు. తెలంగాణ ఆర్టీసీలో మరణించిన 557 మంది ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలు డిసెంబర్ 5, 2024 అందజేశారు. ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్‌ను అందించారు. అలాగే ఆర్టీసీలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ. కోటి ప్రమాద బీమాను ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లో 251 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. రెండేళ్లలో అందుబాటులోకి మరో 2800 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. పెద్దపల్లి, ఏటూరు నాగారంలో కొత్త ఆర్టీసీ డిపోలను మంజూరు చేశారు.

## పురపాలక శాఖ పరిధిలో రూ.5,827 కోట్ల అభివృద్ధి పనులు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం పరిధిలో రూ.5827 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హెచ్ఎండిఎ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక అధికారులు, కట్టు దిట్టమైన చర్యలు, ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేశారు. అదేవిధంగా లేఅవుట్ల క్రమబద్ధీకరణ, 20 లక్షల మంది లబ్ధిపొందారు. మెహదిపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ నిర్మాణ పనులను హెచ్ఎండిఎ చేపడుతుంది. హెచ్ఎండిఎ స్థలాల పరిరక్షణకు అధికారులు కట్టు దిట్టమైన చర్యలు, ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేయనున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని యూనిట్‌గా తీసుకొని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. రీజినల్ రింగ్ రోడ్ వరకు హెచ్ఎండిఏ పరిధి విస్తరింపు, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు.

## ప్రజలు కెసిఆర్‌ను మర్చిపోయారు

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజలు మాజీ సిఎం కెసిఆర్‌ను మర్చిపోయారని, ప్రజల దృష్టిని మరల్చడానికి కవిత లేఖ డ్రామ ఆడుతున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఆరోపించారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కెసిఆర్, ఆయన కుటుంబం ఆడుతున్న డ్రామ ఇది అన్నారు. కవిత రాసిన లెటర్ లీక్ చేస్తే కెసిఆర్ చేయాలని, లేదంటే కవిత లీక్ చేయాలన్నారు. వేరే వాళ్లకు లీక్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చాక 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందించామని అంటున్నారు. 20లక్షలు కాదు 20 వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం ఎత్తి పోతల పథకం కాదు, డబ్బుల ఎత్తి పోతల పథకం చేసి వేల కోట్లు దండుకున్నారన్నారు. కాళేశ్వరం మీద విచారణ నడుస్తుందన్నారు. కెసిఆర్‌కు తెలంగాణ ఒక కన్ను జాగృతి ఒక కన్ను అంటుందని, రెండు కండ్లు గుడ్డి కండ్లు అయి కెసిఆర్ ఇంట్లో కూర్చున్నాడన్నారు. రాజీవ్‌గాంధీపై కవిత మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామని, రాజీవ్ గాంధీపై కవిత మాట్లాడిన మాటలు విత్ డ్రా చేసుకుంటే మంచిదన్నారు. తెలంగాణ కోసం ఆత్మార్పణ చేసుకున్న వారికోసం మీరు ఏమైనా చేశారా అంటూ ప్రశ్నించారు.

## హైకోర్టు నకిలీ జడ్జి ప్రసన్నారెడ్డి అరెస్ట్

### ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తానని రూ.కోట్లలో వసూలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** హైకోర్టు నకిలీ జడ్జి అవతారం ఎత్తి పలువురి వద్ద నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూళ్లు చేసి ముఖం చాటేసింది ఓ కి'లేడీ'. హైదరాబాద్‌కు చెందిన మాయలేడీ ప్రసన్నారెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు, కోర్టులో చిన్న పోస్టులు ఇప్పిస్తానని పలువురు నిరుద్యోగులను మోసాలకు పాల్పడి తప్పించుకుంటూ తిరుగుతున్న ఆమెను ఆదివారం కరీంనగర్ పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రంలో సుమారు వంద మంది నిరుద్యోగులను నమ్మించి ప్రసన్నారెడ్డి రూ.కోట్లు దండుకుంది. నెలలు గడుస్తున్న ఉద్యోగాలు రాకపోవడంతో పలువురు జిల్లా బాధితులు గతంలో కరీంనగర్‌లోని మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. నెంబరు ఆధారంగా వెతికినా పోలీసుల కంటపడకుండా తప్పించుకుంటూ వేటను కొనసాగించింది. ఇటీవల ఓ సీఐను కూడా జడ్జి అంటూ బోల్తాకొట్టించి రాజరాజేశ్వరి దేవస్థానంలో వీఐపీ దర్శనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మరెందరిని మోసగించిందోనని ఫోన్‌డేటాతో ఆరా తీస్తున్నారు.

# శాంతిభద్రతలకు సర్కారు పెద్దపీట

### ఇండియా జస్టిస్ నివేదికలో టి.పోలీస్‌కు అగ్రస్థానం

### డ్రగ్స్ కట్టడిలో టి.నాబ్, సైబర్ నేరాల నివారణలో టిజిసిఎస్‌బి దేశంలోనే నంబర్ వన్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రావతరణ వేడుకలకు తెలంగాణ ముస్తాబయ్యింది. సోమవారం నాడు పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ వేడుకలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సంబురాలు ప్రారంభం కానున్నాయి. గడచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని చెప్పాలి. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల పనితీరును విశ్లేషిస్తూ ఇండియా జస్టిస్ అనే సంస్థ ఇటీవల విడుదల చేసిన ని వేదికలో తెలంగాణకు మొదటి స్థానం దక్కింది. శాంతి భద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల కట్టడి, సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసు విభాగం దేశం లోనే అగ్రభాగాన వుండడం గమనార్హం. మాదకద్రవ్యాల కట్టడికి ఏర్పాటైన టి.నాబ్, సైబర్ నేరాల నివారణకు వున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టి జిసిఎస్‌బి) అద్భుత ఫలితాలను సాధిస్తుందదని జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా టిజిసిఎస్‌బి వెల్లడించిన ని వేదికలో తెలంగాణలో సైబర్ నేరాలు భారీగా తగ్గాయి. దీంతో పాటు నేరగాళ్లు దోచుకున్న సొత్తును స్వాధీనం చేసుకోవడం కూడా భారీగా పెరిగింది. ఇక టి. న్యాబ్ డ్రగ్స్ స్మగ్లర్ల ఆస్తులను జప్తు చేయడం ప్రారంభించారు. వరుసగా నేరాలు చేస్తున్న కేటుగాళ్లకు కొత్త తరహాలో బుద్ధి చెప్పేందుకు టి.నాబ్ ఈ ఎత్తుగడల ను అనుసరించసాగింది. ఇక రాష్ట్రంలో మహిళల భద్రతకు వున్న షీ టీంలు మంచి ఫలితాలను ఇస్తుండగా ప్రయాణాలు సాగించే ఒంటరి మహిళల కోసం ఏ ర్పాటైన టి.సేఫ్ అందరి మన్ననలను అందుకుంది. రాష్ట్రంలో అమాయకుల ఆత్మహత్యలకు కారణమవుతున్న బెట్టింగ్ యాప్‌లపై సర్కారు నిషేధం విధించడం తో పాటు అనేక యాప్‌లపై కేసులు నమోదు చేసింది. ఈ కేసుల విచారణకు ప్రత్యేకంగా ఒక సిట్‌ను ఏర్పాటు చేసింది. గత ఏడాది బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి 4248 కేసులు నమోదవగా ఈ ఏడాది ఇప్పటి వరకు 633 కేసులు నమోదు చేశారు. గడచిన ఐదేళ్ల కాలంలో 42 మంది ఈ యాప్‌ల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

# వ్యవసాయం, విద్యుత్‌కు ప్రాధాన్యత

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వానికి వ్యవసాయం, విద్యుత్ అత్యధిక ప్రాధానత్య అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వం చేసిన వివిధ పథకాలకు సంబంధించిన వివరాలను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ. అనతి కాలంలోనే అర్హులైన 25,35,964 మంది రైతులకు రూ.20,616.89 కోట్లు మాఫీ జరిగింది. రైతులకు రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. రైతు భరోసా. ఎకరానికి రూ.5 వేల చొప్పున 69 లక్షల మంది రైతులకు రూ.7,625 కోట్ల చెల్లింపు. ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం నియమించింది.గత ప్రభుత్వం ఇవ్వని 7625.14 కోట్ల పెట్టుబడి సహాయాన్ని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఖాతాలో పెద్ద మొత్తము జమచేయబడ్డాయి. 2024-25 యాసంగి పంట కాలానికి సంబంధించి రైతు భరోసా సహాయం రూ.4666.59 కోట్లను 54.74 లక్షల పట్టాదార్లకు విడుదల. ఇప్పటివరకు 12,291.73 కోట్ల రూపాయలు రైతు భరోసా సహాయం రైతులకుప్రభుత్వం జమ చేసింది. ఉచిత విద్యుత్తు కింద 29,14,692 మంది రైతులకు రూ.15,333.28 కోట్ల విలువైన ఉచిత విద్యుత్తు సరఫరా చేయడం జరిగింది. అకాలమరణం సంభవించిన రైతు కుటుంబాలని ఆదుకునే ఉద్దేశ్యంతో 1,555 కోట్ల రూపాయలు రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించడం జరిగింది. 26,620 రైతు కుటుంబాలని ఆదుకున్నాము. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా 532 గ్రామీణ మండలాలలో అత్యాధునిక వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థ ఏర్పాటు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు. రూ.97 కోట్లతో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడంలో భాగంగా తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమీషన్ ఏర్పాటు. కోదండరెడ్డి చైర్మన్ గా రైతు కమిషన్ ఏర్పాటు. రైతు బీమా కింద 42,15,670 మంది రైతులకు వర్తింపు. రూ.1455.17 కోట్లను ఎల్ఐసి కి ప్రీమియంగా చెల్లింపు. పంటల బీమా పథకం పునరుద్ధరణ. రూ.1300 కోట్ల ప్రీమియం చెల్లింపు. ఆగస్టు,సెప్టెంబర్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారంతో పాటు బాధితులకు సాయం అందించేందుకు రూ.260 కోట్లు కేటాయించింది.

వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకానికి రూ. 10,444 కోట్లు ఖర్చు. 148 మంది వ్యవసాయ అధికారుల నియామకం. ఉద్యానవన శాఖలో 18 మంది హార్టికల్చర్ ఆఫీసర్ల నియామకం. పశు సంవర్ధక, మత్స్య, డెయిరీ కి 2025-26 173 కోట్లు కేటాయింపు. ఉచిత విద్యుత్తు కింద 29,14,692 మంది రైతులకు రూ. 15,333.28 కోట్ల విలువైన ఉచిత విద్యుత్తు సరఫరా చేయడం జరిగింది. సోలార్ పవర్ పాలసీ, విద్యుత్ పాలసీ ప్రోత్సహిస్తాం. రాష్ట్ర చరిత్రలో గతంలో లేని విధంగా 298.19మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా. అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ లలో స్థానికంగా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు. అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీలో క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం. ప్రభుత్వరంగ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్. సోలరైజ్డ్ గ్రామంగా కొండారెడ్డి పల్లి. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేయుటకు ప్రక్రియ మొదలైంది. కొత్త గూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం. చెన్నూరు లో 11 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల ప్రారంభం. విద్యుత్ అంబులెన్స్ సర్వీస్. యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగావాట్ల యూనిట్2 ని ముఖ్యమంత్రి జాతికి అంకితం ఇచ్చారు. తెలంగాణకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ తెచ్చాం. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు. తొలి ఏడాదిలో రూ. 10,444 కోట్లు సబ్సిడీ చెల్లింపు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్తు. విద్యుత్తు ఛార్జీలను పెంచకుండా రాష్ట్రంలో 1.85 కోట్ల మందికీ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా. యాదాద్రి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం పనుల వేగవంతం. 800 మెగావాట్ల ఒక యూనిట్ ప్రారంభం. దేశంలోనే వినూత్నంగా మహిళా శక్తి సంఘాల అధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు. 4000 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళిక. అవసరమైన చోట్ల 244 కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు. ఈ యేడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్. గత యేడాది తో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2025-26 లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది.

2034-35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది. సింగరేణిలో 441 కారుణ్య నియామకం, సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా అమలు చేస్తున్నాం. సింగరేణి కార్మికులకు పండుగ కంటే దసరా, దీపావళి బోనస్ చెల్లింపు. ఒక్కో కార్మికుడికి రూ. 93,750 బోనస్. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ వేల మంది కార్మికులకు వర్తింపు. కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంపు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్టు ఉద్యోగాల్లో 80 శాతం స్థానికులకు కేటాయింపు. సింగరేణి కార్మికులకు దసరా బోనస్. ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షల బోనస్.

## గ్రామానికి నేటి నుండి విత్తనం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** విత్తన స్వయం సంవృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ఈ నెల 2 నుండి గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తన పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్తంగా నాణ్యమైన విత్తన పంపిణి చేపడుతున్నామన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో వివిధ జిల్లాల్లో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో ఆయా జిల్లాల్లో ఎంపిక చేసిన రైతులకు వరి, కంది, పెసర, మినుము, జొన్నతో కూడిన నాణ్యమైన విత్తనాల కిట్లను లాంఛనంగా పంపిణీ చేస్తారన్నారు.


Form No. 3
(See Regulntion - 15(1)(n)]
BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids At Hyderabad
**O. A. No. 121 of 2025**
Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
HDFC Bank Limited
VS
M/s. Ssabaaba Agrri Inplant And Others
D1. M/s. Ssabaaba Agrri Inplant, Rep. by its Proprietor Bala Raghavendra Rao Nidudolu, Age: Major, Gender: Male, Plot No. 6-70, Toruru Village, Abudullapurmet Mandal, Hyderabad, Ranga Reddy, District-501511.
**SUMMONS**
Whereas O.A. No. 121 of 2025 was listed before Hon'ble Presiding Officer on 16-05-2025.
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 29,09,952.02 PS (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:
(i) To show cause within thirty days of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on 30-06-2025 at 10.30 A.M. Failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this Tribunal on this the date 30-05-2025
Registrar
Debts Recovery Tribunal - II
Alluri Krishnam Raju, Advocate,
201, Megasri Classic Apartments,
Dwarakapuri Colony, Punjagutta,
Hyderabad - 500082. Cell No. 98495 60330



Form No. 3
(See Regulntion - 15(1)(n)]
BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids At Hyderabad
**O. A. No. 135 of 2025**
Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
HDFC Bank Limited
VS
M/s. MF Cool System And Others
To,
1. M/s. MF Cool System, Rep. by its Proprietor Mohammed Farooq Ali, Age: Major, Gender: Male, H. No. MIG - 204, 1st Floor, 3rd Phase, KPHB Colony, Kukatpally, Hyderabad -500072.
2. Mohammed Farooq Ali, S/o. Mohammed Mahboob Ali, Age: Major, Gender: Male, H. No. 8-3-228/1280/380, Jawahar Nagar, near Noor High School, Yousufguda, Hyderabad. Pin: 500045.
**SUMMONS**
Whereas O.A. No. 135 of 2025 was listed before Hon'ble Presiding Officer on 22-05-2025.
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 34,25,938.36 PS (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on 30-06-2025 at 10.30 A.M. Failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this Tribunal on this the date 30-05-2025
Registrar
Debts Recovery Tribunal - II
Alluri Krishnam Raju, Advocate,
201, Megasri Classic Apartments,
Dwarakapuri Colony, Punjagutta,
Hyderabad - 500082. Cell No. 98495 60330


## మలేసియాలో టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ

**కౌలాలంపూర్, జూన్ 1 :**పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచానికి వివరించేందుకు ఎంపీలతో కూడిన అఖిల పక్ష బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలోని భారత ప్రతిధి బృందం మలేషియాలో ఆదివారంనాడు పర్యటించింది. కౌలాలంపూర్‌లోని భారత సాంస్కృతిక కేంద్రలో నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ప్రతినిధుల బృందం నివాళులర్పించింది. ఈ సందర్భంగా కౌలాలంపూర్‌లో జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలో ప్రతినిధి బృందం మాట్లాడింది. భవిష్యత్తులో పాకిస్థాన్‌తో చర్చలంటూ జరిగితే అది పాక్ ఆక్రమిత

## పాక్‌తో చర్చలంటూ జరిగితే అవి పిఒకెపైనే!

కశ్మీర్ (పీవోకే)ను తిరిగి భారత్ పొందడంపైనే ఉంటాయని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఈ సందర్భంగా తెలిపారు. ఇస్లామాబాద్‌తో గతంలో చర్చలన్నీ వృథాగానే మిగిలిపోయాయని, ఇందువల్ల దౌత్యపరంగా దృష్టి సారించడమే తక్షణావసరమని చెప్పారు. జమ్ముూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజలను కాల్చిచంపారని ఆయన వివరించారు.

ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలున్నప్పటికీ ముష్కరులను చట్టం ముందుకు తీసుకురావడానికి పాక్ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రెండు వారాలు



వారికి సమయం ఇచ్చినప్పటికీ ఒక్క చర్య కూడా తీసుకోలేదని చెప్పారు. ఇందుకు బదులుగా ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పాల్గొనడాన్ని అంతా చూశామని పేర్కొన్నారు.

భారతదేశ చిరకాల వైఖరిని ఆయన వివరిస్తూ, పాకిస్థాన్‌తో మాటలంటూ జరిగితే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పొందడంపైనే ఉంటాయని, దీనికంటే తగ్గితే ఇదే తరహా హింసాత్మక ఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయన్నారు. హింస ద్వారా అనిశ్చితి సృష్టించాలనుకునే వారికి అందరూ కలిసి గట్టి సమాధానం ఇవ్వాలని, కశ్మీర్ ప్రాంతంలో పర్యటించి, పర్యాటకం ద్వారా కశ్మీర్ ఆర్థికాభివృద్ధికి సహక రించాలని అభిషేక్ బెనర్జీ ఈ సమావేశంలో కోరారు. మీరు ఇండియాకు వచ్చినప్పుడు కొద్దిరోజులు కశ్మీర్‌లో గడపండి. కశ్మీర్ ఆర్థిక వృద్ధికి, ఆశావాదంపై ఉగ్రవాదం ఎప్పటికీ విజయం సాధించలేదని చాటిచెప్పేందుకు ఇదే సరైన సమయమని అన్నారు.

# తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు

### డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కామన్ పాలసీ

### కొత్తగా 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కామన్ పాలసీని రూపొందించడం జరిగింది. రాష్ట్రంలోని వైద్య, నర్సింగ్, ఫిజియో థెరపీ కళాశాలల పనులకు రూ.4,369.143 కోట్లను కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డ్‌ను జారీ చేయనున్నారు. డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. సికింద్రాబాద్ హాకీ గ్రౌండ్స్‌లో కుటుంబ గుర్తింపు డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు.

213 నూతన అంబులెన్స్‌లను ప్రారంభించాం. 16 నర్సింగ్ కళాశాలలను, 28 ప్రభుత్వ అనుబంధ హెల్త్ కేర్ కాలేజీలను, 32 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్‌లను వర్చువల్ గాప్రారంభోత్సవం చేయడం జరిగింది.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లతోపాటు 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేశాం. వైద్య రంగంలో కొత్తగా 8 ప్రభుత్వమెడికల్ కాలేజీల ఏర్పాటు చేసి.. ఒక్కోకాలేజీలో 50 చొప్పున, మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా భర్తీ చేయనున్నాం. 17 నర్సింగ్ కాలేజీల్లో.. ఒక్కోకాలేజీలో 60 సీట్లు మొత్తం 960 బీఎస్సీ నర్సింగ్ సీట్లు భర్తీ చేయనున్నారు. 28 పారా మెడికల్ కాలేజీల ఏర్పాటు చేసి వాటిల్లో 1680 మందికి అడ్మిషన్లు ఇవ్వనున్నారు.

గోషామహల్‌లో 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా ఉస్మానియా హాస్పిటల్ భవన నిర్మాణానికి రూ.2 వేల కోట్లతో సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణ చేపట్టనున్నారు. ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా పోస్టుల భర్తీ పూర్తయింది. మరో 6300 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. మరో 3 వేలకుపైగా కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది.

ఉస్మానియా మెడికల్ కాలేజీలో రూ.121 కోట్లతో విద్యార్థులకు కొత్త హాస్టల్ బిల్డింగ్‌లు. గాంధీ మెడికల్ కాలేజీలో రూ.80 కోట్లతో హాస్టళ్ల నిర్మాణం. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ ప్రతి నెలా మొదటి వారంలోనే చెల్లించేలా గ్రీన్ ఛానల్ చెల్లింపులు చేపట్టారు. గాంధీ, నిమ్స్, ఉస్మానియా, వరంగల్ ఎంజీఎం, ఆదిలాబాద్ రిమ్స్, ఖమ్మం, మహబూబ్‌నగర్ టీచింగ్ హాస్పిటళ్లలో వాస్క్యులర్ సెంటర్లు ఏర్పాటు చేశాం. రూ.33 కోట్లతో అత్యాధునిక వసతులతో కొత్తగా 18 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు చేసి ఇప్పుడున్నడయాలసిస్ సెంటర్లలో అదనంగా 79 మిషన్లు ఏర్పాటు చేశారు. గాంధీలో ఐవీఎఫ్ సేవల ప్రారంభం. త్వరలోపేట్ల బుర్జు, ఎంజీఎంలోనూ ఐవీఎఫ్ సేవలు ప్రారంభించనున్నారు.

# ఎంపి ఈటల ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు కుట్రలు

### కెసిఆర్ కోవర్టు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

### బిజెపి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పవార్, పైడి రాకేష్, పాల్వాయి హరీశ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమనేతగా ఎంపి ఈటల రాజేందర్‌కు ఉన్న తిరుగులేని ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తనదైన కట్టుకథలతో కుట్రలు పన్నుతున్నారని బిజెపి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రామారావు పవార్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ రావులు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరయ్యే విషయంలో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ శామీర్ పేటలో ఒక ఫామ్ హౌజ్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుతో భేటీ అయి, అక్కడి నుంచి మాజీ సిఎం కెసిఆర్‌తో ఫోనులో మాట్లాడినట్లు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిరాధార ఆరోపణలు చేశారని మండిపడ్డారు. బిజెపికున్న ప్రతిష్టతో పాటు ఎంపి ఈటల రాజేందర్ ఇమేజ్‌ను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే టిపిసిసి చీఫ్ కట్టుకథలు అల్లారన్నారు. హరీష్ రావుతో ఈటల రాజేందర్ భేటీ అయ్యారంటున్న మహేష్ కుమార్ గౌడ్ వారిద్దరు శామీర్‌పేటలోనే ఏ ఫామ్ హౌజ్‌లో భేటీ అయ్యారో అందుకు సంబంధించిన ఆధారాలేంటో 24 గంటల్లోగా బయటపెట్టాలి. లేదంటే అదంతా కట్టుకథే అని అంగీకరించి తన తప్పును ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలని సవాల్ విసిరారు. బిసి వర్గానికి చెందిన ఈటల రాజేందర్ అభ్యుదయవాదిగా, తెలంగాణ ఉద్యమ నేతగా, మంత్రిగా ప్రజల బాగోగుల కోసం పనిచేసి అన్నివర్గాల మన్ననలు పొందారన్నారు. ఈటల ఇమేజ్‌ను చూసి ఓర్వలేక టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అదే పనిగా ఆయన ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారు. గత మే నెల రెండో వారంలో కూడా ఇదే మహేష్ కుమార్ గౌడ్ తన అతి తెలివిని ప్రదర్శిస్తూ ఈటల రాజేందర్‌ది ఏ కులం అని మూర్ఖంగా ప్రశ్నించి తెలంగాణ ప్రజల ముందు భంగపడ్డారు.

అయినా మహేష్ కుమార్ గౌడ్ తన రాజకీయ మనుగడ కోసం అదేపనిగా ఈటలను టార్గెట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెసులో కెసిఆర్‌కి అనుకూలంగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నది మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాదుకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ 2014 లోకసభ ఎన్నికల్లో అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి కవితకి పరోక్ష మద్దతు ఇచ్చారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై ప్రతిపక్షంలో ఉండగా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలోకి వచ్చి యేడాదిన్నరవుతున్నా ఇంకా ఎందుకుని సిబిఐ విచారణ కోరడం లేదన్నారు. బిఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సిబిఐ విచారణ కోరకుండా కాంగ్రెస్ సర్కారు గులాబీ పార్టీతో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను వెలికితీసే చిత్తశుద్ధి కాంగ్రెస్ సర్కారుకు ఉంటే తక్షణమే కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి పోర్టల్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఈ-కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై సిబిఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

తెర

# 'భైరవమ్' నా కెరీర్‌లో మోస్ట్ మెమొరబుల్ మూవీ

## సక్సెస్ మీట్‌లో హీరో బెల్లంకొండ




**భైరవంకు** అద్భుతమైన ఫీడ్ బ్యాక్ వస్తోంది. హీరో నారా రోహిత్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవమ్'. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ బీభత్సం 'భైరవమ్' క్యూ ఏ ప్రెస్ మీట్ నిర్వహించారు. **మనోజ్ సినిమాలో మీ వాయిస్, డిక్షన్ మోహన్ బాబు సిమిలారిటీస్ కనిపించింది? ఇది కావాలని ట్రై చేశారా?** అది డిఎన్ఏ. ఆయన దగ్గర నుంచి నాకు వచ్చిన ఆస్తి. మా సినిమా స్టార్టింగ్ నుంచి మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియాకి, సోషల్ మీడియాకి, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్‌కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరి సపోర్టు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. నేను చేసిన గజపతి క్యారెక్టర్‌కి చాలా డెప్త్ ఉంది. ఈ సినిమా కోసం డబ్బింగ్‌కి కష్టపడినంత ఏ సినిమాకి కష్టపడలేదు. డైరెక్టర్ చాలా పవర్ ఫుల్‌గా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమాకి పేరు వచ్చిందంటే దానికి కారణం మా డైరెక్టర్, మా కోస్టార్స్. ఈ క్రెడిట్ డైరెక్టర్‌కి దక్కుతుంది. **విజయ్ ముగ్గురు హీరోల్ని డీల్ చేయడం కష్టమనిపించిందా?** ముగ్గురు ముగ్గురిని హ్యాండిల్ చేయడం చాలా ఈజీ. కథలో మూడు క్యారెక్టర్స్‌ని బ్యాలెన్స్ చేయడం కష్టం. అందరు ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. దానికి చాలా వర్క్ చేశాం. సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ముగ్గురు హీరోలకి ఇది అద్భుతమైన కం బ్యాక్ అని ఆడియన్స్ చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. **సాయి భైరవం సినిమా మీకు ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది?** ఈ సినిమాలో నా పర్ఫార్మెన్స్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇది నాకు ఇది నా కెరీర్ లో మోఎస్ట్ మెమరబుల్ మూవీ. చూసిన ప్రతి ఆడియన్‌కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఉన్న సినిమా ఇది. మంచి హై తో ఆడియన్స్ బయటకు వస్తారు.

**రోహిత్.. ఈ సినిమాలో మీరు చాలా సెటిల్‌గా యాక్ట్ చేశారు. ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**
ఈ సినిమాకి చాలా మంచి టీం కుదిరింది. విజయ్‌కి చాలా క్లారిటీ ఉంది. తనతో మాట్లాడి క్యారెక్టర్‌కి తగ్గట్టుగా చేయడం జరిగింది. నిజానికి నేను ఇంత మాస్ క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. డైరెక్టర్ విజయ కారణం గానే అంతా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్‌ని ఇవ్వగలిగాను. **మనోజ్ ఈ సినిమా కోసం మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి?** ఒక్కటని చెప్పలేను. చాలా కాంప్లిమెంట్స్ వచ్చాయి. చాలామంది ఇంతకాలం మిమ్మల్ని మిస్ అయ్యాను అని చెప్పడం చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఇదంతా గాడ్ బ్లెస్సింగ్‌గా భావిస్తున్నాను. **రాధా మోహన్ రీరిలీజ్‌లు కొత్త సినిమాలపై ఎఫెక్ట్ చూపిస్తాయని భావిస్తున్నారా?** ఎఫెక్ట్ అన్నమాట కొంతవరకు కరెక్టే. కానీ ఏది మనం ఆపలేం. ఈ ట్రెండ్ ఏడాదిగా మొదలైంది. ఒకరు చేస్తున్నారని మరొకరు చేస్తున్నారు. నేను కూడా బెంగాల్ టైగర్ మళ్ళీ రిలీజ్ చేస్తానేమో. ఎఫెక్ట్ అయితే ఉంటుంది కానీ అల్టిమేట్‌గా ఆడియన్స్ ఛాయిస్. దీనిపై ఛాంబర్లో ఇంకా ఎలాంటి డిస్కషన్ జరగలేదు. అయితే శుక్రవారం కాకుండా సోమవారం చేసుకుంటే బాగుంటుందని ఆలోచన నాకు తట్టింది. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. **సాయి క్లైమాక్స్‌లో పూనకం యాక్షన్ సీక్వెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. దానికోసం ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?** నాకు ఈ కథలో ఎక్సయిట్ చేసిన పాయింట్ అదే. నేను కూడా ఆ సీక్వెన్స్‌కి ద బెస్ట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాను. పూనకం చేయడం అనేది వెరీ చాలెంజింగ్. కరెక్ట్ మీటర్‌ని పట్టుకోవడం టఫ్. లక్కీగా నేను డైరెక్టర్ కరెక్ట్ మీటర్ పట్టుకుని చేయడం జరిగింది. దానికి ఆడియన్స్ నుంచి ఎంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**సకుటుంబంగా** చూసే ఎన్నో చిత్రాలను రూపొందించి తెలుగు చిత్ర పరిశ్రమకు మర్చిపోలేని ఘన విజయాలు అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. 32 ఏళ్ల కెరీర్ లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకల్ని హైదరాబాద్ ఎఫ్ఎన్‌సీసీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆమని, ఇంద్రజ, లయ, అలీ, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, చంద్రబోస్, రవళి, రాజేంద్ర ప్రసాద్, రోజా, మురళీమోహన్, బండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, నన్ను హీరోగా నిలబెట్టిన ఫిల్లర్స్ లాంటి దర్శకులు ఇద్దరు ఒకరు ఈవీవీ సత్యనారాయణ, మరొకరు ఎస్వీ కృష్ణారెడ్డి. ఘటోత్కచుడు చిత్రంలో అర్జునుడిగా నటించాను. అది మా కాంబినేషన్‌లో మొదటి సినిమా. ఆ తర్వాత వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం..ఇలా పది చిత్రాలు చేశాను. నేను హీరోగా ఎదిగేందుకు ఆయన సినిమాలన్నీ ఎంతో ఉపయోగపడ్డాయి. అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, నా జీవితంలో యమలీల సినిమా ఎప్పటికీ మర్చిపోలేను. నాలాగే ఎంతోమంది నటీనటుల కెరీర్‌లను నిలబెట్టిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతునానని అన్నారు. నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ, నా నట జీవితం యమలీలకు ముందు యమలీల తర్వాత అని చెప్పుకోవాలి. ఆ సినిమాలో తోట రాముడిగా నాకు మంచి పేరు వచ్చింది. ఎస్వీ కృష్ణారెడ్డి చిత్రాల్లో నటించడం మర్చిపోలేని అనుభవం. అన్నారు. నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ, నాకు యాక్టింగ్ రాకున్నా వినోదం సినిమాలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించారు. అలా నటుడిగా కొనసాగి పవన్ కల్యాణ్ వల్ల నిర్మాతను అయ్యాను అన్నారు. నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. కృష్ణారెడ్డి పుట్టినరోజు ఈవెంట్‌లో పాల్గొనకపోతే తప్పుచేసిన భావం కలుగుతుంది. ఆయనతో మాకున్న అనుబంధం అలాంటిది అన్నారు. నటి లయ మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో పనిచేసే అవకాశం నాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పుడు

## ఘనంగా ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు..



మళ్లీ అవకాశం ఉంటే ఆయన దర్శకత్వంలో నటించాలని ఉంది. అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ నేను ఏ వేదిక మీద మాట్లాడినా ముందు ఎస్వీ కృష్ణారెడ్డికి థ్యాంక్స్ చెప్పే మాట్లాడుతా. దేవుడు నా కోసం పంపిన ఏంజెల్ కృష్ణారెడ్డి అనుకుంటాను. అన్నారు. నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు కేవీ రెడ్డిని ఎస్వీ కృష్ణారెడ్డి స్ఫూర్తిగా తీసుకున్నాడు. ఎస్వీ కృష్ణారెడ్డిని నువ్వు డైరెక్టర్ అవుతావు అని ఎంకరేజ్ చేశా. మా కాంబినేషన్‌లో గొప్ప చిత్రాలు రూపొందించాడు. అన్నారు. నటుడు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ, కుటుంబ కథా చిత్రాలను రూపొందించి ఇండస్ట్రీకి స్ఫూర్తిగా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఈ రోజు ఆయన పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎంతో ఎమోషనల్‌గా మాట్లాడుతుడటం ఎస్వీ కృష్ణారెడ్డి మంచితనానికి, గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణా రెడ్డి ఎదుగుదలను చూసి ఎంతో గర్వపడిన వ్యక్తిని నేను. ఈ రోజు ఎస్వీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ , ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నాకు జన్మనిచ్చింది. ఆయన దర్శకత్వంలో నటించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నటి రోజా మాట్లాడుతూ, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో చేసిన శుభలగ్నం మూవీ నా కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నారు.

**సాయి లక్ష్మీ గణపతి** మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్, కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గంధి త్రినాధ్ ప్రొడ్యూసర్‌గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్‌గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైల్లు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్. కె మాట్లాడుతూ, నా స్నేహితుడు త్రినాధ్ నిర్మాతగా నేను డైరెక్టర్‌గా 'పాడేరు 12వ మైల్లు సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదల కానుంది, సత్యం రాజేష్, ప్రభాకర్, శ్రవణ్ అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. పొలిమేర, పొలిమేర 2 తరువాత సత్యం రాజేష్ నటించిన పాడేరు 12వ మైలు సినిమా సస్పెన్స్ అండ్ లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది, మాకు సపోర్ట్ చేస్తున్న అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు. నిర్మాత గంధి త్రినాధ్ మాట్లాడుతూ, 'పాడేరు 12వ మైల్లు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్, యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్‌గా ఉంది. ఇదివరకు మేము విడుదల చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్ శివ శర్వాని అలాగే సినిమాటోగ్రఫీ జి. అమర్ అందిస్తున్నారు. ఈ మూవీ చిత్ర

## 6న 'పాడేరు 12వ మైల్లు రిలీజ్



టైటిల్, ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానున్నాయి. గడ్డం నవీన్, షేకింగ్ శేషు, ముకేష్ గుప్త, కె.ఏ.పాల్ రాము, సూర్య, సమీర్, చిట్టిబాబు, మురళి తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు. హైదరాబాద్, వైజాగ్, పాడేరులో అధిక భాగం షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు పీఆర్ నేపథ్య సంగీతం అందించారు. నభ మాస్టర్ ఫైట్స్, కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.

## శేఖర్ కమ్ములను అభినందంచిన చిరంజీవి




**సక్సెస్ ఫుల్ డైరెక్టర్** శేఖర్ కమ్ముల సినీ ఇండస్ట్రీలో 25 ఏళ్ల విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు శేఖర్ కమ్ముల. ఈ సందర్భంగా 25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టోరీ టెల్లింగ్ పోస్టర్‌ని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేసి ఆయన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ శేఖర్ కమ్ముల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేశారు. టీనేజీలో ఒక్కసారి చిరంజీవిని దగ్గరగా చూశాను. ఈయనతో సినిమా తీయాలి అనే ఫీలింగ్. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఇయర్స్. అని మా టీం అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవి. కొన్ని జనరేషన్స్‌ని ఇన్‌స్పైర్ చేసిన పర్సనాలిటీ ఆయన. నా 25 ఇయర్స్ జర్నీ సెలబ్రేషన్స్ అంటే ఆయన ప్రెజెన్స్‌లోనే చేసుకోవాలి అనిపించింది. ఈ మూమెంట్స్‌లోనే కాదు, నా టీనేజ్ నుండి మీరు నా ముందు ఇలాగే ఉన్నారు అని శేఖర్ కమ్ముల రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్, లీడర్, ఫిదా లవ్ స్టోరీ లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం ధనుష్, నాగార్జున హీరోలుగా పాన్ ఇండియా మూవీ 'కుబేర్ల తో అలరించడానికి రెడీ అయ్యారు. జూన్ 20న తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**యూనిక్ స్టార్ నిఖిల్** 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయి విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఇప్పుడు మరో పాన్ ఇండియా వెంచర్ 'స్వయంభ్లు'తో వస్తున్నాడు, ఇది అతని 20వ మైల్ స్టోన్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న

## 'స్వయంభ్లు నుంచి పోస్టర్ రిలీజ్



ఈ గ్రాండ్‌స్కేల్ హిస్టారిక్ యాక్షన్ ఎపిక్ మూవీ ప్రస్తుతం నిర్మాణంలో వుంది. ఈ చిత్రంలో నిఖిల్ మునుపెన్నడూ చూడని అవతార్‌లో ఒక లెజెండరీ యోధునిగా కనిపిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ని టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో పాన్ ఇండియా విజన్‌తో రూపొందిస్తున్నారు. స్వయంభు టీం నిఖిల్ పుట్టినరోజున పవర్ ఫుల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నిఖిల్, సంయుక్త యుద్ధ నేపథ్యంలో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. నిఖిల్ యుద్ధం మధ్యలో కత్తి పట్టుకుని యోధుడిలా పవర్ ఫుల్‌గా కనిపించారు. అతని పక్కన, సంయుక్త విల్లు బాణంతో నిలబడి టార్గెట్‌ని చేరుకున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ పోస్టర్ సినిమా గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తోంది. బ్యాక్ డ్రాప్‌లో సెంగోల్ చాలా ఆసక్తికరంగా వుంది. సెంగోల్ శక్తి, ధర్మానికి చిహ్నం. మన ప్రాచీన చరిత్ర ప్రకారం, శ్రీరాముడు సెంగోల్‌ను నీతిమంతమైన పాలనకు చిహ్నంగా అందుకున్నారు, ఇది న్యాయమైన నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది. ఇప్పుడు, స్వయంభు ఈ శక్తివంతమైన నేపథ్యాల చుట్టూ అద్భుతమైన కథతో వస్తోంది. రాబోయే టీజర్ ఈ ఎక్సయిటింగ్ వరల్డ్‌ని మరింత రివిల్ చేయనుంది. నభా నటేష్ ఈ చిత్రంలో మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

**రఫ్ నోట్ ప్రొడక్షన్** పతాకంపై రాజ్ తరుణ్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రంలో 'ప్రేమిస్తే' భరత్ కీలక పాత్రను పోషించనున్నాడు. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. కాదల్, పట్టియల్, కాలిదాస్ వంటి చిత్రాలలో తన విభిన్న నటనతో పేరు తెచ్చుకున్న భరత్, ఈ సినిమాలో ఎమోషనల్ అండ్ ఎనర్జీ

## రాజ్‌తరుణ్ చిత్రంలో 'ప్రేమిస్తే' ఫేం భరత్



నండిన పాత్రను పోషిస్తున్నాడు. కథను ముందుకు నడిపించే కీలక పాత్రగా భరత్ కనిపించనున్న ఈ పాత్ర అందర్నీ అలరించే విధంగా ఉంటుంది. తమిళ ప్రేక్షకులతో పాటు, తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్ చేరికతో ఈ ద్విభాషా చిత్రానికి పాన్ సౌత్ ఇండియన్ రేంజ్ వచ్చినట్లు అయింది. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ, భరత్ ఎంతో నిబద్ధత గల నటుడు. ఈ సినిమాలో ఆయన పోషిస్తున్న పాత్ర కథలో ఎంతో ఇంపార్టెంట్ పాత్ర. కథను మలుపు త్రిప్పే ఈ పాత్ర ఆయన కెరీర్‌కుకూడా ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. ఈ సినిమాలో ఇప్పటికే ఆసక్తికరమైన తారాగణం భాగమవుతోంది. నటుడు ఆరి తన కెరీర్‌లో తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతుండగా, రాజ్ తరుణ్ తమిళంలోకి అడుగుపెడుతున్నారు. అలాగే, సంగీత దర్శకుడు పాల్ డబ్బా నటుడిగా పరిచయమవుతున్నారు. ఇప్పుడు భరత్ చేరికతో ఈ కాంబినేషన్ మరింత బలపడింది. సామాజిక నేపథ్యం కలిగిన, గాఢమైన భావోద్వేగ కథనాన్ని అందించడంలో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలిచే విజయ్ మిల్టన్ ఈ చిత్రంలో కూడా అదే స్థాయిని చూపించబోతున్నారని తెలుస్తోంది.

## సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా నివాళులర్పించిన 'జటాధర్ల' టీమ్

**సూపర్‌స్టార్ కృష్ణ** జయంతి సందర్భంగా 'జటాధర్ల' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ యాక్టర్‌కు హృదయపూర్వకంగా నివాళులు అర్పించింది. కృష్ణ తిరుగులేని చరిష్మా, లార్జర్ దేన్ లైఫ్ స్క్రీన్ ప్రెజెన్స్ టీమ్‌కి స్ఫూర్తినందిస్తూ వారికి సృజనాత్మకతంగా ముందుకు వెళ్లటానికి తోడ్పాడునందిస్తోంది. తెలుగు వెండితెరపై దేవుడికి, తుపానుగా, సినిమా ప్రపంచంలో శాశ్వతమైన ప్రభావితాన్ని చూపించిన శక్తిగా లెజెండీ యాక్టర్ సూపర్‌స్టార్ కృష్ణను 'జటాధర్ల చిత్రయూనిట్ స్మరించుకుంది. తమ కథలను ఈ ప్రపంచానికి అందించటానికి కృషి చేస్తోన్న ఈ జట్టుకు ఆయన చూపిన దారి మార్గదర్శకత్వంగా నిలుస్తోంది. హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా అంటూ సినీ పరిశ్రమపై ఆ లెజెండ్రీ నటుడి చిరస్మరణీయ ప్రభావాన్ని శ్లాఘించింది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న జటాధర సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఈ చిత్రం నటీనటులు, టెక్నీషియన్స్ సినీ ప్రయాణంలో మైల్‌స్టోన్ మూవీగా నిలిచిపోనుంది. పాన్ ఇండియా మూవీగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర్ల'ను తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సి నటిస్తోన్న ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తున్నారు. అక్షయ్ క్రేజీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా, దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భవానీ గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా జటాధర సినిమా తెరకెక్కుతోంది.



## 'గ్యాంబ్లర్స్' ట్రైలర్ విడుదల

**మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్** చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కెసిఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్ బన్న, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాజ్ కుమార్ బృందావనం మాట్లాడుతూ గతంలో మాసంస్థలో ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో 'శ్రీవల్లి' అనే సినిమాను నిర్మించాం. తాజాగా మరో వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో 'గ్యాంబ్లర్స్' చిత్రాన్ని నిర్మించాం. సినిమాలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. మాస్ అండ్ క్లాస్ ఎంటర్‌టైనర్‌గా అందరి మనసులను ఈ చిత్రం దోచుకుంటుంది అన్నారు. మరో నిర్మాత సునీత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. మా సంస్థ నుంచి రాబోతున్న మరో వైవిధ్యమైన చిత్ర. మా బ్యానర్ నుంచి కొత్త కాన్సెప్ట్‌లు చిత్రాలు అందించాలన్నదే మా లక్ష్యం. ఈ సినిమాలో డిఫరెంట్ సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన పర్‌ఫార్మెన్స్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. సినిమాలోని ప్రతి పాత్ర, ప్రతి అంశం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంటుంది. నూతన ప్రతిభను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో మా బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నాం. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నైజాంలో విడుదల చేస్తున్నాం. ఆదిత్య మ్యూజిక్ ద్వారా మా పాటలను విడుదల చేశాం అన్నారు. దర్శకుడు కేఎస్‌కే చైతన్య మాట్లాడుతూ, ఈ చిత్ర కథ చెప్పగానే నిర్మాతలు ఎంతో ఎక్సైట్ అయ్యారు. ఫుల్ ప్యాకేజీలా ఈ సినిమా ఉంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. కామెడీ, గ్లామర్, మిస్టరీ కలబోతగా ఈ సినిమా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు ఓ కొత్త లోకంలో ఉంటారు. సరికొత్తగా ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాం అన్నారు.





## తెలంగాణ ప్రజలకు కెసిఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం,జూన్ 2, సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు.సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని కేసీఆర్ వివరించారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కేసీఆర్ ఆకాంక్షించారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో మందకృష్ణ మాదిగ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదివారంనాడు సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు.

## ఓపెన్ మార్కెట్లో సింగరేణి విద్యుత్ అమ్మకం

### ప్రారంభించిన సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** సింగరేణి ఉత్పత్తి చేస్తున్న విద్యుత్‌ను ఓపెన్ మార్కెట్‌లో విక్రయించడం ప్రారంభమైంది. ఓపెన్ మార్కెట్‌లో ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ ద్వారా సింగరేణి మిగులు విద్యుత్ విక్రయం అమ్మకాల ప్రక్రియ ఆదివారం నుండి మొదలైంది. ఈ అమ్మకాలను అధికారికంగా ప్రారంభించినట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థ మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించిన 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి జరిగే విద్యుత్తును విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేయగా, మిగిలిన విద్యుత్తును ఓపెన్ మార్కెట్లో అమ్ముతున్నట్లు వివరించారు. కాగా సింగరేణి సంస్థ ఏటా 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా దీనిలో ఎక్కువ భాగం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా మిగిలిన విద్యుత్తును దేశవ్యాప్తంగా ఇంధన అవసరం ఉన్న రాష్ట్రాలకు, సంస్థలకు బహిరంగ విపణిలో విక్రయించటానికి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీని వల్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్ ద్వారా దేశ ఇంధన అవసరాలను తీర్చడమే కాకుండా, విద్యుత్తు అమ్మకాలు జరిగి సంస్థకు కూడా లాభం చేకూరుతుందని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.


## జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ ప్రతినిధి బృందం హైదరాబాద్ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. సోమవారం పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు జపాన్ ప్రతినిధి బృందం హాజరవనుంది. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌లో తెలంగాణ, కితాక్యూషూ పరస్పర సహకార ఒప్పందం చేసుకుంటాయి. ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా కితాక్యూషూ సిటీని సందర్శించారు. అదే సందర్భంగా హైదరాబాద్‌కు రావాలని మేయర్‌ను ఆహ్వానించారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న సిటీ కితక్యూషూ. గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది.

## కాంగ్రెస్‌లో పదవుల పంచాయితీ..

### మీనాక్షితో విజయశాంతి, అద్దంకి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం కూడా గాంధీభవన్‌లో వరుస సమీక్షలు,భేటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు,అద్దంకి దయాకర్,విజయశాంతి మీనాక్షి నటరాజన్‌తో కలిసి మంత్రివర్గ విస్తరణలో తమకు అవకాశం కల్పించాలని కోరారు. విజయశాంతి 15 నిమిషాల పాటు మీనాక్షితో చర్చించి బీసీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని అభ్యర్థించినట్లు సమాచారం. అలాగే అందుబాటులో ఉన్న ఎంపీలతోనూ మీనాక్షి సమావేశం నిర్వహించి, పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు. సమావేశంలో మంత్రి పొన్నం, నల్లగొండ ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.



## యుపిఎఫ్ కన్వీనర్‌గా శివశంకర్‌ను ప్రకటించిన కల్లకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీసీ ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బోల్ల శివశంకర్‌ను యునైటెడ్ ఫూలే ఫ్రంట్ కన్వీనర్‌గా నియమించారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు,కామారెడ్డి డిక్లరేషన్,అసెంబ్లీలో జ్యోతిరావు ఫూలే విగ్రహం ఏర్పాటు వంటి బీసీ సామాజిక సాధికారత అంశాలపైన నిరంతరం కొట్లాడుతున్న శివశంకర్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో యునైటెడ్ ఫూలే ఫ్రంట్ పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో సభలు,సమావేశాలు,రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లు,బహిరంగ సభలు నిర్వహించారు. అసెంబ్లీలో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనేక మంది ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీ కులాల్ని ఏకం చేయడం కోసం బీసీల్లోని ఎంబీసి సంచార జాతుల సంఘాలను కలుపుకొని 70కి పైగా కులాలతో యుపిఎఫ్‌నీ బలోపేతం చేశారు. తనపై నమ్మకంతో యుపిఎఫ్ కన్వీనర్‌గా నియమించినందుకు కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవాల కోసం డలాస్ చేరుకున్న కెటిఆర్

### ఎయిర్‌పోర్ట్‌కు భారీగా తరలివచ్చి ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ ఎన్నారైలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు అమెరికా డల్లాస్ చేరుకున్నారు. అమెరికాలో జూన్ 01, సాయంత్రం 4 గంటలకు (భారత కాలమాన ప్రకారం జూన్ 2 తెల్లవారు జామున 3:00 గంటలకు) డల్లాస్‌లోని డాక్టర్ పెప్పర్ ఎరినా ప్రాంగణంలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా కేటీఆర్ పాల్గొంటారు. ఈ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి డల్లాస్‌కు భారీగా గులాబీ నేతలు తరలివచ్చారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, నేతలు, పదుల సంఖ్యలో పార్టీ యువ నేతలు సంబరాల్లో పాల్గొనేందుకు వచ్చారు. వీరంతా నిన్న కేటీఆర్‌కు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నేతలు, ఎన్నారైలతో ఇవాళ సమావేశమైన కేటీఆర్, సుదూర ప్రాంతాల నుంచి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వాళ్లందరిని ఆత్మీయంగా పలకరించారు. 'అద్భుత స్పందన ఉంది," అని చెప్పిన కేటీఆర్, ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం అమెరికాలోని వివిధ నగరాల్లో ఉన్న ఎన్నారైలు, పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించిన పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నారైలతో పాటు పార్టీ నేతల కృషితో సంబరాలు ఘనంగా జరగబోతున్నాయన్నారు. మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, పల్ల రాజేశ్వర్ రెడ్డి, డా.సంజయ్, ఎమ్మెల్సీ తాత మధు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు తదితర సీనియర్ నేతలు కేటీఆర్‌తో సమావేశంలో ఉన్నారు.



## యూనిఫాం సర్వీసు ఉద్యోగులకు సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సోమవారం జరగనున్న రాష్ట్రావతరణ దినం పురస్కరించుకుని ప్రభుత్వం పోలీసు, అగ్నిమాపక, ఎస్‌పిఎఫ్, ఎసిబి, విజిలె న్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలకు చెందిన 605 మందికి సేవా పతకాలు ప్రకటించింది. ఇందులో తొమ్మిది మందికి శౌర్య పతకాలు, 16 మందికి మహో న్నత సేవా పతకాలు, 52 మందికి ఉత్తమ సేవా పతకాలు, 461 మందికి కఠిన సేవా పతకాలు లభించాయి. శౌర్య పతకాలకు ఎంపికైన వారంతా గ్రే హౌం డ్స్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఇందులో ముగ్గురు ఆర్ఎస్ఐలు వుండగా మిగతా వారు కానిస్టేబుళ్లు. దీంతో పాటు ఈ విభాగానికి చెందిన 16 మంది కి మహోన్నత సేవా పతకాలు, 92 మందికి ఉత్తమ సేవా పతకాలు, 47 మందికి కఠిన సేవా పతకాలు లభించాయి. ఎసిబిలో ఒకరికి మహోన్నత సేవా పత కం, నలుగురికి ఉత్తమ సేవా పతకం, 17 మందికి కఠిన సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఒకరికి ఉత్తమ సేవా పతకం, ఐదుగురి కి కఠిన సేవా పతకం లభించాయి. ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, 14 మందికి కఠిన సేవా పతకం లభించాయి. ఎస్‌పిఎఫ్‌లో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 15 మందికి కఠిన సేవాత పతకాలు లభించాయి.

## భారీ ఎత్తున జీలుగు విత్తనాలు పట్టివేత

### 63 క్విం. విత్తనాలు స్వాధీనం విలువ రూ. 4.5 లక్షలు

### ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్

**తొర్రూరు, జూన్ 1, ప్రభాతవార్త:** జిలుగు విత్తనాలను అక్రమంగా ఆంధ్రకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్ తెలిపిన వివరాల ప్రకారం, తొర్రూరు పట్టణంకు చెందిన చలువాది ఉపేందర్, అక్రమంగా జిలుగు విత్తనాల బస్తాలు,జనగాం జిల్లా, తరిగొప్పుల మండల ఆగ్రో రైతు సేవ కేంద్రం సురేష్, బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శ్రీనివాస్ రెడ్డి, అను ఇద్దరి దగ్గర నుండి అక్రమంగా జీలుగు విత్తనాల బస్తాలు జనగామ నుండి ఆంధ్రాకు



తరలించే క్రమంలో, ఆదివారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు తొర్రూరు పోలీసులు ఉపేందర్ నివాసంలో విత్తనాల బస్తాలు మారుస్తున్న సమయంలో దాడి చేసి, విత్తన బస్తాలను స్వాధీనం చేసుకున్నారన్నారు. పట్టుబడిన విత్తనాలు సుమారుగా 220 బస్తాలు ఉండగా, ఒక్కో బస్తా 30 కిలోల బరువు కలిగి ఉంది. మొత్తం విలువ సుమారుగా రూ. 4.75 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడులలో రెండు బులోర వాహనాలు, మొబైల్ ఫోన్ స్వాధీన చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఎస్పీ సుధీర్ మాట్లాడుతూ "రైతులకు నష్టాన్ని కలిగించే అక్రమ విత్తనాల సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షి ంచం," అని హెచ్చరించారు.

వ్యవసాయాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలకూ అవకాశం ఇవ్వమని ఆయన స్పష్టం చేశారు. అక్రమ విత్తనాల వ్యాపారాన్ని నియంత్రించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

### మూడు నెలల బియ్యాన్ని 18 కిలోల చొప్పున అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1:**రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గౌడౌన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల బియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలో ఆరు లక్షల టన్నుల బియ్యం అవసరం ఉంది. రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నా యి. వీటి కింద 2.85 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత బియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్ధిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది. ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది. జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది.

## అంత త్వరగా కాల్పుల విరమణ దేనికి?

### కేంద్రానికి జన్‌సురాజ్ అధినేత సూటి ప్రశ్నలు

**పాట్నా, జూన్ 1:** పాకిస్థాన్‌తో భారత్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇంత త్వరగా ఎందుకు చేసుకుందని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ సందేహం వ్యక్తం చేశారు. మరికొన్ని రోజుల పాటు పాకిస్థాన్‌తో యుద్ధం చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేసి ఉంటే.. పాకిస్థాన్ ఇంకా త్వరగా దిగి వచ్చేదన్నారు. అయితే భారత్, పాకిస్థాన్ల మధ్య యుద్ధం తన వల్లే ఆగిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం పట్ల ఆయన స్పందించారు. ట్రంప్ మాటలు నమ్మదగినవి కావన్నారు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఈ విధంగా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. పాకిస్థాన్ కోరడం వల్ల భారత్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిందని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యలు నమ్మాల్సి ఉందని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవాలని పాకిస్థాన్ కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర మంత్రి జై శంకర్ చేసిన ప్రకటన విశ్వసించదగిన విధంగా ఉందన్నారు. అంతేకాదు.. జై శంకర్ బాగా పుస్తకాలు చదవిన వ్యక్తి అని గుర్తు చేశారు. అలాగే ఆయన వివేకవంతుడు కూడా అని అభివర్ణించారు. తూర్పు చంపారన్‌లో శనివారం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ దాడుల అంశాన్ని ప్రస్తావించారు. భారత్ బలంగా ఉండటంలో పాకిస్థాన్ దిగి వచ్చిందన్నారు. మరో రెండు రోజులు దాడులు చేసి ఉంటే పాకిస్థాన్ ఇంకాస్త తొందరగా దిగి వచ్చేదన్నారు. ఈ దాడుల ద్వారా పాకిస్థాన్ పాఠం నేర్చుకుందని ఆయన తెలిపారు.

కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న తర్వాత ప్రజలకు అవాస్తవాలు ఎందుకు చెబుతున్నారంటూ కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ దాడులకు సంబంధించి.. మీరు చేస్తున్న వ్యాఖ్యలకు.. ఉగ్రవాదుల కాల్పులకు ఏ మాత్రం తేడా లేదని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు.



మరోవైపు ప్రధాని మోదీ ఇటీవల రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు బహిరంగ సభల్లో ఆయన పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఆయన ఈ బహిరంగ సభల ద్వారా వివరించారు. ఇంకోవైపు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జన్‌సురాజ్ పార్టీ తరఫున ఆయన బరిలో దిగుతున్నారు. గతంలో రాజకీయ పార్టీల నేతలను ఎన్నికల్లో గెలిపించే బాధ్యతలు ఆయన చేపట్టిన సంగతి తెలిసిందే. మరి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీకి ప్రజలు మద్దతు ఇస్తారా? అంటే ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందేననే చర్చ అయితే సాగుతోంది.


## తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కట్టుబడి ఉన్నాం

### రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:**జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్య మంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.

**రాష్ట్ర అవతరణ శుభాకాంక్షులు తెలిపిన మంత్రి సీతక్క**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ మార్గంలో సాగుతున్న ఈ సంతోషకర సందర్భంలో ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేశారు.



## పెరుగుతున్న కరోనా కేసులు

### కేరళలో అత్యధికం

**న్యూఢిల్లీ, జూన్ 1 :** దేశంలో కొవిడ్ కేసులు క్రమంగా పుంజుకున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం దేశంలో 3,758 యాక్టివ్ కోవిడ్ కేసులు నమోదయ్యాయి. గత వారంతో పోలిస్తే ఇవి దాదాపు 1,200 శాతం పెరగడం విశేషం. మే 22న 257 యాక్టివ్ కేసులు ఉండగా, మే 26 నాటికి అవి 1,010కి చేరాయి. కానీ ఇవి శనివారం అమాంతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువగా ప్రభావితమైన రాష్ట్రాల్లో కేరళ ఉంది. ఇక్కడ కొవిడ్ కేసులు అత్యధికంగా ఉన్నాయి. రెండురోజులక్రితం 189 కొత్త కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 1400 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలో 485, ఢిల్లీలో 436, గుజరాత్‌లో 320, కర్ణాటకలో 238, పశ్చిమ బెంగాల్‌లో 287, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు ఉన్నాయి. రాజస్థాన్ (60), పుదుచ్చేరి (41), హర్యానా (26), ఆంధ్రప్రదేశ్ (17), మధ్యప్రదేశ్ (16) కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం దేశంలో 26 మరణాలు నమోదయ్యాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) ప్రకారం పశ్చిమ, దక్షిణ భారతదేశంలో నమూనాల జన్యు విశ్లేషణలో కొత్త వేరియంట్లైన ఒమిక్రాన్ ఉప వేరియంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్లు 2022లో భారతదేశంలో పెద్ద కరోనా వేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ రకానికి చెందినవి. ఈ కొత్త వేరియంట్లలో ఎల్ఎఫ్.7,ఎక్స్ఎఫ్జి, జెఎన్.1, ఎన్‌బి.1.8.1 ఉన్నాయనిఐసిఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బెహల్ తెలిపారు. వీటిలో మొదటి మూడు వేరియంట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దక్షిణ భారతదేశం నుంచి మొదలై, పశ్చిమ భారతదేశం ద్వారా ఇప్పుడు ఉత్తర భారతదేశంలో కూడా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కేసులన్నీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి) ద్వారా పర్యవేక్షించబడుతున్నాయి. డాక్టర్ బెహ్ల్ ప్రకారం, ప్రస్తుతం కరోనా సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉన్నాయన్నారు. కొత్త వేరియంట్లు వచ్చినప్పుడు అవి సహజంగా లేదా వ్యాక్సిన్ ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తిని దాటుతాయని, అయినప్పటికీ, ప్రస్తుతం ఆందోళన అవసరం లేదని డాక్టర్ బెహ్ల్ అంటున్నారు. కానీ క్రమంగా పెరుగుతున్న కేసుల తీరు చూస్తే మాత్రం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇలాంటి క్రమంలో ప్రజలు జనం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచించారు.

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

### మెగా పాలసీని రూపొందించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ మారింది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయి. గడిచిన యేడాదిన్న కాలంలో వందలాది కంపెనీలు కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంలో ఒప్పందాలు చేసుకున్నాయి. పారిశ్రామిక వేత్తల కోసం ప్రభుత్వం సైతం ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మెగా మాస్టర్ పాలసీ-2050ని రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఫార్మా విలేజీలు ఏర్పాటుతో పాటు హైదరాబాద్ తరహా రాష్ట్ర మంతటా అభివృద్ధి కోసం అన్ని రంగాల్లో పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ప్రకటించింది. 500 నుండి 1000 ఎకరాల భూములను గుర్తించి నూతన పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని యూనిట్‌గా తీసుకొని హైదరాబాద్ అభివృద్ధి చేస్తున్నారు. సిటి అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన 9 జిల్లాల్లో ప్రభుత్వ నిరుపయోగ బంజరు భూముల్లో పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టబడులు పెట్టింది. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు వెల్స్పన్ గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేయగా, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో హిందుస్థాన్ కోక కోలా బెవరేజెస్ కంపెనీలు భాగస్వామ్యం అయ్యాయి. ఆరాజెన్ విస్తరణలో భాగంగా రూ.2000 కోట్ల పెట్టబడులతో ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ 1500మందికి ఉపాధి కల్పన చేయనున్నారు. గోడి ఇండియా భారీ ప్రాజెక్టు గిగా స్కేల్ సెల్ తయారీ కేంద్రం రూ.8000 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ, రూ.9,000 కోట్ల పెట్టుబడితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి ఐరన్ మోంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణలో భారీ పెట్టుబడులకు గోద్రెజ్ సంస్థ ఆసక్తి కనబరిచింది. రూ.1000 కోట్లతో కెమికల్ ప్లాంట్. రూ.270 కోట్లతో ఖమ్మంలో పామాయిల్ సీడ్ గార్డెన్ కనబరిచింది. టాటా గ్రూప్ రూ.1500 కోట్ల పెట్టుబడులతో పాటు ఐటిఐలలో సాంకేతిక నైపుణ్య కేంద్రాలు నెలకొల్పనుంది. ఉబర్ షటిల్, ఉబర్ గ్రీన్. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఉబర్ కంపెనీ సేవల విస్తరణ చేపట్టారు. కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ శంకుస్థాపన చేయగా, బిల్డ్ పునరుద్ధరణ చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ కంపెనీ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేసింది. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.11 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దావోస్‌లో తెలంగాణ ధమాక..రూ.1,82,900 కోట్ల పెట్టుబడులు, 51,400ఉద్యోగాలు ఒప్పందాలు జరిగాయి. టిజిఐపాస్ ద్వారా రూ.12626 కోట్ల పెట్టుబడులతో 1901 యూనిట్లకు అనుమతులు రాగా, టిజిఐపిసి ద్వారా రూ.8378 కోట్ల పెట్టుబడులతో 368 కంపెనీలకు అనుమతులు వచ్చాయి. తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు. టెర్న్ (టిజియుకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకున్నాయి. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్. రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో పాటు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటి సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టిటి డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా ఒప్పందాలు చేసుకున్నాయి. రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ. రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టిటిడిఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి.

# యుఇఎఫ్ఎ ఛాంపియన్స్‌గా జర్మన్ క్లబ్

## 5-0తో ఇంటర్ మిలాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (యుఇఎఫ్ఎ) ఛాంపియన్స్‌గా ప్యారిస్ సెయింట్ జెర్మన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఫ్రెంచ్ క్లబ్) అవతరించింది. ఛాంపియన్స్ లీగ్ చరిత్రలో ఫైనల్‌లో ఏ జట్టూ సాధించని అతి పెద్ద విజయాన్ని ఫ్రెంచ్ క్లబ్ నమోదు చేసింది. ఇంటర్ మిలాన్‌ను 5-0 తేడాతో ఓడించి లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆదివారం జరిగిన అత్యంత ఏకపక్ష ఫైనల్స్‌లో లూయిస్ ఎన్రిక్ నేతృత్వంలోని యువ జట్టు ఇంటర్ మిలన్‌ను ఓడించి పారిస్ సెయింట్-జర్మైన్ చరిత్రలో తొలిసారి ఛాంపియన్స్ లీగ్‌ను కైవసం చేసుకుంది. టీనేజర్ డిజౌర్ డౌ 5-0 తేడాతో రెండు సార్లు గోల్ చేసి అద్భుతమైన విజయాన్ని చేకూర్చాడు. తన మాజీ క్లబ్‌తో ఆడుతున్న అచ్రాఫ్ హాకీమి జర్మన్ ఫుట్‌బాల్ క్లబ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. 20వ నిమిషంలో అతని డిఫ్లెక్ట్ షాట్ వారి ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో డౌ ప్రొవైడర్ నుండి ఫినిషర్‌గా మారాడు. గంట సమయం తర్వాత డౌ మళ్ళీ గోల్ చేశాడు. ఖ్విచా క్వారత్స్ఖేలియా నాల్గవ గోల్ సాధించడానికి పరిగెత్తగా, ప్రత్యామ్నాయంగా వచ్చిన సెన్నీ మయులు దాన్ని అడ్డుకున్న ఐదు గోల్స్ చేశాడు. ఫ్రెంచ్ క్లబ్ ఆటగాడు అలియాంజ్ అరీనా తన ప్రత్యర్థికి ఆట ప్రారంభం నుండి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. ఫలితంగా 12వ నిమిషంలో ఆధిక్యంలో ఉంది. 63వ నిమిషంలో ఫ్రెంచ్ క్లబ్ స్కోరును 3-0తో సాధించడంతో వారి బ్యాక్ లైన్ సిక్సర్లు మరియు సెవెన్స్లుగా ఉంది. ఆ తర్వాత 73వ నిమిషంలో డెంబెలే క్వారత్స్ఖేలియాను 4-0తో పంపి ఆటను ముందుకు తీసుకెళ్లాడు. మరియు 19 ఏళ్ల మయులు బార్కోలాతో వన్‌టూ ఆడి 86 నిమిషాల్లో ఐదవ గోల్ చేశాడు. దీంతో 5-0తో ఫ్రెంచ్ క్లబ్ విజయం సాధించింది.


# ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో.. రూ.కోట్లు పలికిన ఆటగాళ్లు

## అత్యధిక రేటుకు అమ్ముడైన చియానెహ్

## రూ.2.23 కోట్లతో గుజరాత్ జెయింట్స్



**న్యూఢిల్లీ:** ఆ ప్రొ కబడ్డీ లీగ్‌కు (పీకేఎల్) సీజన్ 12కు సంబంధించి వేలంలో ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు కురిపించాయి. ముంబైలో శని, ఆదివారాల్లో జరిగిన వేలంలో అత్యధికంగా మొహమ్మద్ జాషాద్లోయ్ చియానెహ్ అనే ఆటగాడిని 2.23 కోట్ల రూపాయలతో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ప్రొ కబడ్డీ లీగ్ వేలంలో 500 మందికి పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ పూల్‌లో సీజన్ 11 తర్వాత ఫ్రాంచైజీలు విడుదల చేసిన ఆటగాళ్లతో పాటు, ఇతర దేశీయ ఆటగాళ్లు కూడా ఉన్నారు. అదనంగా, ప్లేయర్ పూల్‌లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్-2024 యొక్క ఇద్దరు ఫైనలిస్టుల నుండి 24 మంది ఆటగాళ్లు కూడా వేలంలో పాల్గొన్నారు. వేలంపాటను వారి మూల ధరలు మరియు పాత్రల ఆధారంగా నాలుగు గ్రూపులుగా వర్గీకరించారు. ఎ, బి, సి, డి కేటగిరీగా విభజించి రేటును నిర్ణయించారు. కేటగిరి ఎ లోని ఆటగాళ్ల బేస్ ధర రూ.30 లక్షలు, కేటగిరి బి లోని ప్లేయర్లన బేస్ ధర రూ.20 లక్షలు, సి కేటగిరిలోని ప్లేయర్లకు రూ.13 లక్షలు, కేటగిరి డి జాబితాలో ఉన్న ఆటగాళ్ల బేస్ ధర రూ.9 లక్షలుగా నిర్ణయించారు. ఆటగాళ్లను వారి నైపుణ్యాల ప్రకారం ఆల్ రౌండర్లు, రైడర్లు మరియు డిఫెండర్లుగా విభజించారు. కాగా ఈ వేలంలో దేవంక్‌ను బెంగాల్ వారియర్జ్ రూ.2.20 కోట్లకు, అంకిత్ జగ్లాన్‌ను పాట్నా పైరేట్స్ రూ.1.573 కోట్లకు, అర్జున్ దేశ్వాల్‌ను తమిళ్ తలైవాస్ రూ.1.405 కోట్లకు, అషు మాలిక్‌ను దబాంగ్ ఢిల్లీ రూ.1.90 కోట్లకు. యోగేష్‌ను బెంగుళూరు బుల్స్ రూ.1.125 కోట్లకు, గుమాన్ సింగ్‌ను యూపీ యోధస్ రూ.1.725 కోట్లకు, నితిన్ కుమార్ దంఖల్‌ను జైపూర్ పింక్ పాంథర్స్ రూ.1.0025 కోట్లకు, సచిన్ తన్వర్‌ను పుణెరి పల్టాన్ రూ.1.0575 కోట్లకు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి.



# ఆరెంజ్ క్యాప్‌కు టఫ్ ఫైట్

## పర్పుల్ క్యాప్‌కూ మంచి డిమాండ్

## ప్లేయర్ల పోటా పోటీ

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్, 18వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. రెండో క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ముగిశాయి. ఇక ఫైనల్ మాత్రమే జరగాల్సి ఉంది. అయితే అత్యధిక పరుగులు చేసే బ్యాటర్లకు ఇచ్చే ఆరెంజ్ క్యాప్, ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్‌కు ఇచ్చే పర్పుల్ క్యాప్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. దక్కించుకునేందుకు పలువురు ప్లేయర్లు పోటీ పడుతుండటంతో ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్‌లకు టఫ్ ఫైట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయి సుదర్శన్ (80) కీలక ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేస్‌లో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం 759 పరుగులు చేసిన సాయి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇక పర్పువల్ క్యాప్‌ను దక్కించుకునేందుకు గుజరాత్ టైటాన్స్ బౌలరే రేసులో ఉండటం విశేషం. ప్రసిద్ధ్ కృష్ణ 25 వికెట్లతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అత్యధిక పరుగుల జాబితాలో సాయి సుదర్శన్ టాప్‌లో ఉండగా, ఆ తర్వాత ముంబై ఇండియన్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ (673), శుభ్‌మన్ గిల్ (650), మిచెల్ మార్ష్ 627), విరాట్ కోహ్లి (614), యశస్వీ జైస్వాల్ (559), కెఎల్ రాహుల్ (539), జోష్ బట్లర్ (538), నికోలస్ పూరన్ (524), సిమ్రాన్ సింగ్ (517) టాప్-10లో ఉన్నారు. ఇందులో గుజరాత్ కెప్టెన్ గిల్, లక్నో సూపర్ జైయింట్ ప్లేయర్ మిచెల్ మార్ష్ రేసు నుండి వైదొలగారు. సాయికి సూర్యకు మధ్య 86 పరుగుల వ్యత్యాసం మాత్రమే ఉంది. అయితే సాయి సుదర్శన్ చేసిన 759 పరుగులను అధిగమించేందుకు సూర్యకు ఇంకా అవకాశం ఉంది. అలాగే ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆ జట్టు ప్లేయర్ విరాట్ కోహ్లి టాప్ స్కోరర్‌గా మారాలంటే మాత్రం భారీ శతకం చేయాల్సి ఉంది. ఎందుకంటే సాయి కంటే విరాట్ 145 పరుగులు వెనుకబడి ఉన్నాడు. సూర్య, కోహ్లి సాధించలేకపోత మాత్రం సాయి సుదర్శనదే ఆరెంజ్ క్యాప్ అవుతుంది. ఇక పర్పుల్ క్యాప్ రేస్‌లో నలుగురు పోటీ పడుతున్నారు. గుజరాత్ ఆటగాడు ప్రసిద్ధ్ కృషన 15 మ్యాచ్‌ల్లో 25 వికెట్లు తీశాడు. గుజరాత్ ఎలిమినేట్ అయిపోయింది. ప్రసిద్ధ్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ నూర్ అహ్మద్ (24) ఉన్నాడు. ఈ జట్టు లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. వీరి తర్వాత జోష్ హేజిల్ వుడ్ (21), ట్రెంట్ బౌల్ట్ (21), సాయి కిషోర్ (19), జస్‌ప్రీత్ బుమ్రా (18), అర్ష్‌దీప్ (18) ఉన్నారు. కిషోర్ గుజరాత్ బౌలర్ కావడంతో అతడికి అవకాశాలు లేవు. రాయల్ ఛాలెంజర్స్‌కు ఫైనల్స్ ఉంది. జోష్ మరో నాలుగు వికెట్లు తీస్తే ముందుకు దూసుకెళతాడు.

# నార్వే చెస్‌లో గుకేష్ ఓటమి

## ముందంజలో అర్జున్, హంపీ, వైశాలి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్-2025లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ టై బేక్‌లో ఓడిపోయాడు. ఎరిగైసి అర్జున్ నకమురాను చిత్తు చేయగా, మహిళల విభాగంలో కోనేరు హంపి ముందంజలో ఉంది. టోర్నమెంట్‌లోని అన్ని బోర్డుల్లో ఆదివారం జరిగిన అన్ని బోర్డుల్లో ఉత్కంఠ భరితమైన ఆటను ప్రదర్శించిన నేపథ్యంలో ఓపెన్ విభాగంలోని మూడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. అయితే ఒక దశలో ప్రతిష్టంభన ఏర్పడిన పరిస్థితుల్లో దాన్ని ఛేదించడానికి ఆర్మగెడాన్ టై బ్రేక్‌ను వర్తింప చేశారు. భారత్ మాస్టర్ గుకేష్ రోలర్-కోస్టల్ రైడ్ కొనసాగగా, ఆర్మగెడాన్ టై బ్రేక్‌లో ఓటమి పాలయ్యాడు.



దీంతో అతడు టై 5వ స్థానానికి పడిపోయాడు. ఆ మ్యాచ్‌లో, చైనా గ్రాండ్ మాస్టర్ వీ యి మిడిల్ గేమ్‌లో గెలుస్తుండగా, నల్ల పావులతో ఆడుతున్న గుకేష్ ఎండ్ గేమ్‌లో ఆధిక్యంలో ఉన్నాడు. కానీ చాలా అనిశ్చితి తర్వాత క్లాసికల్ గేమ్ చివరికి ప్రతిష్టంభనలో ముగిసింది. చైనాకు చెందిన వెయ్ యి 5.5 పాయింట్లు సాధించగా, గుకేష్ 5.5 పాయింట్లతో సమం చేసినా, టై బ్రేక్‌లో ఓటమి చెందాడు. ఇక మరో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ అమెరికన్ ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాను ఓడించి నార్వే చెస్ టోర్నమెంట్‌లో తన నాల్గవ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ కూడా తన ప్రతిభను కొనసాగించాడు, మరో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాపై టైబ్రేక్ విజయం సాధించిన తర్వాత అతని పాయింట్ల సంఖ్య 9.5కి చేరుకుంది. ఇక మహిళల విభాగంలో, రెండుసార్లు ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చైనాకు చెందిన లీ టింగ్జీపై టైబ్రేక్ విజయం తర్వాత 8.5 పాయింట్లతో ఆధిక్యంలోకి వెళ్లగా, ఆర్. వైశాలి ఇరానియన్‌స్పానిష్ క్రీడాకారిణి సారా ఖాడెమ్‌పై నిర్ణయాత్మక విజయం సాధించి మూడు పాయింట్లు సాధించి 6.5 పాయింట్లతో నాల్గవ స్థానానికి చేరుకుంది.

# భారత్ భారీ స్కోరు

## ఇంగ్లండ్‌పై 557 పరుగులు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్ట్‌లో రెండో రోజు భారత్ ఎ తొలి ఇన్నింగ్స్‌లో 125.1 ఓవర్లలో 557 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. సెయింట్ లారెన్స్ మైదానంలో తొలి రోజు ప్రారంభంలో, భారత ఎ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (8) ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జోష్ హల్ చేతిలో చిక్కుకున్నాడు. యశస్వి జైస్వాల్ (24) కూడా పెవిలియన్ వైపు వెళుతుండగా లైన్ దాటడానికి ప్రయత్నిస్తూ ఎడ్డీ జాక్ బౌలింగ్‌లో క్యాచ్ పట్టాడు. సర్ఫరాజ్ 119 బంతుల్లో 92 పరుగులు చేసి రాణించాడు. ఇక రెండవ రోజు వికెట్ కీపర్ బ్యాటర్ అజీత్ సింగ్ డేల్ చేతిలో పరాజయం పాలయ్యే ముందు, 120 బంతుల్లో 94 పరుగులు చేసిన వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ తో కలిసి నాయర్ 195 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా పంచుకున్నాడు. నితీష్ కుమార్ (5) షార్ట్ డెలివరీని డ్రైవ్ చేయడానికి



ప్రయత్నిస్తూ విఫలమై జాక్ ఇన్నింగ్స్‌లో రెండవ వికెట్ అయ్యాడు. ఇక 186 పరుగులతో నాటౌట్ గా తిరిగి బ్యాటింగ్ ప్రారంభించిన నాయర్, ఎడ్డీ జాక్ ను లెగ్‌సైడ్ ద్వారా స్వివెల్ పుల్ చేసి తన నాల్గవ ఫస్ట్ క్లాస్ డబుల్ సెంచరీని సాధించాడు, జమాన్ అఖ్తర్ బంతిని తన ఇన్సైడ్ ఎడ్జ్ ద్వారా క్లిప్ చేయడంతో అతను వెంటనే నిష్క్రమించాడు. శార్దూల్ ఠాకూర్ నాలుగు బౌండరీలతో 27 పరుగులు చేసి అఖ్తర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. హర్ష్ దుబే (32), అన్షుల్ కాంబోజ్ (23) లంచ్ సమయానికి భారత స్కోరును 7 వికెట్లకు 533 పరుగులకు చేర్చారు. జోష్ హల్‌ను జేమ్స్ రెవ్ బౌలింగ్‌లో బౌలింగ్‌లో బౌలింగ్‌లో పడగొట్టే ముందు హర్ష్ దుబే (32) భారత్ స్కోరును 533 పరుగులకు పెంచాడు. హర్షిత్ రాణా (16) కొన్ని ట్రిక్కులు చేసి రెహాన్ అహ్మద్‌ను రెండు సిక్సర్లు కొట్టాడు, కాంబోజ్ కూడా ఒక సిక్సర్ కొట్టి రెహాన్ బౌలింగ్‌లో చిక్కుకున్నాడు. అఖ్తర్ తన మూడో వికెట్‌తో భారత ఇన్నింగ్స్‌ను ముగించాడు.

# టాప్‌గేర్‌లో మహీంద్ర ఎస్‌యువి సేల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆటోమొబైల్ విక్రయాలు కొన్ని కంపెనీలు తగ్గితే మరికొన్ని కంపెనీలుమేనెలలో సేల్స్ పెంచుకోగలిగాయి. మహీంద్ర ఎస్‌యువి సేల్స్ 21శాతంపెరిగితే టాటా మోటార్స్ 10శాతం క్షీణించింది. అలాగే కియా సేల్స్ మేనెలలో పెరిగాయి. కారెన్స్ క్లావిస్ లాంచింగ్‌తో 22,315 యూనిట్లు విక్రయించింది. ఇక టివిఎస్ మోటార్‌కంపెనీ సేల్స్ 50శాతంపెరిగాయి. ఈవి సేల్స్ గణనీయంగా పెరిగినట్లుచెన్నై కంపెనీ ప్రకటించింది. టూవీలర్లు, త్రీవీలర్లు పెట్రోడీజిల్‌తో పాటు ఈవీలు కూడా పెరిగాయి. మొత్తం 4,31,275 యూనిట్లు అమ్మకాలు జరిగాయి. భారత్‌లో 3.13 లక్షలు విక్రయిస్తే ఎగుమతులు 1,18,437 యూనిట్లవరకూ పెరిగాయి. టూవీలర్లపరంగా మొత్తం 16శాతంపెరిగింది. 4,16,166 యూనిట్లు విక్రయించింది. 1,06,879 యూనిట్లు ఎగుమ తులు జరిగాయి. టయోటా కిర్లోస్కర్ యూనిట్లు22%పెరిగాయి. 30,864యూనిట్లు విక్రయిం చింది. ఇన్నోవ తయారీ కంపెనీ డీలర్‌షిప్‌లకు 29,280 యూనిట్లు పంపిణీచేసింది. ఇక టాటా సేల్స్ చూస్తే పడిపోయాయి. 8.6శాతం క్షీణించి 70,187 యూనిట్లకు చేరాయి. మొత్తంభారత్‌లో పదిశాతం తగ్గి 67,429 యూనిట్లు అమ్ముడుపోయాయి. సివి సేల్స్ ఐదుశాతం తగ్గి 28,147 యూనిట్లుకాగా మొత్తం ప్యాసింజర్‌వాహనాలు11శాతం క్షీణించి 42,040 యూనిట్లకుపడిపోయిం ది. మొత్తం ఈవీ అమ్మకాలు రెండుశాం క్షీణించి 5685 యూనిట్లకు క్షీణించింది. ఇక వమీంద్ర ఆటోమొబైల్స్ ఎస్‌యువిలు 21శాతంపెరిగి 52,431 యూనిట్లు విక్రయిస్తే ఎల్‌సీవీ వాహనాలు 8శాతంపెరిగి 21,391 యూనిట్లకు చేరింది.





వాణిజ్యం

# వచ్చే ఐదేళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## అదానీ ఛైర్మన్ గౌతమ్ అదానీ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఆదానిగ్రూప్ రానున్న ఐదేళ్లలో విభిన్న రంగాల్లో 15 నుంచి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే పటిష్టమైన బ్యాలెన్స్‌షీట్ కొనసాగిస్తుండటంతో మరిన్ని రంగాల్లో పెట్టుబడులు పెంచాలని ఛైర్మన్ గౌతమ్ ఆదాని వెల్లడించారు. సమగ్రపరిశీలన తర్వాత కొనుగోళ్లు చేస్తున్నప్పటికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా మరింత ముందుకువెళతామన్నారు. గ్రూప్‌ఫ్లాగ్‌షిప్ కంపెనీ ఆదాని ఎంటర్‌ప్రైజెస్ వార్షిక నివేదిక విడుదలసందర్భంగా గౌతమ్ ఆదాని ప్రసంగించారు. వాటాదారులే మాకు బలమని వారి అభ్యున్నతి శ్రేయస్సుతోనే గ్రూప్‌ముందుకు పోతుందన్నారు. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్, యుఎస్ఎస్ఇసిసంస్థల ఆదాని గ్రీన్ ఎనర్జీపై చేసిన ఆరోపణలపై స్పందించిన గౌతమ్ ఆదాని ఇదేమీ కొత్తకాదని, ఇదే చివరి సమస్యకూడా కాదని, తరచూగా ఇలాంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయన్నారు. సవాల్లు ఎదురవుతున్నకొద్దీ మరింత బలవంతులవుతామని, ఆదానిగ్రూప్‌లో ఏ ఒక్కటికూడా విదేశీ అవినీతి కార్యాకలాపాల చట్టాన్ని ఉల్లంఘించలేదని, న్యాయవ్యవస్థను ఉల్లంఘించలేదని ఆదాని స్పష్టంచేసారు. మా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉంటాయని, ఎలాంటి ఉల్లంఘనలకు తావులేదన్నారు. నౌకాశ్రయాలనుంచి ఎయిర్‌పోర్టులు, పునరుత్పత్తి విద్యుత్, డేటా సెంటర్లు, రక్షణరంగ ఉత్పత్తి, సిటీగ్యాస్‌లవరకూ విస్తరించిన కంపెనీ రానున్న రెండేళ్లలో మరింత విస్తరణ జరుగుతుందన్నారు.

# రూ.2.01 లక్షలకోట్లకు చేరిన జిఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, జూన్ 1:** జీఎస్టీ స్థూల వసూళ్లు 16.4 శాతం పెరిగి మే నెలలో రూ.2.01 ట్రిలియన్లకు చేరుకున్నాయి. ఆదివారం విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల తర్వాత ఇది జరిగింది, ఆ ఆదాయం రూ.2.37 ట్రిలియన్లకు చేరుకుంది. మే నెలలో, దేశీయ లావాదేవీల నుండి స్థూల ఆదాయం 13.7 శాతం పెరిగి దాదాపు రూ.1.50 ట్రిలియన్లకు చేరుకుంది, దిగుమతుల నుండి జీఎస్టీ ఆదాయం 25.2 శాతం పెరిగి రూ.51,266 కోట్లకు చేరుకుంది. మే నెలలో, స్థూల కేంద్ర జీఎస్టీ ఆదాయాలు రూ.35,434 కోట్లు, రాష్ట్ర జీఎస్టీఆదాయాలు రూ.43,902 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ దాదాపు రూ.1.09 ట్రిలియన్లు. సెస్ నుండి ఆదాయం రూ.12,879 కోట్లు. మే, 2024లో, వసూళ్లు రూ.1,72,739 కోట్లు. వస్తువులు మరియు సేవల పన్ను, జీఎస్టీ కౌన్సిల్ తదుపరి సమావేశంలో రేటు హేతుబద్ధీకరణ అంశాన్ని చేపట్టనుంది ప్రభుత్వానికి జీవితేతర బీమా సంస్థలుఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లేవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28!! బిలీగిని వ్యతిరేకిస్తున్నాయి. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లేవీని కాకుండా, రెట్రోస్పెక్టివ్ 28% జీఎస్టీని వ్యతిరేకిస్తున్నాయి జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను సరళీకృతం చేయడానికి, అధికారిక ఓవర్‌రీచ్‌ను




అరికట్టడానికి కొత్త నియమాలను జారీ చేసింది. అదే సమయంలో, ఈ నెలలో మొత్తం వాపసులు 4 శాతం తగ్గి రూ. 27,210 కోట్లకు చేరుకున్నాయి. నికర జీఎస్టీ మాప్‌అప్ దాదాపు రూ. 1.74 ట్రిలియన్లు, ఇది సంవత్సరానికి 20.4 శాతం వృద్ధి. రాష్ట్రాల వారీగా జీఎస్టీ వసూళ్ల పెరుగుదలలో విస్తృత వైవిధ్యాలకు ప్రతి రాష్ట్రంలో ముఖ్యమైన రంగాలలో సమగ్ర విశ్లేషణ అవసరమని డెలాయిట్ ఇండియా భాగస్వామి మణి అన్నారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు వంటి పెద్ద రాష్ట్రాలు 17 శాతం నుండి 25 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించగా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలు 6 శాతం వరకు వసూళ్ల పెరుగుదలను నివేదించాయి.




## పది భారీ కంపెనీల్లో ఎల్ఐసి

# ఎంక్యాప్ టాప్!

**ముంబయి,జూన్ 1:** దేశంలోని టాప్ పది కంపెనీల టర్నోవర్ గత వారంలో భారీగా పెరిగింది. మొత్తం పది కంపెనీల టర్నోవర్ 1,01,369.5 కోట్లకు పెరిగినట్లు మార్కెట్‌నిపుణుల అంచనా. వీటిలోజీవితబీమా కార్పొరేషన్ అత్యంత భారీ ఎత్తున లాభపడింది. ఈక్విటీమార్కెట్లలో మందగమనం ఉన్నప్పటికీ కంపెనీలు మాత్రం టర్నోవర్ పెంచుకోగలిగాయి. గత వారం బిఎస్ఇ బెంచ్‌మార్క్ సూచీ 270.7 పాయింట్లు క్షీణించిన సంగతి తెలిసిందే. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్; భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్ఐసిలు తమ మార్కెట్ విలువలపరంగా భారీగాపెరిగాయి. ఇక పోతే రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థలు సమిష్టిగా 34,852.35 కోట్ల రూపాయలు నష్టపోయాయి. టాప్ పదికంపెనీల్లో ఎల్ఐసి టర్నోవర్ 59,233.61 కోట్లుపెరిగి 6,03,120.16 కోట్లకు చేరింది. భారతీయ స్టేట్‌బ్యాంకు 19,589 కోట్లుపెరిగి 7,25,036.13కోట్లకు చేరింది. ఇక భారతి ఎయిర్‌టెల్ ఎంకాప్ 14,084.2 కోట్లుపెరిగి 10,58,766.92 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 8462.15కోట్లుపెరిగి 14,89,185.62 కోట్లకు చేరింది. ఇక క్షీణించిన మార్కెట్ విలువల్లో కంపెనీలు టిసిఎస్ ఎంకాప్ 17,909.53కోట్లు క్షీణించి 12,53,486.42కోట్లకు తగ్గింది. రిలయన్స్ 7645.85 కోట్లు క్షీణించి 19,22,693.71 కోట్లుగా నిలిచింది. బజాజ్‌ఫైనాన్స్ 4061.05 కోట్లు క్షీణించి 5,70,146.49 కోట్లకు చేరుకుంది. అలాగే ఐసిఐసిఐబ్యాంకు 2605.81 కోట్లు క్షీణించి 10,31,262.20 కోట్లకు ఎంకాప్‌చేరినట్లు తేలింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్‌సంస్థ 1973.66కోట్లు క్షీణించి 5,52,001.22కోట్లకు ఎంకాప్ నమోదయింది. ఇక ఇన్ఫోసిస్ కూడా 656.45కోట్లు తగ్గి 6,49,220.46 కోట్లకు చేరింది. ఇక అత్యంత విలువైన కంపెనీలుగా రిలయన్స్ ఇప్పటికీ టాప్‌లోనే ఉంది.

## మూడు విదేశీ ఏజెన్సీలతో

# 'ఇండిగో' ఒప్పందం




**ముంబయి, జూన్ 1:** భారత్ అతిపెద్ద ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగో ఆదివారం ఎయిర్‌ఫ్రాన్స్ అలయన్స్‌తో ఒప్పందంచేసుకున్నట్లు ప్రకటించింది. వీటితోపాటే వర్జిన్ అట్లాంటిక్, డెల్టా ఎయిర్‌లైన్స్‌తో కూడా ఒప్పందాలుచేసుకున్నట్లు తెలిపింది. ఉత్తర అమెరికా, యూరోప్, బ్రిటన్ ప్రాంతాల్లో లాంగ్ హాల్ సేవలకోసం ఈ ఒప్పందాలుచేసుకున్నామని వివరించింది. దేశంలో ఇప్పటికే విస్తృత నెట్‌వర్క్ ఉన్న ఇండిగో ఇపుడు విదేశీ ఒప్పందాలతో మరింత విస్తరణదిశగా వెళుతోంది. భాగస్వామ్యం పూర్తయితే ఇండిగో తన సొంతపేరుపైనే విమానాలు అమ్మేస్థితికి వస్తుంది. విదేశాల్లో తమ భాగస్వాములు నిర్వహించే వాటిని తన సొంతబ్రాండ్‌పేరుపైనే లావాదేవీలు నిర్వహించేందుకు వీలు కలుగుతుంది. ఆమ్‌స్టర్‌డామ్, మాంచెస్టర్‌లతోపాటు యూరోప్, ఉత్తర అమెరికాలకు ఎంపికచేసిన విమానసర్వీసులు కూడా కొనసాగుతాయి. ప్రస్తుతం ఎయిర్‌ఫ్రాన్స్ కెఎల్ఎం, వర్జిన్ అట్లాంటిక్, డెల్టా భాగస్వామ్యంతో కొనసాగుతోంది. అమెరికా విమానసంస్థ డెల్టా కరోనా మహమ్మారి కాలంనుంచి కూడా భారత్‌కు సర్వీసులు నడపడంలేదు. కంపెనీ సిఇఒ ఇటీవల ఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ డెల్టా డైరెక్ట్ సర్వీసులును భారత్‌కు ప్రారంభిస్తుందని, వచ్చే రెండేళ్లలోనే అమెరికానుంచి నేరుగాభారత్‌కు విమానసర్వీసులు నడుపుతామని ప్రకటించారు. అంతేకాకుండా డెల్టా నాన్‌స్టాప్ విమానసర్వీసులను అట్లాంటానుంచి ఢిల్లీకి నడిపేందుకు యోచనచేస్తోంది. అయితే ఇందుకు భారత్ ప్రభుత్వం ఆమోదం రావాల్సి ఉంది. ఎయిర్‌ప్యాసింజర్ల మార్కెట్‌లో భారత్‌మూడో అతిపెద్ద దేశంగా ఉంది. దేశంలోకూడా తన ఏవియేషన్‌రంగాన్ని శరవేగంగా విస్తరిస్తోంది.




# భారత్ మార్కెట్‌పైనే బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఫోకస్

**న్యూఢిల్లీ, జూన్ 1:** వందేళ్లనుంచి భారత్‌కు సర్వీసులు నడుపుతున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ మరింత విస్తరణదిశగా వెళుతోంది. అలాగే భారత్‌నుంచి కార్గో రంగంలో కూడా మరింత విస్తరించేందుకు నిర్ణయించింది. భారత్ బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంద్వారా బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిచూస్తోంది. కంపెనీ సిఇఒ సీన్ డోయెల్ మాట్లాడుతూ ప్రస్తుతం వారంలో 56 సర్వీసులు నేరుగా బ్రిటన్‌కు నడుపుతోంది. ఐదు భారత్‌నగరాలనుంచి నడుస్తున్నాయి. వారానికి మూడు సర్వీసులు ముంబయినుంచి, ఢిల్లీనుంచి రెండు రోజువారి సర్వీసులు నడుపుతుండగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లనుంచి ప్రతిరోజూ విమానసర్వీసులు వెళుతున్నాయి. బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు భారత్ అతిముఖ్యమైన మార్కెట్ అన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని రూట్లు పెంచుకుంటామని, విమానసర్వీసులు కూడా పెంచుకుంటామని ధీమా వ్యక్తంచేసారు. ముంబయి లండన్ హీత్రో రూట్‌లో ఫస్ట్‌క్లాస్ సీట్లను ఈ ఏడాది అక్టోబరునుంచి ప్రారంభిస్తోంది. ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీప్రారంభించనున్నది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ తరపున భారత్‌లో 2500 మందిపనిచేస్తున్నారని, అమెరికా బయట మాకు భారత్ అతిపెద్ద మార్కెట్ అని డోయెల్ అన్నారు. వచ్చే దశాబ్దకాలంలో ట్రావెల్ డిమాండ్ రెట్టింపు అవుతుందని, భారత్‌లో మరింత వేగంగా పెరుగుతోందని ఆయన అంచనావేసారు. మధ్యతరగతి ప్రజలు కూడా విమానప్రయాణాలవైపే ఎక్కువ మొగ్గుచూపుతున్నందున విమానయాన మార్కెట్ టర్నోవర్ మరింత విస్తరిస్తుందని అన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.